RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 14.06.2024 | సంపుటి : 10 సంచిక : 335 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

కాళేశ్వరం పనులు ఎవరి ఆదేశాలతో జరిగాయో

విచారిస్తాం

లోపమెక్కడ జరిగిందో తేలుస్తాం: జస్టిస్ చంద్రఘోష్

- హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చే అవకాశం
- ప్రాజెక్టుపై విచారణ వేగవంతం
- విచారణ కమిషన్ ముందు ఇంజనీర్లు, హైడ్రాలజీ కమిటీ నిపుణుల హాజరు

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి ఆదేశాలు ఎవరు జారీ చేశారో విచారిస్తామని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ తెలిపారు. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ ఆయన స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది. అంతకుముందు కాళేశ్వరం కమిషన్‌ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లు కలిశారు. మధ్యంతర నివేదిక రెండు వారాల్లో సమర్పించాలని నిపుణులకు కమిషన్ స్పష్టం చేసింది. పూర్తిస్థాయి నివేదిక వీలయినంత త్వరగా అందజేయాలని రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ఫైల్ చేయాలని నిపుణుల కమిటీలకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. త్వరలో మరోసారి ఫీల్డ్ విజిట్ చేస్తామని ఘోష్ వివరించారు. ఫిడవిట్

మిగతా 2లో..

గ్రూప్-1 ప్రిలిమ్స్ 'కీ' విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): ఇటీవల జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక 'కీ' విడుదలైంది. ఈ పరీక్ష కీతో పాటు మాస్టర్ ప్రశ్నపత్రాన్ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. జూన్ 13 నుంచి 17వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఈ లింక్‌ను ఆన్‌లైన్‌లో ఉంచనున్నట్లు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. లాగిన్ అయ్యాక కీ పట్ల ఏవైనా అభ్యంతరాలుంటే అక్కడే ఇచ్చిన టెక్స్ట్ బాక్స్‌లో ఇంగ్లిష్‌లో తెలపవచ్చని పేర్కొంది. అలాగే, కీ పట్ల

మిగతా 2లో..

కేసీఆర్‌పై ఈడీ కేసు

గొర్రెల కుంభకోణంలో ఆయనను విచారించేందుకు ఈడీ అధికారులు కూడా వచ్చారు

ఎంపీ రఘునందన్ సంచలన వ్యాఖ్యలు

మెదక్(జనంసాక్షి): మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసు నమోదు చేశారని అన్నారు. ఇప్పుడే ఆ కేసు నమోదైందని

మిగతా 2లో..

కొడంగల్‌కు మహర్దశ

విద్యాసంస్థల నిర్మాణానికి రూ.75 కోట్లు మంజూరు

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 73.45 కోట్లు మంజూరు చేసింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ. 23.45 కోట్లు, బొమ్మ రసిపేట మండలం బురాన్‌పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ. 25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అధునాతన వసతులతో సీఎం క్యాంప్ ఆఫీసు సిద్ధమవుతోంది. కమాండ్

మిగతా 2లో..

అందరికీ వైద్య పరీక్షలు

- రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ కోసం 10 మొబైల్ ల్యాబ్స్ సిద్ధం

హైదరాబాద్(జనంసాక్షి): ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఇక పాలనపై సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇచ్చిన హామీల అమలు, కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నారు. ఒక్కో కార్యక్రమాన్ని పట్టాలకు ఎక్కించడం ద్వారా తెలంగాణలో ఆదర్శ పాలనకు తెరతీసే ప్రయత్నంలో ఉన్నారు. గత పదేళ్లో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేపట్టారు. విద్య, వైద్య రంగాలను ఆదర్శంగా తీర్చిదిద్దే

మిగతా 2లో..

పాఠ్యపుస్తకాలు వెనక్కి..

అవకతవకలపై రాష్ట్ర సర్కారు సీరియస్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పాఠ్య పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. విద్యాశాఖ వీటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇది వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. కాగా తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరుంటే తప్పేంటని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రంలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యథావిధిగా పంపిణీ చేయాలని, ప్రజాధనం వృథా చేయొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సీఎం చంద్రబాబు హుందాగా వ్యవహరించారు. ఆయనను చూసి నేర్చుకోవాలని రేవంత్‌కు సబిత చురకలంటించారు. ఒకటి నుంచి పదో తరగతి

మిగతా 2లో..

దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి): బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. ఢిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో

రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష • ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

హైదరాబాద్,జూన్ 13(జనంసాక్షి) సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికి మారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పా టుచేసిన సమీక్షా చేపట్టారు. సమావేశానికి రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పం చాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమిషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాల యాలు, బస్‌స్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల పేరుతో కేంళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక

మిగతా 2లో..

యెడ్యూరప్పకు అరెస్ట్ వారెంట్

జారీ చేసిన పోక్సో కోర్టు .. అరెస్ట్ చేయనున్న సీఐడీ

బెంగళూరు(జనంసాక్షి): కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బి.ఎస్. యడియూరప్పపై పోక్సో కోర్టు గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. సహాయం కోరుతూ తన తల్లితో పాటు వచ్చిన 17 ఏళ్ల బాలికపై

మిగతా 2లో..

టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. మధ్యాహ్నం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలలను వెబ్‌సైట్ లింక్‌లో అందుబాటులో ఉంచారు. లాసెట్, పీజీఎల్‌సెట్‌కు కలిపి 20,268 మంది

మిగతా 2లో..

4 రోజుల్లో 4 ఘటనలు

- కాశ్మీర్‌లో పేట్రేగిపోతున్న మిలిటెంట్లు
- ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్
- పరిస్థితులపై ప్రధాని మోదీ సమీక్ష

న్యూఢిల్లీ(జనంసాక్షి): జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. అక్కడి భద్రతపై సమీక్ష జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోవాలని అధికారులకు సూచించారు. గత నాలుగు రోజులుగా జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నాయి. భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు ముష్కరులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులే ఈ దాడులకు తెగబడుతున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొందరి ఊహా చిత్రాలనూ విడుదల చేశారు. ఈ క్రమంలోనే మోదీ అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ భేటీలో అజిత్ దోవల్ మోదీ అక్కడి స్థితిగతులూ పూర్తి స్థాయిలో వివరించారు. సాయుధ బలగాలు ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలు చేపడుతుందో కూడా తెలిపారు. ఈ మేరకు మోదీ కొన్ని సూచనలు చేశారు. అవసరమైనతే భారీ మొత్తంలో సాయుధ బలగాలను మోహరించి ఉగ్రవాదుల్ని ఏరి వేయాలని ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనిపైనే మోదీ అమిత్ షాతో కూడా మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ ప్రధాని మోదీ మాట్లాడారు. స్థానిక అధికార యంత్రాంగం ఉగ్రదాడులను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు చేపడుతోందో అడిగి తెలుసుకున్నారు. దొడ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఓ సైనికుడు గాయపడ్డాడు. దొడ జిల్లాలో ఇలా దాడి జరగడం రెండోసారి. నాలుగు రోజుల్లో నాలుగు సార్లు జమ్ముకశ్మీర్‌లో కాల్పుల మోత మోగింది. జూన్ 9వ తేదీన రేసీ జిల్లాలో ఓ బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తరవాత భద్రతా బలగాలు ఉగ్రవేట మొదలు పెట్టాయి. కథువా జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్ జరిగింది. దొడలో ఎత్తైన పర్వతాల్లో నలుగురు ఉగ్రవాదులు నక్కి

మిగతా 2లో..

మళ్లీ డోభాలే..

జాతీయ భద్రత సలహాదారుగా మరోసారి నియామకానికి ప్రధాని మోడీ ఆమోదం

వార్త 2లో

సమష్టి ప్రయోజనాలపై దృష్టిసారించాలి

భారత్-చైనా మధ్య నెలకొన్న వివాదాల నివారణకు అమెరికా హితవు

న్యూయార్క్(జనంసాక్షి): చైనాతో సంబంధాలు మెరుగుపర్చుకొనే అంశంలో భారత్ పురోగతి సాధించాలని అమెరికా ఆకాంక్షిస్తోంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగశాఖ ఉప మంత్రి కర్ట్ క్యాంప్‌బెల్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌తో అమెరికా సంబంధాలు మెరుగుపర్చడంలో ఆయనే కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతోపాటు పెరుగుతున్న చైనా శక్తిని న్యూదిల్లీతో కలిసి వాషింగ్టన్ ఎదుర్కొనే వ్యూహాన్ని కూడా ఆయనే పర్యవేక్షిస్తున్నారు.

మిగతా 2లో..

నీట్ కుంభకోణంపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలి

ఖర్గే డిమాండ్

న్యూఢిల్లీ(జనంసాక్షి): నీట్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కాంగ్రెస్ గురువారం మరోసారి డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్‌ని తొలగించాలని పునరుద్ఘాటించింది. ఈ అంశంపై దేశ ప్రజల్లో ఉన్న ఆగ్రహం పార్లమెంటులో కూడా ప్రతిధ్వనిస్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. నీట్ పరీక్ష వివాదంపై విచారణ చేపట్టాలన్న దేశవ్యాప్త డిమాండ్‌పై మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధ్యతా రాహిత్యం మరియు అవివేకమని మండిపడింది. గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, నీట్ పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని, ప్రశ్నాపత్రం లీకైందని, అవినీతి జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చర్యల

మిగతా 2లో..

ఆ 1500 మందికి గ్రేస్ మార్కులు తీసేస్తాం

వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తాం

నీట్ పరీక్ష అవకతవకల నేపథ్యంలో సుప్రీంకోర్టుకు కేంద్రం వెల్లడి

2లో

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
14.06.2024

ఆ 1500 మందికి గ్రేస్ మార్కులు తీసేస్తాం

వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తాం

నీట్ పరీక్ష అవకతవకల నేపథ్యంలో సుప్రీంకు కేంద్రం వెల్లడి

దిల్లీ(జనంసాక్షి): ఎంబీబీఎస్, బీడీఎస్.. ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని చెప్పింది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షలో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలు రావడంతో గతవారం కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో కమిటీ వేసింది. కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన 1563 విద్యార్థులపై ఈ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది.కమిటీ నిర్ణయాలను కేంద్రం గురువారం సుప్రీంకోర్టు కు తెలియజేసింది. "కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తాం. జూన్ 23న పరీక్ష నిర్వహించి ఈ నెల 30వ తేదీలోగా వారి ఫలితాలను ప్రకటిస్తాం" అని ధర్మాసనానికి కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపింది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయొద్దని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో కౌన్సెలింగ్‌కు వెళ్లొచ్చని పేర్కొంది. ఇక, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. వెబ్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కౌన్సెలింగ్ యథాతథంగా ఉంటుందని చెప్పిన ధర్మాసనం.. ఈ పిటిషన్లపై రెండు వారాల్లోగానే సమాధానం చెప్పాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. జులై 6వ తేదీ నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది.ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండే దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విద్యార్థులకు ర్యాండమ్‌గా 70 నుంచి 80 మార్కులు కలిపారని అన్నారు.

పాఠ్యపుస్తకాలు వెనక్కి..

వరకు తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉండడంతో ఆ పుస్తకాలను తిరిగి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై సబిత స్పందించారు. కేసీఆర్ ఫొటో, కేసీఆర్ గుర్తు తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సబిత సూచించారు. ఆరు నెలలైనా ఈ ప్రభుత్వం పాలనపై దృష్టి సారించలేదు అనడానికి ఈ వ్యవహారమే ప్రత్యేక నిదర్శనం. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే జయలలిత ఫొటోతో ఉన్న బుక్స్, బ్యాగ్స్‌ను యథావిధిగా విద్యార్థులకు ఇచ్చి తమ హుందాతనాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం సీఎం చంద్రబాబు.. జగన్ బొమ్మతో గల కిట్లను పంపిణీ చేయాలని, ప్రజా ధనం వృథా చేయకండని ఆదేశించి ఎంతో హుందాగా వ్యవహరించారు. మరి మీ హుందాతనం ఎక్కడికి పోయిందని రేవంత్‌ను నిలదీశారు. విద్యార్థులకు ఇచ్చిన బుక్స్‌లో కేసీఆర్ పేరు ఉందని, బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చింపేయడం, ఆ పేజీలపై మరో పేజీ అతికించడం సమంజసమా..? ఈ అనాలోచిత చర్యల వల్ల ప్రజాధనం వృథా కాదా..? చింపేసిన పేజీల వెనుకాల వందేమాతరం, జనగణమన గేయాలు, ప్రతిజ్ఞలు ఉన్న పట్టింపు లేదా..? కేసీఆర్ మీద కోపంతో జాతీయ గీతాన్ని కూడా అవమానిస్తారా..? ఈ ప్రభుత్వానికి ఇది తగునా..? అని సబిత ప్రశ్నించారు. తాము పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి ముగింపు పలికి, ఆరు నెలల ముందు నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లి వాటిని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశామని సబిత గుర్తు చేశారు. తాము ఏటా 23 లక్షల మంది విద్యార్థులకు రూ. 108 కోట్లు వెచ్చించి రెండు జతల యూనిఫామ్స్, రూ. 200 కోట్లు వెచ్చించి 1.90 కోట్ల ఉచిత పుస్తకాలను ముద్రించి సకాలంలో అందించామన్నారు. ఇక రాష్ట్రంలో తొలిసారిగా ఏ ప్రభుత్వం చేయని విధంగా రూ. 34.70 కోట్లతో 11.27 లక్షల మందికి వర్క్ బుక్స్, రూ. 56.24 కోట్లతో 12.30 కోట్ల ఉచిత నోట్ బుక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరికీ తాము జూన్ 12వ తేదీనే యూనిఫామ్స్, పుస్తకాలు అందజేశాం. ఈ ఏడాది బుక్స్‌తో పాటు బ్యాగ్స్ ఇవ్వమని కేసీఆర్ ఆదేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా హుందాగా ప్రవర్తించండి. పాలన మీద దృష్టి పెట్టమని ఈ ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను అని సబిత పేర్కొన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ సర్కార్ సంకుచిత రాజకీయాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు అన్ని తెలుగు పుస్తకాల్లోని ముందుమాటలో కేసీఆర్ పేరుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసిన 2 కోట్ల పుస్తకాలను మళ్లీ వెనక్కి తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దేశపతి శ్రీనివాస్ స్పందించారు. 2014లో కొత్త పుస్తకాలు రూపొందించలేదు.. పాత పుస్తకాలనే కొనసాగించాం. ఒక్క సంవత్సరం పాటు అవే పుస్తకాలను విద్యార్థులు చదువుకున్నారు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఉన్న సిలబస్‌నే చదువుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఎడిటర్లు, సీఎం, విద్యాశాఖ మంత్రి పేర్లు యథావిధిగా ఉన్నాయి. ముందుమాటలో కేసీఆర్ పేరు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది. దాదాపు 2 కోట్లకు పైగా పుస్తకాలు వాపస్ తెప్పించినట్లు వార్తలు వినిపిస్తున్నాయని దేశపతి పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ముందుమాట కోసం కొత్త పుస్తకాలను ముద్రించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ఒరిగేదేమీ లేదు. అనవసరపు నిర్ణయాలతో ప్రజా ధనం దుర్వినియోగం చేయొద్దు. ఇప్పుడున్న పుస్తకాలు మార్చే అవకాశం లేదు. మార్చాలంటే కొత్త కమిటీ ఏర్పాటు చేయాలి. ఇప్పటికిప్పుడు కొత్త కమిటీ ఏర్పాటు చేయడానికి సమయం లేదు. వచ్చే ఏడాది పుస్తకాలు మార్చుకోవచ్చు.. అప్పుడు మీ పేర్లు పెట్టుకోవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొంచపు బుద్ధి ఉంది. విగ్రహాలు మార్చుడు, గుర్తులు మార్చుడు అనే ధోరణిలో ఉన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం సంకుచిత దృక్పథం వల్ల ప్రజా ధనం వృథా అవుతోంది. రేవంత్ రెడ్డి మాకు భేషజాలు లేవని అంటాడు మరి ఆయన చేసేది ఏంటి..? ప్రజాపాలన అంటూనే ప్రతి చిన్న విషయాల్లో కూడా సంకుచిత బుద్ధిని ప్రదర్శిస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు.

కాళేశ్వరం పనులు ఎవరి ఆదేశాలతో జరిగాయో

విచారిస్తాం



దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేస్తామని కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ స్పష్టం చేశారు. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కమిషన్ ఇప్పటికే కోరింది. విజిలెన్స్ రిపోర్ట్ అందకపోవడంతో మరోసారి ప్రభుత్వానికి లేఖ రాయనుంది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపర అంశాల మీద కమిషన్ దృష్టిసారించే అవకాశం ఉంది.

కాళేశ్వరం విచారణ కమిషన్ ముందుకు ఇంజనీర్లు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగుబాటు, పియర్స్, గేట్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు సహా పలు సమస్యలపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు కలిశారు. ఈ మేరకు రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజినీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ÷ల్ చేయాలని నిపుణుల కమిటీలకు ఆయన సూచించారు. జూన్ 14న మరి కొంతమంది అధికారులు, ఇతర వ్యక్తులు విచారణకు హాజరు కావాలని కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ఆదేశించారు. త్వరలోనే ఆయన మరోసారి సదన్ ఫీల్డ్ విజిట్ చేయనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు సిద్ధమవుతోంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరినీ బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేయనున్నారు. విజిలెన్స్ రిపోర్టు ఇవ్వాలంటూ కమిషన్ ప్రభుత్వాన్ని గతంలో ఆదేశించినప్పటికీ ఇంతవరకూ రిపోర్టు కమిషన్‌కు అందలేదు. దీంతో విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వం, విజిలెన్స్ శాఖకి లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది. టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపరమైన అంశాల మీద దృష్టి పెట్టనున్నట్లు సమాచారం.

గ్రూప్ -1 ప్రిలిమ్స్ 'కీ' విడుదల

తమ అభ్యంతరాలకు సంబంధించిన ఆధారాలను (ఉదా: రచయిత పేరు/ఎడిషన్/పేజీ నంబర్/పబ్లిషర్స్ పేరు/వెబ్‌సైట్ యూఆర్ఎల్ వంటివి) అప్‌లోడ్ చేయవచ్చని కమిషన్ సూచించింది. ఈమెయిల్స్, వ్యక్తిగతంగా కలిసి అభ్యంతరాలు తెలపడం వంటివి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని తేల్చి చెప్పింది. అలాగే, నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను స్వీకరించబోమని పేర్కొంది. మొత్తం 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 3.02 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరైన విషయం తెలిసిందే.మరోవైపు రాష్ట్రంలో 563 గ్రూప్-1 సర్వీసు పోస్టుల భర్తీకి ప్రధాన పరీక్ష షెడ్యూలును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) బుధవారం ప్రకటించింది. ఈ ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు వరుసగా పరీక్షలు జరుగుతాయని తెలిపింది.

కేసీఆర్‌పై ఈడీ కేసు

అన్నారు. అనంతరం కేసీఆర్‌ను విచారణ చేసేందుకు ఈడీ అధికారులు కూడా వచ్చినట్లు చెప్పారు. గొర్రెల కొనుగోలు వ్యవహారంలో ఈడీ ఈ కేసు నమోదు చేసిందని వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగిన దిల్ సే ములాఖాత్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం హవెలి ఘన్పూర్ మండలం ముత్తాయిపల్లి శివాలయంలో కూచానపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రఘునందన్ రావు పూజలు చేశారు. తర్వాత మెదక్ పట్టణంలో పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలు విడుదల

అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి సెషన్ జరిగింది. ఇక మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్ పరీక్షను నిర్వహించారు.

కొడంగల్‌కు మహర్దశ

కంట్రోల్‌లో తొలుత క్యాంప్ ఆఫీస్ చేద్దామనుకున్నా వద్దనుకున్నట్లు సమాచారం. గతంలో మానవవనరుల సంస్థలో క్యాంప్ కార్యాలయం ఉంటుందని ప్రచారం జరగింది. ఈ క్రమంలో కొత్తగా కొన్ని భవనాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆరువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సీఎం అత్యవసర సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. జీ ప్లస్ 1 ప్లాన్ లో ఈ భవనం నిర్మిస్తున్నారు. ఇందులో సమావేశపు హాలు, నాలుగు సూట్లు, వంటగది ఉంటుంది. తక్కువ నిర్మాణ వ్యయంలో పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి సూచనల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఈ క్యాంప్ ఆఫీసును నిర్మింపజేస్తున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జూబ్లీ హిల్స్ లోని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. సచివాలయంలో అధికారులతో రేవంత్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా బంజారాహిల్స్ లోని రోడ్ నంబర్ 12లో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల రుణమాఫీ పథకంపై అధికారులు, మంత్రులతో సీఎం రివ్యూ చేశారు. సీఎం నివాసానికి కేవలం 2 కి.మీ.ల దూరంలోనే ఉన్నందున, కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన అవసరం ఉండదని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీని క్యాంపు కార్యాలయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది, ఇతర ప్రాంతాల నుంచి నేరుగా అక్కడ దిగాలనుకున్నా అదీ ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంతకుముందు సిఎంలు ఇన్స్టిట్యూట్‌లో గతంలో అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించారని, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, కొత్త సచివాలయం నిర్మాణంలో ఉన్నప్పుడు ఈ భవన సముదాయం కీలక సమావేశాలకు ఉపయోగపడింది.

సమష్టి ప్రయోజనాలపై దృష్టిసారించాలి

ఈనేపథ్యంలో ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. "ఏదో ఒక సమయంలో ఇరు దేశాలు (భారత్, చైనా) కలిసి పనిచేసేందుకు వీలుగా సమష్టి ప్రయోజనాలను గుర్తిస్తాయి. ఇది ఉద్రిక్తతలు తగ్గేందుకు దోహదం చేస్తుంది. మేం వాటికి కచ్చితంగా మద్దతు ఇస్తాం. భారత్ చర్చలు ఫలవంతం కావాలని కోరుకుంటున్నా. భారత్-చైనా మధ్య కొన్ని వ్యవస్థీకృత సమస్యలున్నాయి.. అవి పరిష్కారానికి అడ్డం పడుతున్నాయి. ప్రాదేశిక అంశాల్లో జిన్‌పింగ్ సర్కారు ఎక్కడా పట్టువిడుపు ధోరణి చూపడం లేదు. ఈ క్రమంలో సమష్టిగా పనిచేసే అవకాశం కూడా లభించడం లేదు. ఇక భారత్‌తో సంబంధాల విషయంలో వాషింగ్టన్ చాలా విశ్వాసంగా.. సౌకర్యవంతంగా ఉంది. ఈ బంధంలో మరింత పురోగతి ఉండాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అమెరికా ఎన్ఎస్ఏ జాక్ సలీవాన్‌తో కలిసి క్యాంప్‌బెల్ వచ్చే వారం భారత్‌లో పర్యటించనున్నారు. మరిన్ని రంగాల్లో ఇరుదేశాల సహకారంపై ఈ సందర్భంగా చర్చలు జరగనున్నాయి.బుధవారం మన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ భారత్-చైనా మధ్య ఉన్న సరిహద్దు సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఇది సుదీర్ఘకాలంగా ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీస్తోందని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే తాజాగా క్యాంప్‌బెల్ స్పందించారు.

రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణా ళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

నీట్ కుంభకోణపై సుప్రీం పర్యవేక్షణలో

దర్యాప్తు జరపాలి

కారణంగా 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం రిగ్గింగ్, పేపర్ లీక్‌లతో కోట్లాది మంది యువకుల భవిష్యత్తును నాశనం చేసిందని మండిపడ్డారు. ఎగ్జామ్ సెంటర్, కోచింగ్ సెంటర్‌ల మధ్య సంబంధం ఏర్పడిందని, దీంతో నగదు చెల్లించు, ప్రశ్నాపత్రం తీసుకో అనే గేమ్ ఆడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం తన చర్యల పరిణామాలను ఎన్‌టిఎ భుజాలపై పడేసి, బాధ్యతల నుండి తప్పించుకోలేదని అన్నారు. నీట్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరపాలని ఉద్ఘాటించారు. ఒకవేళ సిబిఐ విచారణకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే , సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమైన విచారణ జరిపించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కట్టుబడి ఉండాలని ఖర్గే పునరుద్ఘాటించారు.

యెడ్యూరప్పకు అరెస్ట్ వారెంట్

యడియూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మార్చి 14 కేసు నమోదైన సంగతి తెలిసిందే. అరెస్ట్ వారెంట్ జారీ చేయడంతో .. ఈ కేసును విచారిస్తున్న సిఐడి బిజెపి నేతను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. ఆయన ఢిల్లీలో ఉన్నట్లు యడియూరప్ప కార్యాలయం సమాచారమిచ్చింది.ఈ కేసులో బాధితురాలి రిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కర్ణాటక హైకోర్టు ఇప్పటివరకు నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. జూన్ 12న విచారణకు హాజరుకావాలని సిఐడి సమన్లు జారీ చేసింది. అయితే తాను జూన్ 17న విచారణకు హాజరవుతానని యడియూరప్ప సమాధానమిచ్చారు. దీంతో అరెస్ట్ వారెంట్ జారీ చేయాల్సిందిగా సిఐడి బెంగళూరు ఫాస్ట్ ట్రాక్ కోర్టు 1ని ఆశ్రయించింది. కోర్టు గురువారం సాయంత్రం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.

దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్ట్రీ, రైల్వే మినిస్ట్రీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు.

అందరికీ వైద్య పరీక్షలు

సంకల్పంతో కార్యాచరణకు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో పెద్దలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం అవుతోంది. పెరుగుతున్న జీవనశైలి వ్యాధులను అరికట్టేలా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ కోసం 10 మొబైల్ ల్యాబ్స్ సిద్ధం చేసినట్లు చెప్పారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం)లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టనుండగా.. కేంద్రం నుంచి 60 శాతం నిధులు సమకూరనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చనుంది. గ్రామీణ స్థాయి నుంచి ప్రజలకు ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా సకాలంలో చికిత్స అందించే వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అధ్యయనాల ప్రకారం తెలంగాణలో గత 20 ఏళ్లలో హృద్రోగాలు, క్యాన్సర్, మధుమేహం, బీపీ వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నట్లు తేలింది. దాదాపు 60 శాతం వ్యాధులు ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్స్ వల్లే వస్తున్నాయని అంచనా వేస్తున్నారు. అయితే, రొమ్ము క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధుల విషయంలో ఒక శాతంలోపే మహిళలు ముందస్తు పరీక్షలు చేయించు కుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది వంద శాతం వరకూ ఉంటోంది. ప్రజలందరికీ ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆయా వ్యాధులను నిర్ధారించి సకాలంలో వైద్య చికిత్సలు అందించడానికి వీలు కలుగుతుందని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఊరూరా తిరుగుతూ 26 - 70 ఏళ్ల వయసున్న అందరికీ డిజిటల్ మమోగ్రామ్, పాప్‌స్మెర్, ఈసీజీ, ఈ2డీ ఏకో సహా ఇతర అన్ని బ్లడ్ టెస్టులు నిర్వహిస్తారు. దీనికి అనుగుణంగా ఏర్పాటు చేసిన మొబైల్ ల్యాబ్స్‌లో వైద్యులతో పాటు నర్సులు, ఇతర టెక్నీషియన్లు అందుబాటులో ఉంటారు. ప్రధానంగా మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. పురుషుల్లో నోటి క్యాన్సర్‌తో పాటు షుగర్, బీపీ, గుండె వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవసరాన్ని బట్టి హైదరాబాద్ ఎంఎన్‌జే ప్రభుత్వ క్యాన్సర్ ఆస్పత్రికి తరలిస్తారు. అక్కడ బయాప్సీ వంటి తదుపరి పరీక్షలతో వ్యాధి ఉందో లేదో నిర్ధారిస్తారు. ఒకవేళ షుగర్, బీపీ వంటి సమస్యలుంటే బాధితులకు ఉచితంగా మందులు అందిస్తారు. వారి వారి గ్రామాలకు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వారిని అనుసంధానం చేసి అక్కడి నుంచి ప్రతి నెలా మెడిసిన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఒకవేళ బాధితులు ఎవరైనా ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉంటే వారి ఇళ్ల వద్దకే ఆరోగ్య సిబ్బంది మందులు సరఫరా చేసేలా చూస్తారు.

4 రోజుల్లో 4 ఘటనలు

ఉన్నారు. అక్కడి వరకూ వెళ్లి వాళ్లను మట్టుబెట్టడం సవాల్‌గా మారుతోంది. చత్తర్‌గల్లా వద్ద వాళ్ల కోసం గాలిస్తుండగా ఉన్నట్టుండి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు ఉగ్రవాదులు. ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన ఐదుగురు సైనికులతో పాటు ఓ సీనియర్ పోలీస్ అధికారి గాయపడ్డారు.

కలకలం సృష్టిస్తున్న వరుస ఘటనలు

జమ్మూ-కశ్మీర్‌లో వరుస ఉగ్ర ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల నాలుగు రోజుల వ్యవధిలో నాలుగు దాడులు చోటుచేసుకున్నాయి.ఈ క్రమంలోనే జమ్మూ-కశ్మీర్‌లోని భద్రత పరిస్థితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం సమీక్షించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్, జమ్మూ-కశ్మీర్ ఎల్జీ మనోజ్‌సిన్హాలతో మాట్లాడారు. స్థానికంగా భద్రత పరిస్థితులు, ఉగ్ర వ్యతిరేక కార్యకలాపాల గురించి వారు ప్రధానికి వివరించారు. ఈ క్రమంలోనే ఉగ్ర నిరోధక సామర్థ్యాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దించాలని ప్రధాని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. యాత్రికులే లక్ష్యంగా ఇటీవల జమ్మూ-క

జీజీహెచ్‌లో ఇష్టారాజ్యంగా డైట్

- అధికారుల అండదండలతోనే తతంగమంతా..!

నిజామాబాద్ బ్యూరో, జూన్ 13 (జనం సాక్షి) : అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అంటారు.. నిజామాబాద్ జనరల్ ఆసుపత్రిలో అన్నం కోసం ఎదురు చూపులతోపాటు కుళ్లిపోయిన కూరగాయల, పురుగుల అన్నం తినవలసిన పరిస్థితి వస్తుంది. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డైట్ నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పేరుకు మాత్రం పెద్ద ఆసుపత్రి అయినా ఇక్కడ ఉండే ఇన్ పేషంట్ తో పాటు ఇతరులకు మరింత రోగాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇన్ పేషంట్‌కు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని రోజుల క్రితం ఎలక్షన్ సమయంలో భోజనం కొరకు పోలీసులకు కేటాయించగా అందులో పురుగులన్నం రావడంతో ఒకేసారి అధికారులకు, పోలీసులకు ఆశ్చర్యం కలిగించింది. ఒక అధికారులకే ఇటువంటి భోజనాలు వస్తే ఇక పేషంట్ల పరిస్థితి ఎలా ఉందని వారు ప్రశ్నించుకున్నట్టు తెలుస్తుంది. పురుగుల అన్నం బయటకు రావడంతో నిజామాబాద్ జిల్లా పెద్ద ఆసుపత్రి డైట్ నిర్వాకం బయటపడింది. గత కొన్ని సంవత్సరాలుగా ఒకే వ్యక్తికి డైట్ కాంట్రాక్టు కేటాయించడము కూడా తన ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏర్పడి నప్పటి నుండి ఇప్పటి వరకు డైట్ టెండర్లు ఎన్నిసార్లు పిలిచారో అధికారులు చెప్పాల్సిన అవసరం ఉంది .ఈ డైట్ నిర్వాకుడికి పదుల సంఖ్యలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లు ఉండడంతో ఎక్కడెక్కడ ఏ విధంగా మెంటన్ చేస్తున్నాడో అధికారులు వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. నిబంధనలు ప్రకారం క్వాలిటీ రైస్, కూరగాయకర్రి, సాంబారు ,రెండు పూటల ఎగ్స్, కాలానుగుణంగా పేషంట్‌లకు పండ్లు, ఆరోగ్య శ్రీ పేషెంట్లకు చపాతీలు పెట్టవలసి ఉంటుంది. కానీ ఇవన్నీ నిజామాబాద్ జిల్లా ఆస్పత్రిలో అమలు అవుతున్నాయా లేదా అన్నది తెలియాల్సి ఉంది .అంతే కాకుండా రాత్రి పనిచేసే డిఎంఓ (డ్యూటీ మెడికల్ ఆఫీసర్)లు రాత్రి భోజనంలో వీరు పేషెంట్లకు పెట్టే భోజనము వీరికి కూడా కేటాయించాలి. ఒకవేళ ఆ డాక్టరు ఆ భోజనానికి తిరస్కరించినట్లయితే ప్రతి డాక్టర్ కి 160 రూపాయల చొప్పున ప్రతినెల ఒక్కో డాక్టర్కు 4800 చెల్లించవలసి ఉంటుంది. ఇది జరుగుతుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మహిళ అరెస్ట్

- 59కేజీల ఎండుగంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13 (జనంసాక్షి) : గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న అంతరాష్ట్ర మహిళను గార్ల పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రవికుమార్ తెలుపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం గార్ల ఎస్సై జీనత్ కుమార్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక మహిళ మూడు ట్రాలీ బ్యాగులతో వెళ్తున్న క్రమంలో పోలీసులను చూసి రైల్వే స్టేషన్లోకి పారిపోయేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని ఆమె బ్యాగులను తనిఖీ చేయగా ఆమె బ్యాగులలో టేపుతో చుట్టిన గొధుమ రంగులో సుమారుగా 59కేజీల గంజాయి ప్యాకెట్లు ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకుని ఆమెను స్టేషన్ కు తరలించి విచారించగా ఆ ఆదివాసీ మహిళ పేరు లిల్లీ మాలిక్ గా ఆమె ఒరిస్సా రాష్ట్రం గాజపాడి కర్చబడి పంక గ్రామం అని తెలిపినట్టు ఆమె గంజాయితో ఒరిస్సా నుండి ముంబై కి రవాణా చేసే క్రమంలో కొనార్క్ ట్రైన్ లో పోలీసులను చూసి భయంతో గార్ల లో దిగినట్టు తెలిపిందని, తండ్రి లేకపోవడంతో ముగ్గురు అక్కచెల్లెళ్ళు ఉన్న ఆమె కుటుంబాన్ని నడిపేందుకు ఆమె ఆ వృత్తిని ఎంచుకున్నట్టు తెలిపిందని సీఐ రవికుమార్ తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసినట్టు పట్టుబడ్డ గంజాయిని కోర్టుకు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మత్తు పదార్థాలకు యువత అలవాటు పడితే వారివల్ల కుటుంభాలే ఆగమవు తాయని ఎవరైనా అనుమానాస్పద స్థితిలో కనిపిస్తే పోలీసులకు తెలియ పరచాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు సేవించినా, అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ అన్నారు. ఈ కేసును చేధించిన గార్ల ఎస్సై జీనత్ కుమార్, ఏఎస్సై రవీందర్, సిబ్బంది సతీష్, యండి సిరోజ్ పాషా, పుష్ప కుమారి, మంగిలాల్ ను ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకెన్ అభినందించినట్టు తెలిపారు.

నామినేటెడ్ పదవులపై నేతల ఆరా

- వ్యవసాయ మార్కెట్ కమిటీల కోసం నేతల దృష్టి

మహబూబ్‌నగర్, జూన్ 13 (జనంసాక్షి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ నేతలు దృష్టి పెట్టారు. తమకు పదవు కోసం అందుబాటులో ఉన్న నేతలతో చర్చిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో 19 వ్యవసాయ మార్కెట్‌లు ఉండగా షాద్ నగర్, ఆమన గల్లు, కొడంగల్ పట్టణాలు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోకి వెళ్లాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16మార్కెట్‌లు పనిచేస్తున్నాయి. మహబూబ్ నగర్, బాదేపల్లి, నాగర్ కర్నూల్, గద్వాల, మధనాపురం, మక్తల్, అలంపూర్, వనపర్తి, కల్వకుర్తి, అచ్చంపేట, నారాయణపేట, దేవరకద్ర, కొల్లాపూర్, కోస్గీ, ఆత్మకూర్, మార్కెట్ కమిటీలు కొనసాగుతున్నాయి. మార్కెట్ కమిటీ నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో గత ప్రభుత్వం మొదటిసారి రిజర్వేషన్ల వ్యవస్థను తీసుకువచ్చింది. అందుకు అనుగుణంగా నాయకులు పైరవీలు మొదలు పెట్టారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యుల పోస్టుల కోసం హస్తం పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే గద్వాల్‌లోని జోగుళాంబ అమ్మవారి ఆలయంతో పాటు ఇతర ముఖ్యమైన ఆలయాల పాలక మండలి ఛైర్మన్ పదవుల కోసం పార్టీ ముఖ్య నేతల పైరవీల కోసం తిరుగుతున్నారు. ఇప్పటికే కొన్ని నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు హామీలు సైతం ఇచ్చారు. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని హస్తం క్యాడర్ భావిస్తోంది. దీంతో పదవుల కోసం నేతల చుట్టూ పోటాపోటీగా నాయకులు చక్కర్లు కొడుతున్నారు.

రగ్బీ క్రీడలో ఎంజెపి విద్యార్థులకు బంగారు పతకం

- అభినందించిన మంత్రి, ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి

హైదరాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : రాష్ట్ర స్థాయిలో జరిగిన రగ్బీ ఆటల పోటీల్లో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు బంగారు పతకం సాధించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఐదవ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎంజెపి విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల జట్టులో నల్గొండ జిల్లా కొలిముంతల్ పహాడ్ కు చెందిన శ్రీకాంత్, చందు, ఆకాష్ ,మధు, శివ, లింగ స్వామి, హరికృష్ణ, విష్ణు, ఎం జె పి పోచంపల్లి నుంచి జైవిందర్ పాల్గొన్నారు. వీరిని ఎం జె పి సొసైటీ సెక్రటరీ బడుగు సైదులు గారు, జాయింట్ సెక్రటరీ జి తిరుపతి గారు అభినందించారు. ఈ క్రీడాకారుల జుట్టు నుంచి నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దిన కోచ్ దాసరి పృథ్వీరాజ్ ను అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభను కనబరిచాలని ఆకాంక్షించారు.

ఉమ్మడి పాలమూరు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా..

- ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్సీ గా నవీన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం ..

షాద్‌నగర్ (జనంసాక్షి) : ఉమ్మడి పాలమూరు జిల్లా అభివుద్ధికి తన తోడ్పాటును అందిస్తానని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.. గురువారం హైదరాబాద్ లోని శాసన మండలిలో చైర్మెన్ గుత్తా సుఖేందర్ ఛాంబర్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గా నవీన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల,నాయకుల కష్టం వలన తనకు ఈ గెలుపు సాధ్యం అయిందని,తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం షాద్ నగర్ పట్టణంలో నవీన్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు గజ మాలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించి భారీ ర్యాలీ నిర్వహించారు.

శాతవాహన యూనివర్సిటీ అధికారులపై విచారణ జరిపించాలి

హైదరాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరిగిన లా పరీక్షల ప్రశ్న పత్రాల తప్పిదాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ హైదరాబాద్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ అనేక అవినీతి అక్రమాలకు తప్పిదాలకు అడ్డాగా మారిందని దీనివల్ల యూనివర్సిటీ ప్రతిష్ట దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు యూనివర్సిటీ ఉండాల్సిన పేరును దిగజార్చే విధంగా తయారవడం బాధాకరమన్నారు ప్రశ్నపత్రాల తప్పిదాలకు కారణమైన అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్న పత్రాలు పట్లనే నిర్లక్ష్యంగా ఉంటే విదులపట్ల వారి యొక్క పని మీద ఎలా ఉంటుందో ఆలోచించుకోవచ్చని అన్నారు ప్రశ్నాపత్రం తప్పిదం జరిగి పది రోజులు గడుస్తున్నా పై అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాటి తక్షణమే ఉన్నత విద్యా మండలి అధికారులు స్పందించి శాతవాహన యూనివర్సిటీ అధికారులపై సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. లేని పక్షంలో దశలవారి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మధు రాష్ట్ర నాయకులు బి వెంకట్ నాయకులు వికాస్ జయకృష్ణ తో పాటు తదితరులు ఉన్నారు.

నిర్మల్ రూరల్ ఎస్ఐ సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన మల్టీజోన్-1 ఐజిపి ఏవి రంగనాథ్

మేడ్చల్, జూన్ 13 (జనంసాక్షి) : వాహన భీమా సొమ్ము క్లయిమ్ కోసం కేసు దర్యాప్తులో అవకతవకలకు పాల్పడి యాజమానికి లబ్ది చేకూర్చేందుకు యత్నించిన నిర్మల్ రూరల్ ఎస్. ఐ కె. చంద్రమోహన్ సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజిపి-1 ఏవి రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన దారుడు కారును ఢీ కొట్టిన సంఘటనలో సదరు ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడటం జరిగింది. ఈ సంఘటన గత ఫిబ్రవరి 2 రెండవ తేదీన జరిగింది. కాని ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన కారు సంబంధించిన వాహన భీమా గడువు ముగియడంతో... కారు యజమాని ఫిబ్రవరి 3వ తేది కారు భీమా రెన్యూవల్ చేయించడంతో సదరు రోడ్డు ప్రమాదానికి గురైన కారుకు భీమా వర్తింపు వచ్చే విధంగా సస్పెండ్ అయిన ఎస్. ఐ చంద్రమోహన్ జరిగిన వాస్తవాలను దాస్తూ కారును ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటన ఫిబ్రవరి 6 వ తేదీన జరిగినట్లుగా ఫిబ్రవరి 13 వ తేదీన కారు యాజమానికి లబ్ది చేకూర్చే విధంగా వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. ప్రస్తుతం సస్పెండ్ అయిన ఎస్. ఐ గతంలో సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్. ఐ గా పనిచేసే సమయంలో జూద గృహలను ప్రోత్సహించినట్లుగా ఆరోపణలు రావడంతో ఉన్నత పోలీస్ అధికారులు ఎస్.ఐ ని మందలించిన ఎస్. ఐ లో ఎలాంటి మార్పు రాక పొగా పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నట్లుగా నిర్మల్ జిల్లా ఎస్పీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నిర్మల్ రూరల్ ఎస్.ఐ కె. చంద్రమోహన్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజిపి-1 ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాళేశ్వరం నుంచి కార్ రేసింగ్ వరకు అవినీతి

- అన్నింటా కల్వకుంట్ల కుటుంబం అవినీతి బ్రాండ్
- టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, జూన్13 (జనంసాక్షి) : కాళేశ్వరం నుంచి మొదలు పెడితే కార్ రేసింగ్ వరకు అన్నింటిలో కేసీఆర్ అవినీతి బయట పడ్డదని టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో అవినీతే జరగలేదని హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి సుద్దపూసల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చెప్పితేనే చేశామని స్వయానా అప్పటి అధికారులే విచారణలో చెప్పారన్నారు. ఏ తప్పు చెయ్యనప్పుడు విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని, వాయిదాలు ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కేటీఆర్, కవిత, కేసీఆర్ అందరూ భాగస్వాములేనని అన్నారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీస్తరని, కానీ కేసీఆర్ చేసిన అవినీతిని వెలికి తీసేవరకు వదిలేది లేదని హెచ్చరించారు. అవినీతికి కేసీఆర్ కుటుంబం బ్రాండ్ అంబాసిడర్లని ఎద్దేవా చేశారు. విద్యుత్ కొనుగోలు లో జస్టిస్ నరసింహా రెడ్డి కమిటీ విచారణకు పిలుస్తే కేసీఆర్ ఎందుకు గడువు అడుగుతున్నారని ప్రశ్నించారు. అవినీతికి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబమని ఆరోపించారు. ఇప్పటికే కవిత లిక్కర్ కుంభకోణంలో జైల్లో ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో 5వేల పాఠశాలను మూయించారన్నారు. కానీ సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలు కూడా నడిపిస్తాం అని సీఎం చెప్పారని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కల్వకుంట్ల కుటుంబ అవినీతిపై జరుగుతున్న విచారణ కొంత ఆలస్యమైందన్నారు. చివరకు సంతోష్ రావు కూడా హరిత హారంలో మొక్కల కొనుగోలులో భారీ ఎత్తున అవినీతి చేశాడని ఫైర్ అయ్యారు. గొర్రెలు, చేపల పంపిణీ నుంచి మొదలు పెడితే శానిటరీ ప్యాడ్స్ వరకు అన్నింటిలోనూ అవినీతి చేశారని మండిపడ్డారు

ఈదురుగాలుల బీభత్సం

- భారీ వర్షంతో పాటు వడగండ్లు
- విరిగిన విద్యుత్ స్తంభాలు, లేచిన ఇంటి పైకప్పులు, విరిగిన చెట్లు
- శాతాపురం, దుబ్బ తండ ఎస్పీ, తొర్రూరు, లక్ష్మీనారాయణ పురం లలో ఈదురు గాలులు

పాలకుర్తి, జూన్ 13 (జనంసాక్షి) : భారీ వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు వడగండ్ల వర్షానికి మండలంలోని శాతాపురం, దుబ్బ తండా ఎస్పీ, తొర్రూరు, లక్ష్మీనారాయణ పురం గ్రామాల్లో అపార నష్టం జరిగింది. ఈదురు గాలులకు ఇండ్ల పైకప్పులు లేచిపోవడంతో విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపోయాయి. ఈదురుగాలులు బలంగా వేయడంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమన్నారు. ఈదురుగాలులకు తోడు వడగండ్ల వర్షం, ఉరుములు, మెరుపులు ప్రజలను ఇబ్బందులకు గురిచేశాయి. గురువారం కురిసిన భారీ వర్షానికి రైతులకు అపార నష్టం వాటిల్లింది. వేలాది రూపాయలు వెచ్చించి చేల్లో పత్తి గింజలను రైతులు విత్తడం తో భారీ వర్షానికి చేలలోనుండి వరద ప్రవాహాలు ఉధృతంగా సాగాయి. దీంతో పత్తి విత్తనాలపై వరదతో బీటలు మరడంతో రైతులకు అపార నష్టం వాటిలిందని పలువురు రైతులు తెలిపారు. దుబ్బ తండా ఎస్పీ శివారు కేవుల తండాలో బానోతు జలంధర్ కు చెందిన ఇంటి పైకప్పు ఈదురుగాలులకు లేచిపోవడంతో ఇంట్లో సామాగ్రి వర్షానికి తడిసి ముద్దయిందని విలపించారు. తొర్రూరులో విద్యుత్ స్తంభాలు విరిగాయని గ్రామస్తులు తెలిపారు. మండలంలోని లక్ష్మీనారాయణ పురంలో విసునూరుకు వెళ్లే రోడ్డు మార్గంలో కల్వర్టు ఇరుకుగా ఉండడం వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. కల్వర్టు వద్ద గండి పడటంతో గ్రామస్తులు మట్టి పోశారు. కల్వర్టు వద్ద ఆర్టీసీ బస్సు దిగబడిందని గ్రామస్తులు తెలిపారు. కల్వర్టు వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుందని ఇరుకుగా ఉన్న కల్వర్టును తొలగించి పెద్ద కల్వర్టును నిర్మించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. విద్యుత్ స్తంభాలు కూలినప్పటికీ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మండలంలో పలు గ్రామాల్లో ఈదురు గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడంతో అపార నష్టం జరిగిందని ఆయా గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

విప్లవకారుడు చే గువేరా ఒక పోరాట చిహ్నం



గుండెల్లో దాగి ఉన్న నిప్పుతో, కళ్ళల్లో ధైర్యపు జ్యోతితో, అణగారిన ప్రజల కోసం, పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా. అన్యాయానికి, అక్రమాలకు,దోపిడీకి, గురి అయిన వారి కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన విప్లవ యోధుడు చేగువేరా. ఆయన మాటలు ఒక శక్తి చేతలు ఒక స్ఫూర్తి అతని పేరు ఒక నినాదం. అతని జీవితం ఒక పాఠం, పోరాటం నేర్పిన గురువు చేగువేరా.ఏర్నెస్టో "చే" గువేరా ఒక అర్జెంటీనా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతవేత్త, క్యూబా విప్లవంలో ప్రముఖ వ్యక్తి. 1928లో జన్మించిన గువేరా, యువ వయసులోనే లాటిన్ అమెరికా అంతటా పర్యటించి, అక్కడి దేశాలలో ఉన్న అసమానతలు, పేదరికం చూసి కదిలిపోయాడు. లాటిన్ అమెరికా అంతా పర్యటించి, అక్కడి దారిద్ర్యం అసమానతులను చూసి చలించిపోయాడు. ఈ అనుభవాలు అతనిలో విప్లవ భావాలను రగిలించాయి. ఈ ఆర్థిక అసమానతులకు, ఏక స్వామియే పెట్టుబడిదారీ వ్యవస్థకు, నూతన వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి ఒకే ఒక్క పరిష్కారం అది ప్రపంచ విప్లవమని భావించి క్యూబా విప్లవ ఉద్యమ నాయకుడుగా ఉదయించాడు చేగువేరా.గువేరా తన వైద్య విద్యను వదిలి, క్యూబాలో ఫిడేల్ కాస్ట్రో నేతృత్వంలోని విప్లవంలో పాల్గొన్నాడు. ఈ విప్లవం విజయవంతమై, 1959లో క్యూబాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వం స్థాపనకు దారితీసింది. గువేరా కొత్త ప్రభుత్వంలో పలు ఉన్నత పదవులు నిర్వహించాడు, వీటిలో పరిశ్రమల మంత్రి, నేషనల్ బ్యాంక్ అధ్యక్షుడు, సైనిక నాయకుడు కూడా ఉన్నారు.క్యూబా విప్లవం తరువాత, చేగువేరా లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని ఇతర దేశాలలో విప్లవాలను ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. 1965లో అతను బొలీవియాకు వెళ్లి అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం ప్రారంభించాడు. కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్ లో తిరుగుబాటుకు న్యాయకత్వం వహించడానికి బయలుదేరాడు. అక్కడ అతని ప్రయత్నం విఫలమైంది. కానీ 1967లో బొలీవియా సైనిక దళాలకు చిక్కి, కాల్చి చంపబడ్డాడు. చేగువేరా ఒక వైద్యుడు, కానీ తన వృత్తిని వదిలి ప్రపంచలో వివిధ దేశాలలో విప్లవాలకి నాంది పలికి అతను క్యూబా విప్లవంలో ఒక ప్రధాన నాయకుడుగా ఎదిగి లాటిన్ అమెరికా ఆఫ్రికాలోని ఇతర దేశాలలో విప్లవాలను ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. అతను ప్రపంచవ్యాప్తంగా విప్లవం న్యాయం సామాజిక న్యాయం యొక్క చిహ్నంగా మారాడు.

చేగువేరా మరణం తరువాత, అతను ప్రపంచవ్యాప్తంగా ఒక చిహ్నంగా మారాడు. అతని చిత్రం, ముఖ్యంగా అతని బెర్రెట్ ధరించిన చిత్రం, ప్రపంచవ్యాప్తంగా విప్లవం, న్యాయం, సామాజిక న్యాయం యొక్క చిహ్నంగా మారింది. అతని జీవితం, ఆలోచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ప్రేరేపిస్తూనే ఉన్నాయి. చేగువేరా ఒక సంక్లిష్టమైన మరియు వివాదాస్పదమైన వ్యక్తి, అతని జీవితం మరియు వారసత్వం గురించి చాలా చర్చ జరిగింది. అతని అభిమానులు అతని ధైర్యవంతుడు, నిబద్ధత కలిగిన విప్లవకారుడుగా చూపిస్తారు. అయితే అతనే విమర్శకులు అతన్ని నియంత ఆత్మకుడిగా చెప్తారు. ఏమైనాప్పటికీ చేగువేరా చిత్రం ఒక ప్రపంచ వ్యాప్త చిహ్నంగా మారింది. స్వేచ్ఛ సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి అతను ఒక స్ఫూర్తిగా నిలిచాడు. అతని చిత్రం టీ షర్ట్ లు, పోస్టర్లు, కళాకృతులపై ముద్రించబడింది, మరియు ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాల్లో అతని విగ్రహాలు ఉన్నాయి. చేగువేరా అంతర్జాతీయ విప్లవకారుడు సామ్రాజ్యవాదం మరియు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ ప్రచార నాయకుడు. క్యూబా విప్లవాన్ని ఇతర దేశాలకు ఒక నమూనాగా చూపి ప్రపంచవ్యాప్తంగా విప్లవాలకు నాంది పలికాడు. 21వ శతాబ్దంలో కూడా అనేక దేశాలలో యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచాడు. 2024 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాట్లు భారతదేశంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటు కీలకపాత్ర వహించిన ప్రజా పోరాట నాయకుడైన పవన్ కళ్యాణ్ కూడా చేగువేరాని ఆదర్శంగా తీసుకొని ప్రజల తరఫున పోరాటం చేస్తూ నూతన ప్రభుత్వ ఆవిర్భావంలో తనదైన పాత్ర పోషించాడు అంటే దానికి కారణం చేగువేరాస్ఫూర్తిగా చెప్పవచ్చు. నేడు యువత చేగువేరా మాదిరిగా ధైర్యంగా ముందుకు సాగాలి అన్యాయాలను అంతం చేసి సమానత్వ సాధనపై ప్రయాణం చేయాలి. ప్రపంచ యువత మేల్కొనాలి వ్యసనాలకు బానిస కాకుండా వారి జీవితాలను బాగు చేసుకుంటూ ప్రపంచ అభివృద్ధిలో భాగస్తులు కావాలి అంటే చేగువేరా లాంటి విప్లవకారుల జీవితాలను అధ్యయనం చేసి వారిని ఆదర్శంగా తీసుకుని వారి బాటలో నడిచి యువత వారి జీవితాలను బాగు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ యువతకు స్ఫూర్తిగా నిలిచిన చేగువేరా కి విప్లవ వందనాలు

(జూన్ 14 చేగువేరా జయంతి సందర్భంగా)

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

ప్రజల గుండెల్లో ఆయనకు గూడు!

ప్రజల కోసం బతికే వారు సమాజం లో సజీవంగా ఉంటారు.వారి జ్ఞాపకాల ను ఎవరు కూడ చెరుపలేరు! జనం గుండెల్లో గూడుకు చోటు చాలా తక్కువ మందికే దక్కుతుంది!ప్రజల కోసం ప్రాణం,సర్వస్వం త్యజించిన విప్లవ నేత గెరిల్లా చేగువేరా!.చేగువేరా విప్లవ నేత,విప్లవోద్యమాలకు చరిత్ర లో అద్భుతమైన అర్థం చెప్పిన వాడు,చిర స్మరణీయుడు! ఆదర్శ ప్రాయుడు!జూన్ 14, 1928 - న జన్మించాడు,అక్టోబర్ 9, 1967 న మరణించాడు! చేగువేరా అసలు పేరు ఎర్నెస్టో గెవారా! దక్షిణ అమెరికా ఖండపు విప్లవకారుడు, రాజకీయ నాయకుడు.చేగువేరా పెట్టుబడిదారీ వ్యవస్థతో పాటు సామ్యవాదం లోని సాంప్రదాయ వాదాన్ని కూడా వ్యతిరేకించాడు.ఫీడెల్ కాస్ట్రో నాయకత్వంలోని క్యూబా ప్రభుత్వంలో కాస్ట్రో తరువాత అంతటి శక్తివంతమైన నాయకుడుగా పేర్కొనవచ్చు.ప్రపంచం లోని ప్రముఖుల్లో ఒకరు గా విప్లవ నేతగా పిలుచుకునే గుర్తు చేసుకునే నేత అయ్యాడు. చేగువేరా 1961 నుంచి 1965 వరకు పరిశ్రమల మంత్రిగా పనిచేసి క్యూబా ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికలను చాలావరకు నిర్దేశించాడు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

అర్జెంటీనా లోని రొసారియా అనే పట్టణంలో 1928 జూన్ 14న ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. 1953లో బ్యూనస్ ఎయిర్స్ విశ్వవిద్యాలయం నుండి వైద్య విద్యలో పట్టా పొందాడు. ఆ తదుపరి మోటారు సైకిల్ పై దక్షిణ అమెరికా ఖండమంతటా పర్యటిస్తున్న సమయంలో ప్రజల జీవన స్థితిగతుల గురించి తెలుసుకున్నాడు. విప్లవమొక్కటే సామాజిక అసమానతలను తొలగించగలదని భావించాడు. 1954లో గౌటెమాల దేశంలో ప్రజాబాహుళ్యపు అభ్యున్నతికి కృషి చేస్తున్న సామ్యవాద అనుకూల ప్రభుత్వంతో కలసి పనిచేశాడు. కానీ అదే సంవత్సరం అమెరికా సాయంతో జరిగిన కుట్ర మూలంగా ఆ ప్రభుత్వం కూలదోయబడటంతో మెక్సికో వెళ్ళిపోయాడు. ఈ ఘటనతో అతని విప్లవ దృక్పథం మరింత బలపడింది.

క్యూబా విప్లవకారులతో చేతులు కలిపి!

మెక్సికోలో ఫీడెల్ కాస్ట్రో నాయకత్వంలో అక్కడికి ప్రవాసం వచ్చిన క్యూబా విప్లవకారులతో చేతులు కలిపాడు. 1950 వ దశకం చివరలో అప్పటి క్యూబా నియంత బాటిస్టాకు వ్యతిరేకంగా కాస్ట్రో ఆధ్వర్యంలో జరిగిన గెరిల్లా పోరాటం (1956–1959) లో చేగువేరా ముఖ్య పాత్ర పోషించాడు. డాక్టర్ గా, మిలిటరీ కమాండర్‌గా అంకిత భావంతో సేవలందించాడు. ఆచరణలో విప్లవాత్మక భావాలను అమలు చేసాడు! ఈ సమయం లోనే అందరి చే ఇతను 'చే' గా పిలువబడ్డాడు. గెవారా ఎవరినైనా పలకరించే సమయంలో చే అనే అర్జెంటీనా శబ్దాన్ని ఎక్కువగా వాడుతుండటంతో క్యూబన్ విప్లవకారులందరూ అతన్ని 'చే' అని పిలువనా రంభించారు. అలా ఆ పేరు చేగువేరా అయ్యింది!

పోరు విజయవంతం తరువాత!

పోరాటం విజయవంతమైన తరువాత,కాస్ట్రో 1959 జనవరిలో క్యూబా ప్రభుత్వాధికారాన్ని చేపట్టినాడు! ఆ ప్రభుత్వం లో గెవారా పరిశ్రమల మంత్రిగా,క్యూబా జాతీయ బ్యాంకు అధ్యక్షునిగా గా పనిచేసాడు. క్యూబా ప్రతినిధిగా చేగువేరా అనేక దేశాలు పర్యటించాడు. ఈ పర్యటనలలో భాగంగానే చేగువేరా 1959 జూలై నెలలో భారతదేశంలో కూడా పర్యటించాడు.దేశంలో పరిస్థితి ని అధ్యయనం చేసాడు!తృతీయ ప్రపంచ దేశాల మీద అమెరికా పెత్తనాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన చేగువేరా క్యూబా సామ్యవాద దేశంగా మారటానికి,ఎనలేని కృషి చేసాడు! అందుకు దోహదపడ్డాడు!

చేగువేరా రచనలు, ఒక ఉత్తేజం!

చేగువేరా రచనలు ఒక ఉత్తేజం, స్ఫూర్తి!చేగువేరా గెరిల్లా యుద్ధం గురించి వివరించే తన రచనలలో వర్ధమాన దేశాలలో రైతాంగ విప్లవోద్యమాలు నిర్మింపబడాలని కోరుకున్నాడు!పేద దేశాలలో విప్లవాన్ని వ్యాప్తిచేయ తలపెట్టిన చచేగువేరా 1965లో క్యూబాలో తన అతున్నత స్థానాన్ని, హోదాని, పలుకుబడిని అన్నింటిని వదలి పెట్టి కాస్ట్రో వారిస్తున్నా వినకుండా దేశం నుండి అదృశ్యమయ్యాడు.రహస్య జీవితం గడిపాడు!

కాంగోలో కొంత కాలం!

కొద్దిమంది అనుచరులతో రహస్యంగా ఆఫ్రికా దేశమైన కాంగోలో కొంతకాలం గడిపాడు. ఆ సమయంలో ఆ దేశం యొక్క తూర్పు ప్రాంతంలో గెరిల్లా తిరుగుబాటుకు ప్రయత్నించి విఫల మయ్యాడు. 1966 చివరిలో మళ్ళీ దక్షిణ అమెరికా కు వచ్చాడు!బొలీవియా దేశంలో మిలిటరీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులకు చేగువేరా నాయకత్వం వహించాడు!ఈ సమయంలోనే బొలీవియన్ సైన్యం కు చిక్కాడు!1967 అక్టోబర్ 9 న వల్లెగ్రాండె అనే ప్రాంతంలో ఆ సైన్యం చే చంపబడ్డాడు..చేగువేరా ఒక విప్లవ కెరటం,జ్వాల! విప్లవ పోరాటం లో గెరిల్లా! వ్యూహ కర్త!రచయిత!. (జూన్14న చేగు వేరే పుట్టిన రోజు).. ఆయన స్మరణలో!విప్లవకారులు, ప్రజల మనుషులు మళ్ళీ పుట్టి రారు! ప్రజల మనుషులు మళ్ళీ పుట్టి రారు! ప్రజల నుంచే అలాంటి మనుషులు పుడుతుంటారు! మనిషి మరో జన్మ అబద్దం!మరణించిన తరువాత తిరిగి రారు!అయితే జనం గుండెల్లో శాస్వితమైన చోటును దక్కించు కుంటారు! జనం గుండెల్లో గూడు కట్టుకుంటారు!ఆ చోటే వారిని స్మరించుకునే విధంగా చేస్తుంది! చేగువేరా కు ప్రజల గుండెల్లో గూడు దక్కింది! నేడు ప్రపంచం స్మరించుకుంటున్నది!ఆదర్శవంతమైన జీవితాలు బౌతికంగా లేకున్నా వారి జ్ఞాపకాలు సమాజాన్ని ఎప్పుడు కూడ తట్టి లేపే పని చేస్తుంటాయి! జరా సంభల్కే అంటూ ఉద్యమకారులను అలర్ట్ చేస్తుంటాయి! కార్యాచరణ కోసం ఉత్తేజ పరుస్తుంటాయి!

మెరుగైన సమాజ నిర్మాణానికి శాస్త్రీయ ఆలోచన విధానం అవసరం!

సానుకూల మనస్తత్వం ,దృక్పథాన్ని పెంపొందించుకోవడం మానసిక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, తృవిశ్వాసం, ఉత్పాదకత సంబంధాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, సవాళ్లు, ఎదురుదెబ్బలు ప్రతికూల భావోద్వేగాల నేపథ్యంలో సానుకూల దృక్పథాన్ని కొనసాగించడం ఎల్లప్పుడూ సులభం కాదు. ఈ రోజువారీ జీవితంలో సానుకూల మనస్తత్వం వైఖరిని పెంపొందించడంలో సహాయపడే కొన్ని ఆచరణాత్మక వ్యూహాలను నేర్చుకుంటారు. సమాజాన్ని ఆధునికరించడంలో సైన్స్ అభివృద్ధి చెందుతున్నట్లు సమాజంలో రాడికల్ మార్పులు తీసుకురావడానికి శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించడం ముఖ్యంగా రచయితల బాధ్యతగా చెప్పవచ్చు. ఆధునిక భావజాలాన్ని పెంపొందించి దిశగా రచనలు ఉండాలి. శాస్త్రీయ ఆలోచన విధానం సమాజ పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది. కాబట్టి రచన పటిమ ఆధునిక జాలంతో కూడుకొని ఉంటే ఎంతో బాగుంటుంది.

సమాజాన్ని మరింత మెరుగైన స్థానంలో నిలపాలని ఆశించే వాళ్ళు కవులు కళాకారులు రచయితలు ఇది జన సామాన్యంలో ఉన్నటువంటి అభిప్రాయం . అయితే అ0 దుకు భిన్నంగా తిరోగమన విధానం తో ఆలోచించేవాళ్లు, ఉన్న వ్యవస్థ అలాగే ఉండాలని కోరుకునే వాళ్ళు, కూడా రచయితలుగా ఉండడం బాధాకరం .సమాజానికి హితం చే కూర్చడమే సాహిత్యం యొక్క లక్ష్యం అయినప్పుడు ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయకుండా తటస్థ వైఖరిని అవలంబించి మొక్కుబడిగా గుర్తింపు కోసం, పాలకుల మెప్పుకోసం, పదవి కోసం డబ్బు కోసం పనిచేసే రచయితలు కూడా లేకపోలేదు. ఈ పరిస్థితుల్లోనే ఉన్న వాస్తవాలను నిర్మోహమాటంగా మాట్లాడుకోవడంతోపాటు నిజమైన రచయిత ఏ మేరకు ఈ వ్యవస్థకు పని చేయగలడో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది .అలాగే రచయిత యొక్క నిజమైనటువంటి వాస్తవ శక్తిని అంచనా వేయాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నది.

ప్రజల కడగండ్లు కష్టాలు, కన్నీళ్లు చెమట చుక్కలను చూసి విచారించి, పరిశీలించి, పరిశోధించి, పరిష్కారాలను చూపగలిగిన వాడే రచయిత కానీ అందుకు భిన్నంగా ఆ పరిస్థితులను ఆలోచించకుండా అంచనా వేయకుండా ఆడంబర జీవితం గడిపే వాడు రచయిత అని అనబడడు. సాహిత్యం పరిజ్ఞానం, భాష, పద ప్రయోగం మీద అపారమైన శక్తి ఉన్నప్పటికీ సామాజికస్పృహ లేనప్పుడు అతడు నిజమైనటువంటి కవి రచయిత కాదు కాకపోగా ప్రజలకు ద్రోహిగా మిగిలిపోయే ప్రమాదం ఉన్నది . అందుకే రచయితలారా మీరు ఎటువైపు తేల్చుకోండి అని సమాజం ప్రశ్నించినప్పుడు పిలిపిచ్చి నప్పుడు మన ఆలోచనలు స్పష్ట పరచవలసిన వైఖరి మన అందరి పైన ఉన్నది .నిజమైన రచయిత ప్రజల కష్టసుఖాలను, సమస్యలు పరిష్కారాలను , కన్నీళ్లకు గల కారణాలను, పాలకుల యొక్క దౌస్థాలను , ప్రజా వ్యతిరేక విధానాలను నిర్మోహమాటంగా విప్పి చెప్పగలడు, ప్రజలకు అర్థం చేయించగలరు. ప్రజల బాటలో నడవగలడు, ప్రజల పక్షాన నిలిచి పోరాడ గలడు . అందుకే ఒక్క రచయిత లక్షలాది మందితో సమానం అని చెప్పక తప్పదు. ఒక ప్రతిపక్షం ప్రజా సంఘం మేధావులు బుద్ధి జీవులు నిర్వహించే పాత్రను ఒక రచయిత బుద్ధిపూర్వకంగా ఆలోచిస్తే తప్పకుండా నిర్వహించగలడు కావాల్సింది నిబద్ధత పోరాటపటిమ ఎవరికి భయపడినటువంటి స్థిరత్వం రచయితకు చాలా అవసరం. చాలామంది రచయితలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు అని అనుకుంటారు కానీ నిజమైన అర్థంలో ఆలోచించినప్పుడు ప్రజల పక్షాన పని చేస్తున్నారని చెబితే దానికి అర్థం ఉంటుంది. .మార్పును కోరని వాళ్లు, ప్రజా పోరాటాలను ప్రతిఘ టించేవాళ్లు, ప్రశ్నను అడ్డుకునే వాళ్లు, చైతన్యాన్ని తొక్కిపెట్టేవాళ్లు, నిర్బంధం అణచివేత ఆ కృత్యాలతో ఆధిపత్యాన్ని చలాయించాలని కోరుకునేవాళ్లు పాలకులైన పెట్టుబడిదారులైన భూస్వామ్యవర్గమైన దానికి ప్రతిగా నిలబడగలిగిన సత్తా ఉన్నవాళ్లు మాత్రమే నిజమైన రచయితలు కాగలరు .

పురోగమి ఆలోచనలు చాలా అవసరం :అందరూ మార్పు కావాలని కోరుకునే వాళ్లే కానీ మార్పులో తిరువగమనం పురోగమనం రెండు రకాల ఉంటుంది అనే ఆలోచన చేయాల్సినటువంటి అవసరం ఉంది . ప్రస్తుతం ఉన్న వ్యవస్థ ఏదో ఒక రీతిగా కొత్తదనంలోకి చేరుకుంటే చాలు అనుకునే వాళ్ళు మొక్కుబడిగా పరిపాలనను పాలకులను ప్రభుత్వాలను పెట్టుబడిదారులను సమర్థించే వాళ్ళు. కానీ అందుకు భిన్నంగా మరింత మెరుగైన స్థితిలోకి చేరుకోవాలని, అసమానతలు అంతరాలు దోపిడీ, పీడన వంచన లేనటువంటి సమత స్థితిలోకి ఈ వ్యవస్థను తీసుకు వెళ్లడమే మన ప్రధాన కర్తవ్యం అని అనుకునేవాళ్లు పురోగా మి రచయితలు ఆన బడతారు. అయితే వీరికి పెట్టుబడిదారులు, భూస్వామ్య వర్గం, పాలకుల నుండి అనేక నిర్బంధాలు అణిచివేత తప్పదు . అయితే నేమి ప్రజల పక్షాన పని చేయడానికి వచ్చినటువంటి అవకాశాన్ని ఒక రచయితగా తనకు ఉన్నటువంటి అవగాహన జ్ఞానం సమయస్ఫూర్తి మేధాశక్తి సామాజిక బాధ్యతను ప్రజల కోణంలో ఉపయోగించినప్పుడు దానికి అర్థం పరమార్థం ఉంటుంది . భావములో, భావావేషంలో, భావజాలంలో, బాధల గాధలను ఎదుర్కొంటున్న ప్రజల జీవితాలలో మార్పును కోరుకునే దిశగా ఆలోచించే వాళ్లంతా పురోగమి రచయితలు అనబడతారు. వాళ్లు మాత్రమే ఒక్క రచయిత లక్షమంది పోరాతవీరులతో సమానం . అదే సందర్భంలో వ్యవస్థ ఇలాగే కొనసాగాలని, మార్పును అంత పెద్దగా ఆశించకుండా మొక్కుబడిగా రచనలు చేస్తూ మెప్పుకోసం పనిచేసే వాళ్లు లక్షలాదిమంది ఒక్క రచయితతో కూడా సమానం కాదు అని తెలుసుకుంటే మంచిది. ఈ పరిస్థితులలో రచయితలను సమాజం మార్పును కోరే ప్రగతి కాముకు లుగా గుర్తించిన సందర్భంలో నీవె టువైపు ఆలోచించుకోమని హెచ్చరించినప్పుడు సోయి లేకుండా, బాధ్యత లేకుండా, నిర్లజ్జగా వ్యవహరిస్తే సమాజంతో చిత్కారాలకు గురికాక తప్పదు. రచయిత కవులు కళాకారులు మేధావులు అనే పాత్ర ఈ సమాజం కొందరికి మాత్రమే కట్టబెట్టడానికి ప్రధాన కారణం వారి మీద ఉన్న గురుతర బాధ్యత, వారికి ఉన్న సామాజిక చింతన, సామాజిక స్ఫూర్తి, అవగాహన .ఆ పాత్రను పోషించకుండా స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే వాళ్ళు ఉంటే పోరాటం చతికిలబడిపోతుంది, ప్రజా వ్యతిరేక విధానం రాజ్యమేలుతుంది, పాలకులు రెచ్చిపోతారు, పెట్టుబడిదారులు కవ్వింపు చర్యలకు పాల్పడతారు, భూస్వామ్య వర్గం అణచివేతకు పాల్పడుతుంది . ఒకే సమాజంలో బతుకుతున్న ప్రజలందరూ విభిన్న పరిస్థితులలో నిరాశ నిట్టూర్పులతో అసమానతలు అంతరాలతో వివక్షతతో బ్రతకాల్సిన అవసరం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే ప్రతిఘటించడానికి సమైక్య ఉద్యమాలకు పిలిపిస్తే స్పందించని రచయితల బ్రతుకు, లక్ష్యం, జీవిత బండారం బయటపడుతుంది .మరింత మెరుగైన సమాజాన్ని కోరుకోవడానికి ప్రధాన కారణం సమాజం యొక్క మార్పును కట్టడి చేసి అభివృద్ధికి దూరంగా ప్రజలను అగాధములోకి నెట్టాలని చూసే శక్తుల ను అడ్డుకోవడానికి అనివార్యమైన పరిస్థితుల్లో పోరాటానికి సిద్ధమైనటువంటి వర్గాల యొక్క ప్రతిరూపమే ఈ పోరాట శక్తి .సాంప్రదాయ భావాలను ఛేదించుకుంటూ, ఆటంకాలను అధిగమిస్తూ, పెట్టుబడుదారుల యొక్క ధన దాహాన్ని తృణీకరిస్తూ, పాలకుల యొక్క నిర్లక్ష్యాన్ని పటాపంచలు చేస్తూ, కష్టాలు కన్నీళ్లతో తమ జీవితాలను దిన దిన గండం గా గడుపుతున్నటువంటి ప్రజల పక్షాన పనిచేయడానికి రచయితలు నిరంతరం అన్వేషించాలి. ఆలోచించాలి, తపించాలి, పరిశీలించాలి, పరిశోధించాలి ,పరిష్కార మార్గాలను వెతకాలి. అందుకు భిన్నంగా పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల కోసం ఆశించే రచయితలు కచ్చితంగా ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు. అప్పుడు వారిని సమాజం చీత్కరిస్తుంది అవమానిస్తుంది బహిష్కరిస్తుంది కూడా. అంత దుస్థితిని కోరుకోవడం రచయితలకు అవసరమా? అయితే నిజమైన పోరాట యోధులు అయినటువంటి రచయితలకు అనేక రకాలుగా నిర్బంధాలు, అణచివేత, కష్టాలు తప్పకపోవచ్చు , ప్రజల సహకారం అందకపోవచ్చు .కానీ నమ్మిన సిద్ధాంతం కోసం తోటి మనిషిని సాటి మనిషిగా చూసే సంస్కారాన్ని భుజానికి ఎత్తుకున్న సమరయోధులుగా రచయితలు తమ సామాజిక బాధ్యతను వ్యవస్థలో మార్పు కోసం ఉపయోగించాలి. ప్రత్యర్థులు ఎంత బలవంతులైన ప్రజల మద్దతుతో మేధావులు ప్రజాసంఘాల యొక్క అండదండలతో నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేయాలి. శ్రమించడంతోపాటు ఫలితాన్ని కూడా ఆశించాలి ,సమాజాన్ని పరిశీలించాలి, శ్రమను గౌరవించాలి, శ్రమ యొక్క జీవన సౌందర్యాన్ని ఆరాధించాలి. ప్రజా జీవితాలను చిద్రం చేస్తూ వివక్షతకు గురి చేస్తూ సమాజాన్ని రెండు వర్గాలుగా చీలుస్తున్నటువంటి ప్రత్యర్థులైన పాలకులే శత్రువులు. ఆ శత్రు మూకలను చెండాడే క్రమంలో రచయితలు ప్రజల పక్షాన నిలబడాలి. కార్మిక కర్షకులు, చేతివృత్తుల వాళ్ళు, భూమిలేని నిరుపేదలు, రెక్కాడితేకాని డొక్కాడని అభాగ్యులు, వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు, దారిద్రరేఖ దిగు వన జీవిస్తున్న సబ్బండ వర్గాల ప్రయోజనం కోసం రచయిత తను ప్రతినిధిగా నిలబడాలి. ఆ క్రమంలో రచయితలకు ఎనలేని గౌరవం దక్కుతుంది .ఒక ప్రజా ప్రతినిధికి లేనటువంటి గౌరవం రచయితకు అందుతుంది అంటే అక్కడ నిజాయితీ, నిబద్ధతయే ముఖ్యం. ఆ నిజాయితీకి కంకణ బద్ధలై ఉన్న వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుంది ఆ అవకాశాన్ని జారవిడుచుకున్న రచయితలు ప్రజల చేతిలో ప్రజా కోర్టులో నేరస్తులుగా శిక్షించబడతారని గుర్తిస్తే మంచిది. ఎందుకంటే రచయితలు కవులు కళాకారులుగా ఈ సమాజంతో గుర్తించబడినాము కనుక అది మన యొక్క సామాజిక బాధ్యత అని తెలుసుకుంటే మంచిది.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

రక్త దానం.. ప్రాణ దానం

విశ్వ వ్యాప్తంగా అన్ని దేశాల్లోని ప్రజలకు రక్త దానం విలువని తెలపాలనే ఉద్దేశంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము జూన్14న విశ్వవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ రోజు రక్తదానం పై అవగాహన సదస్సులు,రక్తదానశిభిరాలు నిర్వహిస్తూ ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారికి సన్మానాలు ఏర్పాటు చేస్తారు. 1901లో ఆస్ట్రేలియాకు చెందిన నోబెల్ బహుమతి విజేత "కార్ల్ లాండ్‌స్టీనర్" మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు. దీంతో ఆయన జయంతి అయిన జూన్ 14 ను ప్రపంచ రక్తదాతల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని 2004లో విశ్వ వ్యాప్తంగా నిర్వహించారు.

ప్రమాదాల సమయంలో లేదా మరే ఇతర కారణంగా అయిన బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే మరొకరి నుంచి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు.ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని,ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు.ప్రాణానికి ఆధారం రక్తం.అయితే ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి లేదా మరో మార్గములో ఉత్పత్తి చేయడానికి వీలుకాదు.ప్రమాదాలు,వ్యాధులు లేక శస్త్ర చికిత్స కారణంగా రక్తాన్ని కోల్పోయిన వారికి రక్తం అవసరమవుతుంది. రోగులకు అవసరమైన రక్తాన్ని దాతల ద్వారా స్వచ్ఛందగా మాత్రమే స్వీకరించ గలుగుతారు.రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు.రక్తం ఎప్పుడు అవసరానికి సరిపడక కొరత గానే ఉంటుంది.కొరతను నివారించేందుకు రక్తదానం పై అవగాహన కల్పిస్తూ,అపోహలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా 118 మిలియన్ల రక్తదానాలు జరుగుతున్నాయని,వీటిలో ఎక్కువగా అభివృద్ధి చెందిన దేశాల్లో నమోదు అవుతున్నాయని,ప్రతి 1000 లో 33 మంది రక్త దాతలు గా ఉండగా, పేద దేశాల్లో1000 మందికి 4 మాత్రమే చేస్తున్నారని సర్వేలు తెలుపుతున్నాయి.18 సంవత్సరాలు నుండి 55ఏళ్ల లోపు ఉండి శరీర బరువు 50 కిలోల పైన ఉండి,రక్తములో హిమోగ్లోబిన్ 12.5 గ్రాముల కంటే ఎక్కువ ఉన్న ఆరోగ్య వంతులైన వారు రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేసేకార్యక్రమం దాదాపు 15 నిముషాల్లో ముగుస్తుంది. ఇంత తక్కువ సమయములో రక్తదానం చేసి ఇతరుల ప్రాణం కాపాడే అవకాశం ఉంది.

భారతదేశములో 2017–18 అంచనా ప్రకారం దాదాపు 13 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం పడుతుందని కానీ వివిధ సంస్థలు మరియు వ్యక్తిగతంగా కలుపుకుంటే దాదాపు 11.5 మిలియన్ యూనిట్ల రక్తాన్ని సేకరిస్తున్నందున రక్త దాతల అవసరం ఎంతైనా ఉందని ఈ నివేదికల ద్వారా తేలింది.ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలలో 13,000 రక్తనిది కేంద్రాలద్వారా 100 మిలియన్ యూనిట్ల కన్న ఎక్కువనే రక్తాన్ని స్వీకరిస్తున్నారు. రక్తదాతలలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఉండడం గర్వకారణమే.రక్తం దానం చేయడానికి అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ అవగాహన లేక చాలా మంది రక్త దానం చేయడం లేదు."కొనడానికి లేనిది....తయారు చేయడానికి లేనిదే రక్తం" అని రక్తదానం చేయడం అన్ని రకాలుగా మంచిదని మనం విద్యార్థి దశలోనే

BE A HERO
GIVE BLOOD
WORLD
BLOOD
DONOR DA

నార్సింగిలో అక్రమ నిర్మాణాల స్లాబులు కూల్చివేత

రాజేంద్రనగర్, జూన్ 13 (జనంసాక్షి) : నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలపై అధికారులు ఉక్కు పాదం మోపారు.గురువారం డిటిఎఫ్, హెచ్ఎండిఏ ఎన్ఫోర్స్మెంట్ టీం లు కలిసి సంయుక్తంగా కూల్చివేతలు చేపట్టారు.నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 96, 97 శంకర్ హిల్స్ లేఅవుట్ , వట్టి నాగుల పల్లి లో జి ప్లస్ 2 అనుమతి తీసుకొని, జి ప్లస్ 6, 7 అనధికార అక్రమ నిర్మాణాలు చేపట్టిన స్లాబ్లులను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టిపిఓ మణిహారిక , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, జూన్ 12 (జనంసాక్షి) : జలమండలి ఏఈ సందీప్ తో గురువారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆమె కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా నాలాలపై ఉన్న మూతలను అన్నింటిని మరొసారి చెక్ చేయాలని, మూతలు లేని మ్యాన్ హెూల్ లపై మూతలు వెంటనే అమర్చాలని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్లు లీకేజీ ఉన్నచోట పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి తెలిపారు. వర్షాకాలంలో వాటర్ స్టోరేజ్ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని, కాలనీలలో వర్షపు నీరు నిలిచి ఉంటే వెంటనే మాన్ సూన్ టీం సాకారంతో తొలగించాలన్నారు. కప్రా సర్కిల్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం హెల్ప్ లైన్ నెంబర్లకు ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను జిహెచ్ఎంసి దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ శ్రీదేవి తెలిపారు. డివిజన్ నాయకులు, కాలనీ సంక్షేమ సంగం సభ్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఫిట్‌నెస్ లేని 46 విద్యాసంస్థల బస్సులపై కేసు

రాజేంద్రనగర్, జూన్ 13(జనంసాక్షి) : విద్యా సంస్థల బస్సులపై రెండవ రోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఫిట్ నెస్ లేని, పన్నులు చెల్లించని 38 బస్సులపై కేసు నమోదు చేశామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల ఛంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. గురువారం నాడు 4 బృందాలు గా ఏర్పడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తం గా రవాణా శాఖ అధికారులు తనిఖీ లు చేపట్టారు. ఈ సందర్భం గా డి టి సి చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఫిట్ నెస్ లేని,15 సంవత్సరాలు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితులలో రోడ్ల పైకి తిప్పరాదని తెలిపారు. అనుభవం గల , 60 సంవత్సరాలు మించని డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. ఈ తనిఖీ లు కొనసాగుతాయని , ప్రతీ విద్యా సంస్థ బస్సు తప్పనిసరిగా సంబంధిత రవాణా శాఖ కార్యాలయం లో ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు.ఈ దాడులలో రంగారెడ్డి, మేడ్చల్, ఉప్పల్ రవాణా శాఖ అధికారులు కిరణ్ రెడ్డి, కృష్ణ వేణి, సునీత, నవీన్, ఉపాసిని, ప్రతాప్ రాజా, త్రివేణి, శ్రీనివాస్ , శీతల్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా కె.భానుచందర్

ఖైరతాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా భానుచం దర్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగ ల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులను జా రీ చేశారు. కే.భానుచందర్ గత సంవత్సరాలుగా న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటామన్నారు. ప్రజల్లో న్యాయవ్యవస్థపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అ ప్పగించిన చైర్మన్ అశోక్ గౌడ్, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, లీగల్ సెల్ నాయకత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

బస్సు చార్జీలు పెంచలేదు : ఆర్టీసీ

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) బస్సుల్లో సాధారణ ఛార్జీలు పెరిగాయని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు. సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయి. హైవేలపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఆ పెంచిన టోల్ చార్జీల మేరకు టికెట్ లోని టోల్ సెస్ ను సంస్థ సవరించడం జరిగింది. ఈ సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచే అమల్లోకి వచ్చింది. టోల్ ప్లాజాలున్న రూట్లలోనే టోల్ సెస్ ను యాజమాన్యం సవరించింది. సాధారణ రూట్లలో టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పులేవు. టీజీఎస్ఆర్టీసీ సాధారణ బస్ ఛార్జీలను పెంచిందని వాస్తవాలు తెలుసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మంచిది కాదు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై పోలీస్ శాఖ సహకారంతో చట్ట ప్రకారం టీజీఎస్ఆర్టీసీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

చెరువులు, చిత్తడి నేలలు ఆక్రమణకు గురికాకుండా చూడాలి

అటవీ శాఖ అడిషనల్ సెక్రెటరీ ప్రశాంతి

శంకర్‌పల్లి, జూన్ 13 (జనంసాక్షి) : శంకర్పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలోని పెద్ద చెరువు వద్ద గురువారం చిత్తడి నేలలు- సంరక్షణ పై పంచాయతీరాజ్ రెవెన్యూ ఇరిగేషన్ మత్స్యశాఖ, హెచ్ఎండిఏ తదితర శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెరువు వద్ద విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చెరువులు భూగర్భ జలాల పెంపుకు గని లాంటివని చెరువులు ఉంటేనే భూగర్భ జలాల ద్వారా గ్రామంలో పచ్చదనం కనిపిస్తుందని అన్నారు. చెరువులు లేకపోతే మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా తయారవుతుందని పేర్కొన్నారు. చెరువుల పరిరక్షణలో మొక్కలు నాటడం కూడా ఎంతో అవసరమని వాటిని సంరక్షించడం ద్వారా చిత్తడి నేలల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాలలోని చెరువులతో ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. చెరువులు లేకపోతే గ్రామంలో భూగర్భ సమస్య ఏర్పడుతుందని వివరించారు. చెరువులు కబ్జాకు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులతో పాటు గ్రామస్తులపై కూడా ఉందన్నారు. చెరువులు చిత్తడి నేలలు జీవుల మనుగడకు జీవనోపాధికి ఉపయోగపడతాయని చెరువులు జీవనాధారంతో పాటు మానవ ప్రగతికి తోడ్పడతాయని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాఫీగా సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ మృగానందన్ ఇరిగేషన్ ఎస్సీ రంగారెడ్డి, శంకర్పల్లి మండల పరిషత్ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, శంకర్పల్లి మండలం ఇన్చార్జి ఎంఈఓ సయ్యద్ అక్బర్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి, త్వరలో హైదరాబాద్‌లో జరగబోయే ఒక ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని వారిని కోరడం జరిగింది.

విద్యా శాఖలో జరుగుతున్న అక్రమ బదిలీలను వెంటనే ఆపాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ఇబ్రహీంపట్నం,జూన్ 13(జనం సాక్షి) : రంగారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయ ఖాళీలను అక్రమంగా ఇతర జిల్లా ఉపాధ్యాయులతో నింపడం అన్యాయం అని వినతిపత్రం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులు,విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్ట్ ల భర్తీ వల్ల నిరుద్యోగులకు జరిగిన అన్యాయం పై విచారణ జరిపించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరిన జిల్లాలోని నిరుద్యోగులు, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలనీ డిమాండ్ చేసిన నిరుద్యోగ ప్రతినిధి గోడుకొండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలోని సేవ్ రంగారెడ్డి ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధులు. జిల్లాలోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు అన్ని ఇతర జిల్లా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలతో నిండిపోయాయి,నిరుద్యోగ యువకులకు న్యాయంగా దక్కాల్సిన ఖాళీ పోస్టు భర్తీ చేసిన విద్యాశాఖ అధికారులు ఇలా చేయడం వలన భవిష్యత్ లో కూడా ఉద్యోగాలు ఇక రావు, అక్రమంగా వచ్చిన వారిని తిరిగి వెనక్కి పంపాలని జిల్లా నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని గత అక్టోబర్లో హై కోర్టులో స్టే ఆర్డర్ తీసుకరావడం జరిగింది. ఈ అక్రమ బదిలీల వలన రంగారెడ్డి జిల్లాలో 500 పోస్ట్ లు కోల్పోవడం వలన 500 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతున్నారు, ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ ప్రమోషన్ మరియు బదిలీలు రంగారెడ్డిలో ఆగిపోయాయి కావున సత్వరమే ఈ అంశంపై న్యాయం విచారణ సంబంధిత ప్రత్యేక దర్యాప్తు సంస్థల ద్వారా చేసి స్థానిక రంగారెడ్డి జిల్లా నిరుద్యోగ యువకులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేసినారు,లేని యెడల రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులతో భారీ ఎత్తున్న ధర్నా నిర్వహిస్తామని అన్నారు

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం

మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్థి ప్రకాష్ గుప్తా

కుత్బుల్లాపూర్ జూన్ 13 (జనం సాక్షి) : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ కర్తవ్యం భావిస్తున్నామని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పార్థి ప్రకాష్ గుప్తా అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై కుటుంబ పోషణ భారంగా మారిన మోత్కూరు భైరవనాథ్ కుటుంబ సభ్యులకు జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదానికి గురి కావడంతో పని చేయలేని స్థితిలో వారి ఆర్థిక పరిస్థితి క్షీణించింది.పిల్లల భవిష్యత్తు భారంగా మారింది. కుటుంబ పరిస్థితిని వైశ్య సంఘం సభ్యులకు తెలియడంతో వెంటనే స్పందించిన సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న వైశ్య సంఘం సభ్యులు వెంటనే స్పందించి గురువారం జగద్గిరిగుట్టలోని వైశ్య సంఘం భవనంలో బాధిత కుటుంబ పిల్లలకు నోటు పుస్తకాలు యూనిఫామ్ ల కోసం రూపాయలు 20,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి ఫీజులో రైతు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తేరాళ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా తమ సంఘం ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రం గౌరయ్య గుప్త, గోలి రాజయ్య గుప్తా, కాలువ అంజన్ కుమార్ గుప్తా, నవీన్ కుమార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అంటూ ప్రజలకు మోసం

ప్రజల విద్యుత్ జీరో బిల్ సమస్య పరిష్కరించాలని ఎఈకి వినతి

తాండూరు జూన్ 13(జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అంటూ ప్రజలను మోసం చేసారని భారతీయ జనతా పార్టీ పట్టశాఖ ప్రతినిధులు విమర్శించారు. గురువారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ తాండూరు పట్టణ ఏఈకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుపేద ప్రజలకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామని ప్రజలకు చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకు నిరుపేద ప్రజలకు ఉచిత విద్యుత్ జీరో బిల్లు రాక ప్రజలు సతమతమవు తున్నారు. ప్రజలు విద్యుత్ కార్యాలయానికి వెళ్తే మునిసిపల్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయానికి వెళ్తే ఎంపీడీవో ఆఫీస్ కి వెళ్లాలని అక్కడ ఉన్న సిబ్బంది చెప్పడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉచిత విద్యుత్ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు జీరో బిల్ రూపంలో రిసిప్ట్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం, జనరల్ సెక్రటరీ కిరణ్ ముదిరాజ్ , మిట్టి శ్రీను ఉపాధ్యక్షులు దోమ కృష్ణ , మంత్తటి రాజు,సంగమేశ్వర్ ,చందు , ప్రహ్లాద జాదవ్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు షాబుద్దీన్ కార్యకర్తలు శివ పాల్గొన్నారు.

పిడుగు పాటుకు గురై మహిళ మృతి

తాండూరు, జూన్ 13 (జనంసాక్షి) : ఉరుములు మెరుపులతో కూడిన పిడుగుపాటుకు ఓ మహిళ మృతి, మరో యువతికి గాయాలయిన సంఘటన గురువారం తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులుచ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ శరణు బసప్పకు చెందిన పొలంలో ఎన్కేపల్లి నరసయ్య గౌడ్ అనే వ్యక్తి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయ పొలంలో పత్తి గింజలు నాటుతుండగా సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒకేసారిగా భారీ వర్షం కురిసింది. అప్పటికే పొలం పనుల్లో దాదాపు 20 మంది ఉన్నారు. ఇందులో మధులత త్రివంగ గాయపడ్డారు. అదేవిధంగా దస్తమ్మ అనే యువతి కూడా గాయపడింది. అక్కడే సమీపంలో ఉన్న నరసయ్య గౌడ్ మరికొందరు చికిత్స నిమిత్తం ఆటోలో తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మధులత చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. మరో యువతి దస్తమ్మ కాళ్లు పనిచేయకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఉపాధ్యాయులకు పదోన్నతి అభినందనీయం

ఎస్‌బీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ.పోచయ్య

మొయినాబాద్,జూన్ 13(జనంసాక్షి) : ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం సంతోషించదగ్గ విషయమని ఎస్బిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ.పోచయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులును ఎస్బిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులకు స్వాగతం పలుకుతూ సన్మానించారు. హిమాయత్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసిన అనంతరెడ్డి గత సంవత్సరం నవంబర్ నెలలో అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ పాఠశాలలో ఇన్చార్జీ హెచ్ఎంగా కొనసాగింది. ప్రస్తుతం ప్రభుత్వం ఉపాధ్యాయలకు పదోన్నతి కల్పించడంలో భాగంగా మెడ్చల్ జిల్లా వెంకటాపూర్ యూపిహెచ్ పాఠశాలలో 2018 నుంచి ఈ రోజు వరకు పని చేసిన ఆయన ఏడు సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా కోనసాగారు. ప్రభుత్వం పదోన్నతి కల్పించిన వారిలో ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులుకు హెచ్ఎంగా పదోన్నతి కల్పించడంతో గురువారం హిమాయత్నగర్ పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పదోన్నతి కల్పించడంతోనే ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు లభించాయన్నారు. ఈ పోస్టు రావడంతో ఎంతో సంతోషంగా ఉన్నా బాధ్యతలు మరింత పెరుగుతాయని అన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ సూచనల మేరకు విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాల బలోపేతానికి తోటి ఉపాధ్యాయులతో కలిసి సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యూ.పోచయ్య, మండల అధ్యక్షుడు మల్లేష్, హిమాయత్నగర్ పాఠశాల ఉపాధ్యాయులు అరుణ, కళావతి, మంజూల, బిలాల్, గోవర్ధన్, నిలిమ, మమత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'డాలర్' బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబు

హైదరాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : భారత్‌లో ఔటర్ వేర్, ఇన్నర్ వేర్ వ్యాపారంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ 'డాలర్' దక్షిణాది మార్కెట్ కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబును నియమించుకుంది. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 1972లో భవానీ టెక్స్‌టైల్స్ పేరుతో దిన్ దయాల్ గుప్తా ప్రారంభించారు. భారత్‌లో ఈ బ్రాండె 15 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఈ ఏడాది గ్రూప్ 11 నుంచి 12 శాతం వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. సౌత్ ఇండియా స్ట్రాటజీలో భాగంగా డాలర్ ఇండస్ట్రీస్ ప్రస్తుత సంవత్సరంతో పోలిస్తే దక్షిణాది మార్కెట్ నుంచి దాదాపు 50 శాతం అమ్మకాల వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ దక్షిణాది మార్కెట్ల నుంచి మా ఉత్పత్తులకు మంచి స్పందన వస్తుందన్నారు. డాలర్ ఎప్పుడు సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తుందని తెలిపారు. ఈ మార్కెట్లలో మా అమ్మకాల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మా దేశీయ విక్రయాలు ఇటీవల ఈ మార్కెట్ల నుంచి పెరిగాయన్నారు. దాదాపు 8 శాతం వద్ద ఉన్నాయన్నారు. మహేష్ బాబు దక్షిణాది మార్కెట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటంతో.. మా బ్రాండ్ ప్రాముఖ్యతను, అమ్మకాలను మరింత పెంచడానికి ఉత్ప్రేరకంగా పని చేస్తుందన్నారు. దక్షిణాది మార్కెట్ నుంచి మా దేశీయ ఆదాయంలో 20 శాతం సంపాదించాలన్నది లక్ష్యమన్నారు.

బస్తీల్లో సమస్యలను పరిష్కారించాలని డివైఎఫ్ఐ అధ్వర్యంలో బస్తీబాట

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వర్షాకాలంలో మ్యాన్ హెూల్స్ ప్రమాదాలకు గురికాకుండా జిఎచ్ఎంసి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హైద్రాబాద్ జిల్లా కమిటి అధ్వర్యంలో గురువారం రోజున అంబర్ పేట జోన్ బతుకమ్మ కుంటలో బస్తీబాట కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రారంభించిన అనంతరం బస్తీ సమస్యలపై సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ కుంటలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వర్షం వచ్చినప్పుడు డ్రైనేజి మ్యాన్ హెూల్స్ లీకేజీ అవుతుండడంతో ఇండ్ల నుండి బయటికి వెళ్లలేకపోతున్నారు.దుర్వాసనతో బతుకమ్మ కుంట కాలనీలు ఉన్నాయి. వార్డు కార్యాలయం దగ్గర ఉన్న పార్క్ గత నాలుగుసంవత్సరాలుగా మూసివేసి ఉన్నది.జిఎచ్ఎంసి అధికారులు పార్క్ ను ఓపెన్ చేసి నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఆరోగ్యం మెరుగు

తాండూరు, జూన్ 13 (జనంసాక్షి) : మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆరోగ్యం మెరుగుపడిందని స్వయంగా పైలెట్ రోహిత్ రెడ్డి వెల్లడించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ మాట్లాడుతూ.. తన ఆరోగ్యం మెరుగుపడిందని ఎవరు కూడా చింతించకూడదని తెలిపారు. జూన్ 6న తన జన్మదినోత్సవం రోజు అనారోగ్యానికి గురయ్యానని తెలిపారు. తన జన్మదినం రోజు తాండూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేనందుకు చింతిస్తున్నామని అన్నారు. నాయకులు కార్యకర్తలు తన అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు, రక్తనా శిబిరం నిర్వహించి అభిమానం చాటుకున్నారని అన్నారు. అందుబాటులో లేకున్నా అభిమానులు నాయకులు కార్యకర్తలు మెసేజ్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నా నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో సురక్షితంగా ఉన్నానని తెలిపారు. త్వరలోనే తాండూరు ప్రజల ముందుకు వస్తానని అన్నారు.

బదిలీలపై నోటిఫికేషన్ ఇవ్వాలి

మల్కాజిగిరి,జూన్13(జనంసాక్షి) : కళాశాలలు ప్రారంభానికి ముందే బదిలీలు చేపట్టాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బ్రిజేశ్ అధ్యాపకులతో కలిసి ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి మరియు ఉన్నత విద్యా కమిషనర్ బుర్ర వెంకటేశం కు వినతి పత్రాన్ని అందజేసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువల్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఆరు సంవత్సరాలుగా బదిలీలు కాక అధ్యాపక బృందం ఎదురుచూస్తుందని ప్రస్తుత విద్యా సంవత్సరంలో కళాశాలల ప్రారంభానికి ముందే బదిలీలపై నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ అనుమతితో వెంటనే బదిలీలు చేపట్టినట్లయితే చాలామంది అధ్యాపక సిబ్బందికి ఉపయోగపడుతుందని వారి యొక్క పిల్లల చదువులు అనేవి బదిలీలపై ఆధారపడి ఉంది కాబట్టి వెంటనే బదిలీలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగీ రమేష్ మరియు డాక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
14 జూన్ 2024

స్థానిక సంస్థలు బలోపేతమైతేనే అభివృద్ధి సాధ్యం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్ జూన్13 (జనం సాక్షి)

స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారానే పట్టణాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఇటీవల ఎన్నికైన నవీన్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిరంజన్ రెడ్డి మాట్లడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా బీఆర్ఎస్‌కు చెందిన జెడ్పీటీసీలు ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్లు నవీన్ రెడ్డిని గెలిపించి ఆదరించారని అన్నారు. ప్రజా సమస్యలపై కౌన్సిల్‌లో పోరాడాలని అధికార పార్టీ చేసే ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామా రెడ్డి, మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎం.ఎల్.ఎలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ ఇంతియాజ్ ఇసాక్, బీఆర్ఎస్ నేత అభిలాష్ రావు పాల్గొని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించారు.

సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను దర్శించుకున్న జడ్పీ చైర్ పర్సన్, ప్రిన్సిపల్ చైర్మన్

గద్వాల నడిగడ్డ, జూన్ 13 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 22వ వార్డ్‌లో ఉన్న సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను చేసిన అదే వార్డు కౌన్సిలర్ నాగరాజు విందుకు హాజరైన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ లు సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, కౌన్సిలర్లు నరహరి గౌడ్,మహేష్, టి.శ్రీనివాసులు, ఎల్లప్ప,నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, ఇసాక్, భాస్కర్ యాదవ్, కొటేష్, జనార్ధన్ రెడ్డి, తుమ్మల నర్సింహులు, రంజిత్ కుమార్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జయకృష్ణ,కొత్త గణేష్, హాస్పిటల్ శ్రీనివాస్ రెడ్డి,ఆనంద్ గౌడ్, బిల్డర్ రామకృష్ణ, గార్లపాడు మల్లేష్, కుర్వ శ్రీనివాసులు, ఓబులోనిపల్లి పరుశ,ఇసుక పరుశ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

తమ సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం మహాబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు . ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని అన్నారు.

అన్న నేను సహాయం చేస్తా

నారాయణపేట మండలం (జనం సాక్షి):

నారాయణపేట మండలం సింగారం చౌరస్తాలో గురువారం ఉదయం అపురూప దృశ్యం చోటు చేసుకుంది. సాయిరామ్ స్కూల్ వెళతున్న సమయంలో చెల్లెలు రూప తన అన్న బూట్లకు ఉన్న లేస్‌లు కడుతు కంటపడింది. టైం అవుతుంది, నీకు కట్టడం రాదని మొత్తుకున్న వినకుండా తనకు తోచిన విధంగా లేసులు కట్టిన చిన్నారి రూప. అ తరువాత సరి చేసుకుని స్కూల్ కు వెళ్లిన సాయిరామ్. అక్కడ ఉన్న వారు ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. చించొలి వరకు నిర్మాణం చేస్తున్న నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణంలో భూ సేకరణ, భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణ భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు పై రెవెన్యూ, నేషనల్ హైవే, అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ హైవే 167 ఎన్ జిల్లాలో 0/%శీ% నుండి 60/255 వరకు 60 కి.మీ లలో 40 కి.మీ నిర్మాణం పూర్తి కాగా 20 కి.మీ పెండింగ్ లో ఉందని, నిర్మాణంలో భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపుల పై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు , నేషనల్ హైవే ఈ.ఈ ఐ.రమేష్, అర్.డి.ఓ నవీన్, డి.ఎఫ్.ఓ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను పటిష్టపరుచుకుందాం

నిరుపేద విద్యార్థులకు సహకారం అందిద్దాం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో జూన్13 (జనం సాక్షి)

వనపర్తి జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టపరచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్టీ, ఎస్సి, మైనార్టీ, బిసి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు జిల్లా విద్యాధికారి తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకువస్తున్నారని అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని పాఠశాలలో కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు.

ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్టపరిచేందుకు సహయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు.

అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్‌పై రీ ఓరియంటేషన్

వనపర్తి టౌన్, జూన్13,(జనం సాక్షి):

జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు వీపనగండ్ల, పానగల్, కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్ఎం లకు, ఎంఎల్ హెచ్ పి లకు,హెల్త్ సూపర్ వైజర్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ గురించి రీ ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చారు.వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల జిల్లా వైద్యారోగ్య శాఖ సమావేశ మందిరంలో గురువారం ఈ శిక్షణా సమావేశం జరిగింది. జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరించి, వారి ఆబాకార్డ్ జనరేట్ చేసి వారిని స్క్రీనింగ్ చేయాలని, హైపర్ టెన్షన్, దయాబెటిస్, క్యాన్సర్ కేసులను గుర్తించి వారికి ప్రతినెల ఫాలోఅప్ చేసి మందులు ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్ అశోక్ తదితరులు సహకరించారు.

పూర్తి ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు

భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్‌లకు నీటి పంపింగ్

ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ జూన్ 13 (జనంసాక్షి)

మఖ్తల్ నియోజకవర్గంలోని భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్ పరిధిలోని పూర్తి ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. క్రిష్ణ నదికి ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వస్తుండటంతో... నీటి పంపింగ్‌ను ప్రారంభించారు. చిన్న గోప్లాపూర్, ఖానాపూర్ పంప్ హౌస్‌ల నుంచి భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్ లకు నీటి పంపింగ్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సంగంబండ నిర్వాసితుల పెండింగ్ కూలీ డబ్బులను వారి అకౌంట్లలో జమ చేసినట్లు తెలిపారు.లో లెవెల్ లెఫ్ట్ కెనాల్ కింద బండరాయి తొలగింపు ప్రక్రియ పూర్తి కావచ్చిందని, అతి త్వరలో పనులు పూర్తి చేసి వెంటనే మాగనూరు, మఖ్తల్ మండల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని చెప్పారు. ఆ తర్వాత బాలుర ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇటు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు ఉచిత యూనిఫాం, పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో నేతలు ఆంజనేయులు గౌడ్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, కావలి తాయప్ప, రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, వల్లంపల్లి లక్ష్మణ్, కల్లూరి గోవర్ధన్, ఏఈ నాగశివ, ఎంఈవో వెంకటయ్య, జీహెచ్ఎం అనిల్ గౌడ్, అరుణ టీచర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కాలేజీలకు ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా నుంచి కార్పొరేట్ కాలేజీలకు ఎంపికైన 9 మంది విద్యార్థులకు జిల్లా బిసి సంక్షేమ అధికారి కృష్ణమ చారి గురువారం సర్టిఫికెట్లను అందజేశారు.2024-25 సంవత్సరానికి గాను 10వ తరగతిలో 9.8 అత్యధిక మార్కులు సాధించిన 9 మంది బిసి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజ్‌లలో ఉచితంగా చదువుటకు ఎంపిక అయ్యారని తెలిపారు.ఎంపిక అయిన విద్యార్థులతో మాట్లాడుతూ ఉచితంగా చదువుటకు ప్రభుత్వము ఎంపిక చేశారని కాలేజ్ యాజమాన్యానికి ఎటువంటి ఫీసు ఇవ్వరాదని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని తల్లి తండ్రులకు, కాలేజ్ కి మంచి పేరు తేవాలని సూచించారు. కార్పొరేట్ కాలేజీలకు ఎంపికైన వారిలో మద్దూరు మండలానికి చెందిన ఎం. రాంచరణ్, వి.నరేందర్, ఉట్కూర్ మండలం అవుసలోని పల్లి ఆపూర్ణ ,కండెన్ పల్లికి చెందిన మోహన్, బూనిదుకు చెందిన అక్షయ, నర్వ కు చెందిన గౌతమి, వైష్ణవి, అపిరెడ్డిపల్లికి చెందిన కల్యాణి, మక్తల్ కు చెందిన అంజలి అన్నారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు, తల్లి తండ్రులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డోలారోహణ వేడుకల్లో సింగిరెడ్డి వాసంతి

వనపర్తి టౌన్, జూన్13, (జనం సాక్షి):

బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ బావమరిది శేఖర్, పావనిల కూతురు డోలారోహణ వేడుకల్లో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి పాల్గొన్నారు. గురువారం గోప్లాపూర్ సమీపంలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారదతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఏబీవీపీ ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ నరేష్ తేజ, జిల్లా కన్వీనర్ సతీష్‌ల డిమాండ్
- ఎన్‌టిఏ దిష్టిబొమ్మ దహనానికి ఏబీవీపీ యత్నం
- అడ్డుకున్న పోలీసులు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఏబీవీపీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగింది. పోలీసులు దిష్టిబొమ్మ తో పాటు ఏబీవీపీ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించి కొద్దిసేపటి తర్వాత వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి పాలమూరు జిల్లా విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ , పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ లు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనివల్లన దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయనీ , వైద్య విద్య చరిత్రలో ఎన్నడూ లేనట్టుగా 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం అనేది ఎన్నో అనుమానాలకు దారి తీస్తుందన్నారు . ఈ 67 మంది ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులలో 8 మందికి హర్యానాకు చెందిన ఒకే ఎగ్జామ్స్ సెంటర్ లో రావడం అనుమానాలకు ఫలం చేకూరుతుందన్నారు . అదేవిధంగా కొన్ని ఎగ్జామ్స్ సెంటర్లలో ఆలస్యంగా ప్రారంభించడం వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) వారికి అదనంగా కొన్ని మార్కులు కలపడం జరిగిందనీ, ఈ మార్కులు ఏ ప్రతిపాదికన కలిపారనే దానిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి వివరణ ఇవ్వలేక పోతుందనీ వారు ఆరోపించారు. ఈ నీట్ పరీక్షల్లో 717, 718 మార్కులు రావడం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తప్పిదం ఉంది అనడానికి ఇదొక ఉదాహరణ అన్నారు. అదేవిధంగా నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయవలసిన పరీక్ష ఫలితాలను జూన్ 4 న విడుదల చేయడం అనేది అనేక అనుమానాలు వస్తున్నాయన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించి లక్షలాది నీట్ విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని వారు కోరారు. నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలనీ, అధికంగా కలిపిన మారుకులకు ఏ ప్రతిపాదికన కలిపారన్నది నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరణ ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, అరవిందు, వరున్, అరుణ్, నవీన్, కార్తీక్, శ్రీధర్, బలరాం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ నుండి చించొలి వరకు నిర్మాణం చేస్తున్న నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణంలో భూ సేకరణ, భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణ భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు పై రెవెన్యూ, నేషనల్ హైవే, అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ హైవే 167 ఎన్ జిల్లాలో 0/0 నుండి 60/255 వరకు 60 కి.మీ లలో 40 కి.మీ నిర్మాణం పూర్తి కాగా 20 కి.మీ పెండింగ్ లో ఉందని, నిర్మాణంలో భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపులపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, నేషనల్ హైవే ఈ.ఈ ఐ.రమేష్, అర్‌డిఓ నవీన్, డిఎఫ్ఓ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్‌కు వినతి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

అమరచింత మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు యూనియన్ బ్యాంకు మేనేజర్వి కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ వనపర్తి జిల్లా కోశాధికారి బి వెంకటేష్ మాట్లాడుతూ వానకాలం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం జరిగింది. కావున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు అదేవిధంగా అమరచింత లో ఒకే బ్యాంకు ఉన్నందున రైతులకు సరిపడ్డ వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున అమరచింత మండల కేంద్రంలో బ్యాంకు ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రాజు, మోహన్, మండల నాయకులు నాగరాజు శివ విష్ణు, శంకర్ వెంకటేష్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో వెలుగులోకి వచ్చిన ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలల బాగోతం రాజకీయాలను ఓ కుదుపు కుదిపింది. ప్రజ్వల్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ పలువురు బాధిత మహిళలు గళం విప్పి తమ ఆవేదనను, ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. రాజకీయాల్లో రాణించాలనుకునే మహిళలు లైంగిక వేధింపులకు గురవడం సర్వసాధారణమేనని, వారి గోడును పట్టించుకునే నాథుడే ఉండడని మైసూరుకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు నజ్మా నజీర్ వాపోయారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉండడం కూడా ఈ పరిస్థితికి కారణమవుతోంది. కొత్తగా లోక్‌సభలో 74 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. మొత్తం సభ్యు ల్లో వీరి భాగస్వామ్యం 14శాతం కంటే తక్కువే. 2019లో జరిగిన ఎన్నికల్లో 78 మంది మహిళలు విజయం సాధించారు. అంటే ఇప్పుడు దిగువసభలో మహిళా ప్రాతినిధ్యం గతంలో కంటే మరింత తగ్గిందన్న మాట.

రాజకీయాల్లో లైంగిక వేధింపులు

- ప్రజ్వల్ రేవణ్ణ ఉదంతం ఓ ఉదాహరణ మాత్రమే
- వెలుగు చూడని అకృత్యాలు ఇంకెన్నో..
- కింది స్థాయి మహిళల పరిస్థితి మరింత దారుణం

హసన్‌లో పలువురు మహిళలు ప్రజ్వల్ చేతిలో లైంగిక వేధింపులకు గురవడానికి ప్రధాన కారణం హెచ్‌డీ దేవెగౌడ కుటుంబానికి ఉన్న ప్రాబల్యమే. ఆ కుటుంబం కర్నాటకలో గట్టి పట్టున్న, శక్తివంతమైన ఒక్కళిగ సమాజానికి చెందినది. హసన్ నుండి దేవెగౌడ మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన కుమారుడైన హెచ్‌డీ కుమారస్వామి రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. దేవెగౌడ మరో కుమారుడైన రేవణ్ణ ఆరుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. రేవణ్ణ కుమారుడైన ప్రజ్వల్ 2019లో రాజకీయాల్లో ప్రవేశించి, హసన్ లోక్‌సభ స్థానం నుండి విజయం సాధించారు. దేవెగౌడను ఆ ప్రాంతంలో అందరూ ఎంతగానో గౌరవిస్తారు. అయితే ఆయన కుమారులు, మనవళ్లపై స్థానికుల్లో భిన్నాభిప్రాయలు ఉన్నాయి. కుమారుల కారణంగా దేవెగౌడ సైతం అప్రదిష్టను మూటకట్టుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా రేవణ్ణ చాలా దుందుడుకు స్వభావం కలిగిన నాయకుడని అంటారు.

'రిపబ్లిక్ ఆఫ్ రేవణ్ణ'

హసన్ జిల్లాను స్థానికులు 'రిపబ్లిక్ ఆఫ్ రేవణ్ణ' అని పిలుస్తుంటారు. ఎందుకంటే ఆయన అనుమతి లేకుంటే అక్కడ ఏమీ జరగదని నజ్మా నజీర్ చెప్పారు. ఆమె గతంలో జనతాదళ్ (ఎస్) మహిళా విభాగం అధ్యక్షురాలిగా పనిచేశారు. రెండు నెలల క్రితమే కాంగ్రెస్‌లో చేరారు. రేవణ్ణ కుటుంబంలో ఎవరు ఎన్ని తప్పులు చేసినా నోరు మెదిపే ధైర్యం ప్రజలకు లేదు. అదే ప్రజ్వల్ రేవణ్ణను కామాంధుడిగా మార్చింది. పైగా రేవణ్ణకు కులాభిమానం ఎక్కువ. ఈ రోజుకు కూడా దళితులతో మాట్లాడిన తర్వాత ఆయన స్నానం చేస్తారట.

అన్ని పార్టీల్లోనూ లైంగిక వేధింపులు

హసన్‌లో కింది స్థాయి రాజకీయాల్లో ఉన్న మహిళలు శక్తివంతమైన నేతల చేతిలో దారుణమైన అవమానాలు చవిచూశారు. కర్నాటకలో 'మహిళలు-రాజకీయాలు' అనే అంశంపై మాస్టర్ డిగ్రీ కోసం సుష్మా మహాబాల గత ఐదు సంవత్సరాలుగా పరిశోధన చేస్తున్నారు. వివిధ పార్టీల్లో ఉన్న మహిళలను ఆమె సంప్రదిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. లైంగిక వేధింపులు అన్ని పార్టీల్లోనూ జరుగుతూనే ఉన్నాయని ఆమె గ్రహించారు. అయితే తమను వేధించిన రాజకీయ నాయకుల పేర్లను కర్నాటక మహిళలు బయటపెట్టడం లేదు. మహిళలు రాజకీయ ప్రచారానికో లేదా ఇతర కార్యక్రమానికో రాత్రి ఏడు గంటలు దాటిన తర్వాత వెళితే వారిని గౌరవంగా చూడరని మహాబాల చెప్పారు.

న్యాయస్థానం కూడా

పని ప్రదేశంలో మహిళలను లైంగికంగా వేధించడం చట్టప్రకారం నేరం. 'పని ప్రదేశం' అనే మాటకు చట్టం విస్తృతమైన నిర్వచనం ఇచ్చింది. అయితే రాజకీయ పార్టీలు దీని పరిధిలోకి రావు. దీనిని సవాలు చేస్తూ 2018లో కోజికోడ్‌కు చెందిన న్యాయవాది సంధ్యా రాజు కేరళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్‌కు అనుకూలంగా 2022లో కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అది పాక్షికంగానే ఉంది. రాజకీయ పార్టీల సభ్యుల మధ్య యజమాని-ఉద్యోగి సంబంధాలు ఉండవని, కాబట్టి అది పని ప్రదేశం పరిధిలోకి రాదని కోర్టు అభిప్రాయపడింది.

పక్కన నిలబడితేనే వ్యక్తిత్వ హననం

రాజకీయాల్లో లైంగిక వేధింపులు మితిమీరిపోతున్నాయని కాంగ్రెస్ పార్టీకి చెందిన కవితా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శక్తివంతులైన పురుషులతో కలిసి మహిళలు పనిచేయాల్సి ఉంటుందని, ఈ క్రమంలో వారు లైంగిక వేధింపులకు గురవుతుంటారని ఆమె చెప్పారు. 'ఒక ఫోన్ కాల్‌తో మీ జీవితమంతా నాశనమవుతుంది' అని అన్నారు. మహిళలు పురుషుల పక్కన నిలబడగానే వ్యక్తిత్వ హననం మొదలవుతుందని చెప్పారు. 'పురుషులు మహిళలను గౌరవించరు. యువతరం కొంత నయం. కానీ ప్రజ్వల్ రేవణ్ణ వంటి వారిని కూడా మనం చూస్తుంటాం' అని తెలిపారు. రాజకీయ కుటుంబాల నుండి వచ్చిన మహిళలకు కొంత రక్షణ ఉంటుందని మహాబాల అన్నారు. మిగిలిన వారిలో ఎవరినైనా లైంగిక వేధింపులకు గురిచేయవచ్చునని, అవివాహితులు, వితంతువులకు ఈ బెడద మరింత అధికంగా ఉంటుందని ఆమె చెప్పారు.

ఇప్పుడిప్పుడే భయం తగ్గుతోంది : సీపీఐ (ఎం)

'రాజకీయాల్లో దేవెగౌడ లౌకికవాది, సోషలిస్టు కావచ్చు. కానీ వ్యక్తిగత జీవితంలో ఆయన ప్రవర్తన వేరేలా ఉంటుంది' అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ధర్మేష్ వ్యాఖ్యానించారు. ఆ కుటుంబానికి మతతత్వం, కులాభిమానం ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే ఎన్ని ప్రతికూలతలు ఉన్నప్పటికీ ఒక్కకుల ప్రాబల్యం కారణంగా దేవెగౌడ కుటుంబం దశాబ్దాల తరబడి అధికారాన్ని అనుభవిస్తోంది. వారికి పెద్ద ఎత్తున ఆస్తులు, భూములు ఉన్నాయని, వారు చాలా శక్తివంతులన్న విషయం స్థానికులకు తెలుసునని, అందుకే ఆ కుటుంబానికి భయప డుతుంటారని ధర్మేష్ చెప్పారు. అయితే గత రెండేండ్లలో ఆ భయం కొంతవరకూ తగ్గిందని అన్నారు.

దిగువ స్థాయి ఉద్యోగినులే లక్ష్యంగా

ప్రభుత్వంలో కింది స్థాయిలో పనిచేస్తున్న మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. ప్రజ్వల్ రేవణ్ణ జిల్లా పరిషత్, తాలూకా, గ్రామ పంచాయతీ స్థాయిల్లో పనిచేసే దిగువ శ్రేణి మహిళా ఉద్యోగినులనే లక్ష్యంగా చేసుకొని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఉద్యోగాలు, బదిలీలు, తమ భర్తల కోసం పనుల కోసం తనను కలిసే మహిళలను ప్రజ్వల్ వేధించేవాడు. ఉన్నతోద్యోగాలు చేసే మహిళల జోలికి మాత్రం రాజకీయ నాయకులు అంత సులభంగా వెళ్లరు.

– విమలరెడ్డి, హైదరాబాద్,నాగోల్

ఆశాలకు అన్యాయం చెయ్యొద్దు

ఇన్నేళ్లుగా పనిచేసిన తర్వాత మళ్లీ కొత్తగా పరీక్షలు నిర్వహిస్తామనడం సరికాదు

వారికి నష్టం కలిగించే నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆశాకార్యకర్తల భారీ నిరసన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఆశా వర్కర్లకు నష్టం కలిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ధర్నా చేశారు ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నష్టం కలిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయించిన అనేక శిక్షణలు పొందారని రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బీపీ షుగర్ థైరాయిడ్ అన్ని రకాల జబ్బులు గుర్తిస్తున్నారని, ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని, తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారని వీటితోపాటు గర్భిణీ బాలింతలు చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు.ఆశా వర్కర్లకు మళ్ళీ కొత్తగా పరీక్షలు నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని చేసిందని ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 2002 జూన్ 5న జరిగిన ఆశాల కాన్ఫిడెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశాల పరీక్షలు రద్దు చేస్తున్నామని ప్రకటించారు అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదని ఆశాల జ్ఞాపకశక్తిని కొత్తగా నేర్పించుకుంటే ఒక్క సర్టిఫికెట్ కు 5000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం సర్కులర్లో తెలియజేసిందని ఆశా వర్కర్లకు అందరికీ 5000 రూపాయలు వర్తింపజేయాలనే ఆశలు అనేక సంవత్సరాల నుండి కనిస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని తదితర సౌకర్యాలు కల్పించాలని ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోకుండా కొత్తగా పరీక్ష రాసి ఉత్తీర్ణులు అయితే 5000 రూపాయలు చెల్లిస్తామనడం అన్యాయమన్నారు. పరీక్ష రాసిన వారికి అందులో ఎలాంటి ఉపయోగాలు లేవని పైగా పరీక్ష రాసి పెయిల్ అయినవారిని పరీక్ష రాయడం పరిస్థితిలో ఉన్న ఆశాలను తరువాత ప్రభుత్వం ఏమైనా చేసే అవకాశం ఉందన్నారు.పరీక్ష పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, అసెంబ్లీ ఎన్నికల ముందు ఆశాల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆ తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లకు ప్రతినెల రెండవ తేదీన పారితోషకాలు చెల్లించాలని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ యాభై లక్షలు చెల్లించాలన్నారు.ఆశాలకు పని భారం తగ్గించాలని, జాబ్ ఇవ్వాలని, తదితర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్థానిక సమస్యలు నా పరిధిలో ఉన్న ఈ సమస్య పరిష్కరిస్తానని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సమస్యలు ప్రభుత్వానికి పంపిస్తానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే రాజనర్సు ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు ఇంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశ్రీ, పల్లవి, విజయ, పద్మ, లావణ్య, ప్రమీల, చంద్రిక, లత, అనిత, కృష్ణవేణి, శోభ, మంజుల, స్వరూప, పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

కామారెడ్డి(జనంసాక్షి):కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానీపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రామ ఎంపీటీసీ రాజానర్సు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు అధిక సంఖ్యలో చేరాలని తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో పిల్లలకు ఉచిత పుస్తకాలు మరియు మధ్యాహ్న భోజనం తో పాటు పిల్లలకు దుస్తులు మరియు నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రజలు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ ఉపాధ్యాయులు బషీర్ లిగ్గారెడ్డి, సుధాకర్, లక్ష్మి, రాజన్, అరుణ, విజయ్, పిల్లలు పాల్గొన్నారు.

టోల్ చార్జీల పెంపు సరికాదు

బిబీపేట్ (జనంసాక్షి):కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ ఛార్జీలు మూడు నుంచి ఐదు శాతం పెంచడం శోచనీయమని మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేసిన కేంద్రం ఎన్నికలు ముగియడంతో ఈ నెల 3 నుంచి టోల్ చార్జీలను పెంచుతూ ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఎన్నికల వరకు వేచి ఉండి చివరి దశ ఎన్నికలు పూర్తయిన వెంటనే వినియోగదారు రుసుము రేట్ల సవరణ అమలులోకి తీసుకురావడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు టోల్ ఛార్జీల పెంపుతో రవాణా రంగంపై , ముఖ్యంగా రైతుల పై పెను ప్రభావం పడుతుందన్నారు ఇప్పటికే సామాన్య ప్రజలపై భారం పడుతోందని మళ్ళీ టోల్ గేట్ చార్జీలు పెంచడంతో మరింత భారం పడి రవాణా చేసే నిత్యావసర వస్తువులు, ప్రతి వస్తువు చార్జీలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు కావున కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పెంచిన టోల్గేట్ చార్జీలను సత్వరమే ఉపసంహరించుకోవాలన్నారు

మంథని మండల విద్యాధికారిని మార్చాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్

మంథని(జనంసాక్షి) : ప్రజాసంఘాల నాయకులుగా మంథని ఎంఈఓ ని కలవడానికి గురువారం ఆఫీస్ టైమింగ్స్ లో కార్యాలయానికి వెళ్లగా విధి నిర్వహణ సమయంలో కార్యాలయానికి గేటుకు తాళం వేసి ఉందని బూడిద గణేష్ ఆరోపించారు. మంథని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ తో పాటు ఆఫీస్ సిబ్బంది విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్న ఎంఈఓ కార్యాలయం ఆవరణంలో చెత్తాచెదారం గాజు పెంకలు ప్లాస్టిక్ వ్యర్థాలతో పేరుకుపోయి డంపింగ్ యార్డ్ ను తలపిస్తుందని ఆఫీసు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు ఎంఈఓ గారు విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం లేదని విచ్చలవిడిగా ప్రపోజల్స్ పంపుతూ ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు కార్యాలయానికి సరిగా రారని విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని అన్నారు ప్రజా సంఘాల నాయకులు ఎవరు ఫోన్ చేసినా స్పందించరని ఆఫీస్ సిబ్బందికి జవాబుతనం లేదని మంథనిలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు అన్ని వ్యవస్థల కు విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలి కానీ మంథనిలో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఉన్నతాధికారులు స్పందించి మంథని ఎంఈఓ వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట నాయకులు రవి ఉన్నారు.

రికార్డులు పరిశీలించిన ఆర్డీఓ

రామగిరి,(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయం లో రికార్డులను గురువారం మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ పరిశీలించారు. ధరణి ఫోర్టర్ లో ఎన్ని సమస్యలు పెండింగ్ ఉన్నాయి.. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రామగిరి తహసీల్దార్ బోర్కారి రామచంద్రరావు, సీనియర్ సహాయకులు పోనగంటి సంపత్, ఆర్.ఐలు రాజబాబు, నిహారిక, జూనియర్ సహాయకులు ఏ.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులను సత్కరించిన అల్జపూర్ శ్రీనివాస్

ఆర్మూర్ (జనంసాక్షి):బీజేపీ రాష్ట్ర నాయకులు అల్జపూర్ శ్రీనివాస్ ఢిల్లీ వెళ్లి తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా నియమితులైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువతో ఘనంగా సత్కరించారు.

అత్యుత్తమ విద్యా బోధన

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు
- అమ్మ ఆదర్శ పాఠశాల పనులతో కొత్త రూపు
- విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి.
- అభివృద్ధి పనులను 100% పూర్తి చేయండి ..
- నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వండి.
- యూనిఫామ్స్ పంపిణీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి.

కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) :ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని తెలిపారు. గురువారం కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్ల నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులను పరిశీలించి అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. విద్యార్థుల తోనూ మాట్లాడుతూ... విద్యా బోధన ఎలా ఉంది, మధ్యాహ్న భోజ నం బాగుంటుందా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, అదేవిధంగా 100% పూర్తి చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపడితే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. జూలైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో మంచి ఫలితాలు సాధించాలని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల వివరాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్, హెచ్ఎం ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఎంఈఓ మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

'నీట్' అవకతవకలపై

విచారణ జరిపించాలి

ఎన్ఎస్‌యూఐ ఐ ఆధ్వర్యంలో ధర్నాలు,రాస్తారోకోలు.

జమ్మికుంట (జనంసాక్షి):నీట్ అవకతవకలను సవరించాలని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫర్వేజ్ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట ఆర్ ఓ బి బ్రిడ్జి వద్ద రాస్తా రోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజద్ మొహమ్మద్ మాట్లాడుతూ నీట్ అనే పరీక్షను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఇది ఎంబీబీఎస్ చదవడం కోరకై ఎంట్రెన్స్ పరీక్షగా నీటిను నిర్వహించారని అందులో ఎన్ టి ఏ అనే సంస్థ నేడు ఈ పరీక్షల ఫలితాల విడుదలలో అవకతవకలకు పాల్పడ్డారని ఈనెల 14వ తేదీన విడుదల కావలసిన పరీక్ష ఫలితాలను 10 రోజుల ముందుగానే విడుదల చేయడానికి ఇది ముమ్మాటికి ఒక పెద్ద స్కామ్ అని తేటతెల్లమైందని అన్నారు.దీనిపై దేశవ్యాప్తంగా ఎన్ ఎస్ యు ఐ అలాగే యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కట్టుగా భారీ స్థాయిలో పోరాటాలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల జీవితాలతొ ఆడుకుంటుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎంబిబిఎస్ సీటు కొరకు బ్యాంకులలో లోన్లు తీసుకొని వారి బంగారాన్ని సైతం కుదపెట్టి వాళ్ళ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేయాలనే ఉద్దేశంతో వారు రెండు సంవత్సరాలు అప్పులు చేసి నీటి కోచింగ్ కు పంపిన కూడా నేడు ఈ ప్రభుత్వం వారిపై కనీస కనికరం కూడా చూపించడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో చాంద్ పాషా , ఫయాజ్ , అనిల్, సురేష్ వేణు , శశి, సాయి, పాల్గొన్నారు.

పరామర్శ

ఆర్మూర్(జనంసాక్షి):దేగం గ్రామానికి చెందిన టిడిపి నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు యాదగౌడ్ అమ్మ ఇటీవలే మృతిచెందారు.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వినయ్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో దేగం గ్రామ నాయకులు ముత్యం రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఆలూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కెర విజయ్, మచ్చర్ల భోజ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సాయి బాబా గౌడ్, ఉదయ్, అజ్జు,ఫాయామ్,చిక్కుజిమ్మా రవి,వాసు, వై ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
14 జూన్ 2024
తెలంగాణ

కబ్జాల్లోని స్థలాలన్నీ పేదలకు పంచుతాం

- అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తాం..
- మీ ఇంటి పెద్ద కొడుకుగా సమస్యలు తీరుస్తా..
- ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి..

ఖమ్మం రూరల్, జూన్ 13 (జనంసాక్షి) : కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి..వాటిని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని గురువారం పెద్దతండా, చిన్నతండా, వరంగల్ క్రాస్ రోడ్, జలగం నగర్ లలో నిర్వహించిన ప్రజల చేంతకే మీ శీనన్న కార్యక్రమాలకు హాజరయ్యారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇంటి స్థలం సమస్య ఎవరికీ రానీయకుండా చూస్తామని అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి తానే కాబట్టి కొద్ది రోజుల్లోనే పాలేరు నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా రాబోయే మూడేళ్లలో అర్హులందరికీ మంజూరు చేస్తామని అభయమిచ్చారు.

మీ ఇంటి పెద్ద కొడుకుగా సమస్యలు తీరుస్తా..

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పేదోడి కష్టం తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని.. ప్రజల ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనం గోడు విన్నానని, ఆ సమస్యలకు నేరుగా పరిష్కారం చూపాలనే ప్రజల చెంతకు వెళుతున్నానని అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా ప్రభుత్వ ఫలాలు అందించే బాధ్యత చూస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ లబ్ధి కలిగేలా పాలన సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాసరెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు దండి సురేష్, ఖమ్మం రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట రెడ్డి, మద్ది మల్లా రెడ్డి,వెంపటి రవి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్న.. అధికారుల తీరు మారట్లే

- నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి శాఖ
- పోంచి ఉన్న ప్రమాదం
- మొద్దల చెరువుకి అనుకొని ప్రధాన రహదారి
- కనిపించని ప్రమాద హెచ్చరిక బోర్డు
- సైడ్ వాల్ నిర్మించాలని వేడుకోలు
- సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో చూడాలి.?

ఆళ్లపల్లి జూన్ 13 (జనం సాక్షి): ప్రాణాలు పోతున్న ఆర్ అండ్ బిశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. పట్టించుకున్న నాధులే కరువయ్యారు, మండల కేంద్రంలోని మొద్దుల చెరువు దగ్గర ప్రమాదం పొంచి ఉంది. ఆళ్లపల్లికి, పలు గ్రామాలకు ప్రధాన రహదారి కావడంతో చెరువుకి అనుకొని ప్రధాన రహదారి ఉండడంతో గతంలో కారు అందులో పడి ప్రాణాలు సైతం కోల్పోయారు. అదేవిధంగా మూలమలుపు ఉండడంతో ద్విచక్ర వాహనాలు ,భారీ వాహనాలు ప్రమాదాలకు జరిగి ప్రాణాలు సైతం కోల్పోయారు. మూలమలుపు ఉండడంతో రోడ్డుకి ఇరువైపులా గోతులు ఉండడంతో వాహనాలు పడే అవకాశం ఉందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. వర్షాకాలం సమయంలో చెరువు నిండుకుండలా మారితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. మూలమలుపు వద్ద పెట్రోల్ బంక్ , రైస్ మిల్లు ఉండడంవల్ల నిత్యం వందలాది వాహనాలు ప్రధాన రహదారి వెంట ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఆర్ అండ్ బి శాఖ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొద్దుల చెరువు వద్ద సైడ్ వాల్ నిర్మించి ప్రమాదాలు అరికట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పది రోజుల్లో మళ్లీ వస్తా..!

పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు...!!

నాణ్యత లోపించినా ఊరుకునేది లేదు

అధికారులతో మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, జూన్ 13 (జనంసాక్షి) : ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యం అయింది.... ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.... ఇందుకోసం ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడండి.... పది రోజుల్లో మళ్లీ వస్తా.... పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు.... నాణ్యత లోపించినా ఊరుకునేది లేదంటూ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో పేర్కొన్నారు. దానవాయిగూడెంలో మున్నేరు ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో గణేష్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.... యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని సూచించారు. గోళ్లపాడు సైడ్ డ్రైన్ల మాదిరిగా మున్నేరు సైడ్ డ్రైన్ లను నిర్మించాలని ఆదేశించారు. స్టార్టింగ్ పాయింట్ ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రామ్మూర్తి నాయక్, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే ఎటువంటి అధికారి, ఉద్యోగైనా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు హెచ్చరించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి అధికారులతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఏ ప్రభుత్వ శాఖకు చెందిన వారైనా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎవరికీ ఎటువంటి మినహాయింపులు లేవన్నారు.కలెక్టరేట్ లోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను, సమయ పాలనను పాటిస్తూ పని చేయాలన్నారు.విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని తెలిపారు.సక్రమంగా పని చేసే వారిని ప్రోత్సహిస్తామని, విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు చేపడతామన్నారు. కలెక్టరేట్ లో ఓ కార్యాలయంలో ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి విధులకు హాజరు కావడం లేదని జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడి కాగా, ఆ శాఖకు చెందిన జిల్లా అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఏ అధికారిని ఉపేక్షించేది లేదని, ఇక నుండి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, అన్ని శాఖల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అన్నారు.అధికారులు పనితీరు మార్చుకొని విధులను బాధ్యతయుతంగా నిర్వహించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల జూన్ 13 (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి నాయకులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేస్తామని అందుకు ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నేడు ఉన్నత విద్యావంతులుగా ఎదిగారని తెలిపారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ,మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఎమ్మార్వో కృష్ణ, ఎండిఓ జయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్, ఎంఈఓ కూకుట్ల నరసింహ,స్థానిక కౌన్సిలర్ లింగస్వామి,జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీవమ్మ,జి మాధవి, వై. రాధిక,పి.కవిత, రవీందర్, ఎన్ సైదులు,జి శైలజ, పి వనజ,వనజ,తెలంగాణ పిఆర్టియు అసోసియేట్ సభ్యులు బిక్షపతి, భవిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత స్థానిక కౌన్సిలర్ లింగస్వామి పలువురు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సారపాకలో కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థల పరిశీలన..

బూర్గంపహాడ్ జూన్ 13 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలో ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సారపాక విద్యుత్ అధికారి ఏఈ ఉపేందర్ తో కలిసి కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఎండలకు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం, మరమ్మతుకు గురి కావడం తరచుగా జరుగుతుందని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కేటాయించడంలో విద్యుత్ అధికారులకు ఆటంకం కలిగించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలని పట్టి పీడిస్తున్న వడ్డీ జలగలు..

- అధిక వడ్డీలకి అప్పులు ఇచ్చి తర్వాత వేధింపులు
- మోయలేని భారంతో తల్లడిల్లుతున్న సామాన్యులు
- వారాల పేరుతో బీసీలను నడుపుతూ గ్రామాల్లో చెలరేగుతున్న వడ్డీ వ్యాపారులు

నిడమనూర్ జూన్ 13 జనంసాక్షి మండలంలోని గ్రామాల్లో అక్రమ వడ్డీ వ్యాపారానికి పట్టపగ్గాలు లేకుండా పోతుంది సామాన్యుల జనం, రోజువారి కూలీలు ,కార్మికులు యువకుల చుట్టే ఈ దండ సాగుతుంది రూ 10 నుండి రూ 20ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చి చక్ర వడ్డీ వసూలు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి . ప్రజల అవసరాలను ఆసరగా చేసుకొని వారం వారం కట్టే విధంగా బీసీల రూపంగా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి అనేక విధాలుగా ఇబ్బందుల గురిచేస్తున్నారు.

పెట్టుబడి లేకుండా వ్యాపారం..

ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు పైసలు ఉంటే చాలు వ్యాపారాన్ని మొదలు పెట్టేస్తున్నారు ఎక్కువగా ఈ వ్యాపారం గ్రామాల్లోని సామాన్య ప్రజలను టార్గెట్ గా చేసుకొని బయట ప్రాంతాల నుంచి వచ్చి వారం వారం బీసీల పేరుతో వ్యాపారాలు గుట్టుగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యాపారం ఉదయము కొందరు సాయంత్రం వేళలో రోజువారి వసూలు చేస్తు గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నారు. 10 వేలు అప్పు తీసుకుంటే ముందే వేయి రూపాయలు తగ్గించి 9 వేలు అని ఇస్తున్నారు. మూడు నెలల్లో 12వేలు వడ్డీతో అప్పు సొమ్మును చెల్లించేలా షరతులు విధిస్తున్నారు. గడువులోగు అప్పు తీర్చకుంటే తీసుకున్న అసలుతో పాటు అపరాధం పేరిట అదనంగా సొమ్ములు వసూలు చేస్తున్నారు.

ముక్కు పిండి మరీ వసూలు..

సామాన్య ప్రజలు రోజువారి కూలీ యువత ,కిరాణం దుకాణాలు, చిన్న వ్యాపారులను లక్ష్యంగా వడ్డీ వ్యాపారులు అప్పులుగా ఇస్తూ దంద కొనసాగిస్తున్నారు. అయితే కొన్నిసార్లు అప్పు వసూలు చేసే సమయంలో వాదోపవాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.సొమ్ము కట్టలేని వ్యాపారులు ఒకచోట నుంచి మరొక చోటుకు మాకం మారుస్తున్న ఘటనలు అనేకంగా ఉన్నాయి. కొంతమంది ఎళ్ళి ఎల్లక వడ్డీలు చెల్లించలేమని ఎంత వేడుకున్న వినిపించుకోకుండా వాళ్ళ గౌరవం, ఆత్మాభిమానం భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారు. ఏది ఏమైనా తమ డబ్బులు వసూలు చేసుకునేందుకు ఎంతటి ఒత్తిడినైనా తీసుకువచ్చి ముక్కు పిండి మరి వసుళ్ళకు ఎగబడుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో కోట్ల వడ్డీ వ్యాపారం జరుగుతున్న ఎవరి పట్టింపు లేకపోవడంతో వడ్డీ వ్యాపారం ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఈ వ్యాపారాన్ని కట్టడి చేసి పేద ప్రజల ఆర్థిక దోపిడి నుంచి కాపాడలని కొందరు ప్రజలు వేడుకుంటున్నారు. దీని ద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో అధిక ఆదాయం సమకూరే అవకాశం ఉందనీ పలువురు కోరుతున్నారు.

ఉత్తమ సర్వీస్ సోసైటీ జాతీయ అవార్డు అందుకున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి రుణాదేవి

దేవరకొండ జూన్ 13 జనంసాక్షి : దేవరకొండ పట్టణానికి చెందిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి రుణాదేవి గత 20సంవత్సరాలుగా వృత్తి నిత్య అసాధారణ మైన సామాజిక సేవకు గుర్తింపుగా బహుజన సాహిత్య అకాడమీ వారు ఉత్తమ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుతో సత్కరించారు. జూన్ 10వ తేదీ మహారాష్ట్రలోని పూణేలో జరిగిన నాలుగవ సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ ద్వారా ఈ అవార్డు పొందారని తెలిపారు. జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ జాతీయ అవార్డు పొందడం సంతోషంగా ఉందని, ఈ అవార్డు పొందడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఇంతటి గొప్ప అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు సెలక్షన్ కమిటీ మెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు మరియు బహుజన అకాడమీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్లో మహారాష్ట్ర మధ్యప్రదేశ్, గుజరాత్,రాజస్థాన్,గోవాల రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలికేట్స్ హాజరయ్యారని తెలిపారు. ఈ అవార్డుతో నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని,ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేస్తానని అన్నారు.

కోరలు చాస్తున్న కాలుష్యం..

- నియంత్రణ చేపట్టని యాజమాన్యాలు..
- దత్తత గ్రామాలుగా గుర్తించాలి..
- బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకట్..

బూర్గంపహాడ్ జూన్ 13 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లోని పినపాక పట్టినగర్ ఉప్పుసాక, సోంపల్లి, బూర్గంపహాడ్ గ్రామాలను కాలుష్యం కోరలు చాస్తున్నాయని, కాలుష్య ప్రభావిత, దత్తత గ్రామాలుగా గుర్తించాలని బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకట్ ఒక ప్రకటనలో ఉన్నారు. స్థానిక పాల్వంచ మండలంలోని కేటీపీఎస్ కర్మాగారం నుండి జల, వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో వెలువడుతుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురౌడంతో పాటు, బూడిద కలిసిన కాలుష్య నీరు త్రాగి పశువులు అనారోగ్య బారిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు వ్యవసాయ అవసరాలకు ఆ బూడిద నీళ్లను వాడటంతో సరైన పంట దిగుబడి రాక నష్టపోతున్నారని, దీనికి కారణమైన కేటీపీఎస్ నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు యాజమాన్యాలు ఏమాత్రం చేపట్టడం లేదని, కనీసం తాత్కాలిక చర్యలు కూడా చేపట్టడం లేదని బాధిత గ్రామాల ప్రజలు బహటంగానే విమర్శిస్తున్నారు. కేటీపీఎస్ కర్మాగారం జల, వాయు కాలుష్యాన్ని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకట్ పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇప్పటికైనా స్పందించి కేటీపీఎస్ నుండి వెలువడే బూడిద, వాయు కాలుష్యాన్ని తగ్గించి, కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని విధాలుగా తగిన న్యాయం చేయాలన్నారు. కాలుష్యం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని మండలంలోని పినపాక పట్టినగర్, ఉప్పుసాక, సోంపల్లి, మండల కేంద్రమైన బూర్గంపహాడ్ గ్రామాలను కేటీపీఎస్ పొల్యూషన్ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి, దత్తత గ్రామాలుగా గుర్తించాలని బానోతు వెంకట్ డిమాండ్ చేశారు.

పంచ్ ఈవీకి బీఎన్‌క్యాప్‌లో 5 స్టార్ రేటింగ్

దిల్లీ: భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (భారత్-ఎన్‌క్యాప్) రేటింగ్‌లో టాటా మోటార్స్ పంచ్ ఈవీ 5 స్టార్ రేటింగ్ దక్కించుకుంది. టాటా మోటార్స్‌కు చెందిన కార్లలో టాటా సఫారీ, టాటా హారియర్, టాటా పంచ్ ఈవీ తర్వాత ఎన్‌క్యాప్‌లో చోటు దక్కించుకున్న నాలుగో వాహనం ఇదే. ఎన్‌క్యాప్ ప్రోగ్రామ్ కింద పెద్దవాళ్లు, పిల్లల భద్రతకు సంబంధించి 5 స్టార్ రేటింగ్ పొందిన వాహనాల్లో మరో ఎస్‌యూవీ చేరడంపై కంపెనీ సంతోషం వ్యక్తంచేసింది. టాటా నెక్సాన్ ఈవీ పెద్దవాళ్ల భద్రతకు సంబంధించిన అంశాల్లో 32కి 29.86 పాయింట్లు, పిల్లల భద్రతలో 49కి 44.54 పాయింట్లు సాధించింది. ఇందులో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, హిల్ హోల్డ్ కంట్రోల్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి. నెక్సాన్ ఈవీ ధర రూ.14.49- రూ.19.49 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది.

భారత్‌లో తయారయ్యే వాటితోపాటు, విదేశాల్లో తయారై, భారత మార్కెట్లో విడుదలయ్యే కార్లను క్రాష్ టెస్ట్ చేసి, వాటి సేఫ్టీ ఫీచర్ల ఆధారంగా స్టార్ రేటింగ్ ఇచ్చేందుకు భారత్ ఎన్‌క్యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. తప్పనిసరి నియంత్రణ నిబంధనలతో పాటు అధునాతన రహదారి భద్రత, వాహన భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఇది నడుచుకుంటుంది. భారత్ ఎన్‌క్యాప్ రేటింగ్‌లో టాటా మోటార్స్ మరో వాహనం వచ్చి చేరడంపై రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హర్షం వ్యక్తంచేశారు. 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో ఎక్కువగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగే అవకాశం ఉండటంతో.. సురక్షితమైన వాహనాల్ని ఎంచుకొనేందుకు భారత్- ఎన్‌క్యాప్ రేటింగ్ సాయపడుతుందన్నారు.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 5.02	₹ 5.22

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

₹65,850 (22 క్యారెట్లు)	₹71,840 (24 క్యారెట్లు)

చెన్నై

₹66,450 (22 క్యారెట్లు)	₹72,490 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 95,000

లాభాల్లో ముగిసిన సూచీలు.. సరికొత్త రికార్డులు తాకి వెనక్కి

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలుమరోసారి సరికొత్త రికార్డులను నెలకొల్పాయి. భారత్‌తోపాటు అమెరికాలోనూ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లతో మన మార్కెట్లూ లాభాల్లో ప్రారంభమయ్యాయి.

ఇంట్రాడేలో సెన్సెక్స్ 77,145.46 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను అందుకుంది. నిఫ్టీ సైతం 23,481.05 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాలను టచ్ చేసింది. తర్వాత లాభాల స్వీకరణతో లాభాలు పరిమితమయ్యాయి.

సెన్సెక్స్ ఈ ఉదయం ఆరంభంలోనే 77,102.05 పాయింట్ల ఎగువన ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. చివరికి 204 పాయింట్ల లాభంతో 76,810.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.95 పాయింట్ల లాభంతో 23,398.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.55గా ఉంది. సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్‌అండ్‌టీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

వాటర్ ప్రూఫ్‌తో ఒప్పో ఎఫ్27 ప్రో..

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ ఒప్పో.. ఎఫ్ 27 ప్రో పేరిట కొత్త 5జీ ఫోన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.ఐపీ 69, ఐపీ 68, ఐపీ 66 సర్టిఫికేషన్స్‌తో ఈ ఫోన్ వస్తోంది. అంటే నీరు, ధూళి వంటి వాటినుంచి రక్షణ ఉంటుంది. దేశీయ తొలి వాటర్ ప్రూఫ్ ఫోన్ ఇదేనని కంపెనీ పేర్కొంటోంది. లెదర్ ఫినిష్, కర్వ్‌డ్ డిస్‌ప్లే ఈ ఫోన్‌కు ప్రధాన ఆకర్షణలు.ఒప్పో ఎఫ్ 27 ప్రో రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+128జీబీ వేరయంట్ ధర రూ.27,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.29,999గా పేర్కొంది. ప్రీ ఆర్డర్స్ ప్రారంభం అయ్యాయి. జూన్ 20 నుంచి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, ఒప్పో ఆన్‌లైన్ స్టోర్లలో లభిస్తుంది. డస్క్ పింక్, మిడ్‌నైట్ నావీ రంగుల్లో ఈ ఫోన్‌ను విక్రయించనున్నారు.స్పెసిఫికేషన్ల విషయానికొస్తే.. ఒప్పో ఎఫ్ 27 ప్రో 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ+ 3డీ కర్వ్‌డ్ ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో వస్తోంది. 120%ఎఓ% రిఫ్రెష్ రేటుతో 950 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగిఉంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 ప్రొటెక్షన్‌తో వస్తోంది. డైమెనిసిటీ 7050 ప్రాసెసర్ అమర్చారు. ఆండ్రాయిడ్ 14 ఆధారిత కలర్ ఓఎస్‌తో వస్తోంది. వెనకవైపు 64 ఎంపీ ప్రధాన కెమెరా, 2 ఎంపీ సెకండరీ సెన్సర్ ఇచ్చారు. ముందువైపు 8 ఎంపీ కెమెరా ఇచ్చారు. 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 67W సూపర్ వూక్ ఛార్జింగ్ సదుపాయం ఉంది.

ఆధార్ ఉచిత అప్‌డేట్.. గడువు మరోసారి పొడిగింపు

ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు రేపటితో ముగియనుంది.
దీంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన గడువును మరో మూడు నెలలు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. 2024 జూన్ 14తో గడువు ముగియనుండగా.. సెప్టెంబర్ 14 వరకు పెంచింది. దీంతో ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసుకోవాలనుకొనేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోండి.

యూఐడీఏఐ నిబంధనల ప్రకారం.. ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టినతేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

ఆన్‌లైన్‌లో సులువుగా ఇలా..

ఆన్‌లైన్‌లో ఆధార్ ఉచిత అప్‌డేట్ చేయాలంటే ముందుగా యూఐడీఏఐ వెబ్‌సైట్‌లో ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ కావాలి.

రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీతో లాగిన్ అయిన వెంటనే అప్పటికే ఉన్న మీ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అందులోని వివరాలన్నీ సరైనవో కాదో చెక్ చేసుకోండి. ఒకవేళ వీటిలో సవరణ ఉంటే చేసేయాలి. లేదా ఉన్న వివరాలను వెరిఫై చేసుకొని నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి.

తర్వాత కనిపించే డ్రాప్‌డౌన్ లిస్ట్ సాయంతో డాక్యుమెంట్లను ఎంచుకోవాలి.

ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్ చేసి సబ్మిట్‌పై క్లిక్ చేయాలి.

14 అంకెల 'అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్' వస్తుంది. దీని ద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడి వరకు వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు.

ట్రాయ్ కొత్త సిఫార్సులు.. ఫోన్ నంబర్‌కూ ఇక ఛార్జీ..?

సిమ్ కార్డు పొందాలంటే కొన్నేళ్ల క్రితం కష్టంతో పాటు కొంత మొత్తం రుసుము చెల్లించాల్సి ఉండేది. తర్వాతి కాలంలో టెలికాం కంపెనీల మధ్య పోటీ కారణంగా ఉచితంగా సిమ్‌కార్డులు జారీ మొదలైంది.

దీంతో చాలా మంది ఇబ్బడిముబ్బడిగా సిమ్ కార్డులు తీసుకునేవారు. అందులోని ప్రయోజనాలు వినియోగించుకుని పక్కన పడేసేవారు. ఫోన్ నంబర్ల జారీపై గరిష్ఠ పరిమితి వచ్చాక ఈ తరహా దుర్వినియోగం తగ్గింది. ఈ క్రమంలోనే టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ కొత్త సిఫార్సులకు సిద్ధమైంది. ఫోన్ నంబర్‌కు, ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఛార్జీలు వసూలు చేయాలనుకుంటోంది. అదే జరిగితే మొబైల్ ఆపరేటర్ల నుంచి తొలుత ఈ ఛార్జీలు వసూలు చేస్తే.. ఆయా కంపెనీలు యూజర్ల నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసుకునే అవకాశం ఉంటుంది.

సహజ వనరుల్లానే ఫోన్ నంబర్ కూడా చాలా విలువైనది ట్రాయ్ భావిస్తుండడమే దీనికి కారణం. ఫోన్ నంబర్లేమీ అపరిమితం కాదు కాబట్టి, దుర్వినియోగానికి చెక్ పెట్టాలని భావిస్తోందని ఓ ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది. మార్కెట్లో అందుబాటులో ఉన్న చాలా మటుకు మొబైల్ ఫోన్లు డ్యూయల్ సిమ్ కార్డు ఆప్షన్‌తో వస్తున్నాయి. కొందరు రెండో సిమ్ కార్డు వాడుతున్నప్పటికీ.. ఎప్పుడోగానీ వాటికి రీఛార్జి చేయడం లేదు. అయితే, కస్టమర్ బేస్ తగ్గిపోతుందన్న భయంతో ఆయా కంపెనీలు కూడా అలాంటి నంబర్ల జోలికి పోవడం లేదు. వాటిని తొలగించడంలో జాప్యం చేస్తున్నాయి. దీంతో తక్కువ వినియోగం కలిగిన నంబర్ల విషయంలో ఆయా టెలికాం కంపెనీలకు పెనాల్టీ సైతం విధించాలని ట్రాయ్ భావిస్తోంది.

సాధారణంగా స్పెక్ట్రమ్ తరహాలోనే నంబరింగ్ స్పేస్‌ను కూడా ప్రభుత్వమే ఆయా కంపెనీలకు కేటాయిస్తుంది. గతేడాది డిసెంబర్‌లో ఆమోదం పొందిన టెలికాం చట్టంలోనూ నంబర్‌కు ఛార్జీ వసూలు చేయాలన్న నిబంధన ఉంది. అంతేకాదు వివిధ దేశాల్లోనూ నంబర్లకు ఛార్జీలు వసూలు చేస్తున్న విషయాన్ని సైతం ట్రాయ్ ప్రస్తావిస్తోంది. ఆస్ట్రేలియా, సింగపూర్, బెల్జియం, ఫిన్లాండ్, యూకే, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో నంబర్లకు ఛార్జీలు వసూలు చేస్తున్నారని పేర్కొంది. అయితే, ఒక్కో నంబర్‌కు ఒకసారి మాత్రమే వసూలు చేయాలా..? లేదా నంబరింగ్ సిరీస్‌కు ఏటా కొంత మొత్తం వసూలు చేయాలా? అనే దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ట్రాయ్ వర్గాలు చెబుతున్నాయి. దీనికి సంబంధించిన సిఫార్సులను ట్రాయ్ త్వరలో ప్రభుత్వానికి అందించే అవకాశం ఉంది.

వర్చువల్ క్రెడిట్ కార్డ్ గురించి ఈ విషయాలు తెలుసా?

రోజురోజుకూ డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయి. దీంతో యూపీఐ లైట్, ట్యాప్ అండ్ పే వంటి కొత్త తరహా పేమెంట్ పద్ధతులు పుట్టుకొచ్చాయి.
వీటి ద్వారా పిన్ లేకుండానే లావాదేవీలు జరపొచ్చన్నమాట. అంతేకాదు భౌతికంగా మన వద్ద క్రెడిట్ కార్డు లేకుండా చెల్లింపులు జరిపే మరో సదుపాయమూ ఉంది. అదే వర్చువల్ క్రెడిట్ కార్డ్ . ఇంతకీ ఏంటీ కార్డ్? దీంతో ప్రయోజనమేంటి?
క్రెడిట్ కార్డుకు డిజిటల్ వెర్షనే ఈ వర్చువల్ క్రెడిట్ కార్డ్. సాధారణంగా క్రెడిట్ కార్డులు భౌతికంగా జారీ చేస్తారు. లావాదేవీలు జరపాలంటే కార్డును వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ వర్చువల్ క్రెడిట్ కార్డ్‌తో ఆ సమస్య ఉండదు. మీరు కావాలనుకున్నప్పుడు ఆన్‌లైన్‌లో దీన్ని వినియోగించవొచ్చు. పేమెంట్ చేసే సమయంలో క్రెడిట్ కార్డ్ నంబర్‌కు బదులుగా వర్చువల్ కార్డ్ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆన్‌లైన్ లావాదేవీల కోసం దీన్ని రూపొందించారు. ఎవరైతే తమ కార్డు వివరాలు బహిర్గతం కాకూడదని అనుకుంటారో వారికి ఈ వర్చువల్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరం.
ఈ కార్డ్ పొందాలంటే సదరు బ్యాంకులో క్రెడిట్ కార్డ్ లేదా ఖాతాను కలిగి ఉండాలి. అనేక బ్యాంకులు ఈ తరహా కార్డ్‌ను ఎంపిక చేసుకొనే సదుపాయం అందిస్తున్నాయి. బ్యాంకుల వారీగా ఈ నియమాలు భిన్నంగా ఉంటాయి. బ్యాంక్ ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా వర్చువల్ క్రెడిట్ కార్డ్‌ను జనరేట్ చేసుకోవచ్చు. సాధారణ కార్డ్ లానే దీనికి కూడా ప్రత్యేక కార్డ్ నంబర్, సీవీవీ, గడువు తేదీతో వస్తుంది. అయితే ఈ నంబర్లు తాత్కాలికంగా ఉపయోగపడతాయి. అంటే కార్డ్ వినియోగానికి పరిమిత వ్యవధి ఉన్నంత వరకే ఈ నంబర్

ఉపయోగపడుతుంది. సాధారణంగా ఈ కార్డు 24 గంటల నుంచి 48 గంటల వరకు మాత్రమే వినియోగించడానికి వీలువుతుంది.

ప్రయోజనాలు- ప్రతికూలతలు

అదనపు భద్రత సదుపాయంతో తీసుకొచ్చిందే ఈ వర్చువల్ క్రెడిట్ కార్డ్. ఈ కార్డ్ వివరాలు తాత్కాలికమైనవి కాబట్టి మోసం జరిగే ప్రమాదం తక్కువ. తరచూ ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారికి ఇది ప్రయోజనకరం.
కార్డ్‌ను జెనరేట్ చేసుకొనే సమయంలోనే లావాదేవీల పరిమితిని వినియోగదారులు ఎంచుకుంటారు. ఇది ఖర్చును నియంత్రించడంలో సాయపడుతుంది.
ఆన్‌లైన్ లావాదేవీల కోసం మాత్రమే తీసుకొచ్చిన సదుపాయం కాబట్టి ఆఫ్‌లైన్ చెల్లింపులకు ఉపయోగపడదు. పైగా ఈ కార్డు లావాదేవీలపై పరిమితి సమయం ఉంటుంది. కాబట్టి పదేపదే లావాదేవీలు జరపాలంటే కుదరదు. మరోసారి కార్డును జనరేట్ చేసుకోవాల్సిందే.

మంగోలియాను పీడిస్తున్న జడ్

అతి శీతల వాతావరణం కారణంగా 71 లక్షల పశువుల మృతి



హనోయ్: ప్రకృతి వైపరీత్యమైన జడ్ కారణంగా మంగోలియా సతమతమవుతోంది. తీవ్ర అనావృష్టి తరవాత అతి శీతల చలికాలం వస్తే దాన్ని మంగోలియాలో జడ్ అంటారు.అటువంటి వాతావరణ వైపరీత్యంలో పచ్చగడ్డి కూడా మొలవక పశువులు పెద్ద సంఖ్యలో చనిపోతాయి. ప్రస్తుతం మంగోలియాలో జరుగుతున్నది అదే. జడ్ వల్ల ఈ ఏడాది ఒక్క ఫిబ్రవరిలోనే 21 లక్షల పశువులు, గొర్రెలు, మేకలు చనిపోగా మే నెల కల్లా ఆ సంఖ్య 71 లక్షలకు చేరింది. వాటిలో 80 శాతాన్ని, అంటే 56 లక్షల జీవాలను పాతిపెట్టారు.
లేదంటే అంటు వ్యాధులు ప్రబలుతాయి. దేశంలో జడ్ వల్ల మున్ముందు మొత్తం కోటీ 49 లక్షల జీవాలు చనిపోవచ్చునని, ఇది మంగోలియా పశుసంపదలో 24 శాతానికి సమానమని ఉప ప్రధాని ఎస్.అమార్ సైఖాన్ చెప్పారు. మంగోలియా జనాభా 33 లక్షలైతే వారికి 6.5 కోట్ల పశువులు, యాక్‌లు, గొర్రెలు, మేకలు, గుర్రాలు ఉన్నాయి. వీటిని జాతీయ సంపదగా ఆ దేశ రాజ్యాంగం ప్రకటించింది.
మంగోలియా ఎగుమతుల్లో గనుల నుంచి తవ్వి తీసిన ఖనిజాల తరవాత మాంసం, ఇతర జంతు ఉత్పత్తులదే రెండో స్థానం. వ్యవసాయంలో 80 శాతం వాటా పశు పాలన, మేకలు, గొర్రెల పెంపకానిదే. దీనివల్ల మంగోలియా జీడీపీలో 11 శాతం లభిస్తోంది. కానీ, ఇప్పుడు జడ్ వల్ల మంగోలియా ఆర్థిక అస్థిరతకు లోనవుతోంది. ప్రధాన వృత్తి అయిన పశుపాలన దెబ్బతినడంతో ప్రజలు దేశ రాజధాని ఉలాన్ బటోర్‌కు, ఇతర పట్టణాలకు వలస పోతున్నారు. కానీ, అక్కడ వారందరికీ సరిపడా పనులు లేవు. గతంలో దశాబ్దానికి ఒకసారి వచ్చిన జడ్ ఇప్పుడు వాతావరణ మార్పుల వల్ల మరింత తరచుగా వచ్చిపడుతోంది. ప్రస్తుత జడ్ గడచిన పదేళ్లలో ఆరోది, మహా తీవ్రమైనది. జనానికి తీవ్ర ఆహార కొరత ఎదురవుతోంది. మంగోలియాను ఆదుకోవడానికి 60 లక్షల డాలర్ల విరాళాలను సేకరించాలని అంతర్జాతీయ సంస్థలు తలపెట్టినా మార్చి మధ్యనాటికి అందులో 20 శాతాన్ని కూడా సేకరించలేకపోయాయి. ఉక్రెయిన్, గాజా యుద్ధాలపై ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతం కావడమే ఇందుకు కారణం.

భారత కంపెనీల 'బ్రాండ్' బాజా.. టాప్ 100లో ఈ నాలుగింటికి చోటు

ప్రపంచంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా అమెరికా సంస్థ 'యాపిల్ వరుసగా మూడోసారి అగ్రస్థానంలో నిలిచింది. ఈ మేరకు కంపెనీల బ్రాండ్ విలువను అంచనా వేసే మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ 'కంటార్ బ్రాండ్జ్' తన వార్షిక నివేదికను విడుదల చేసింది.ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన గ్లోబల్ బ్రాండ్ల జాబితాలో భారత్ నుంచి నాలుగు కంపెనీలు చోటు దక్కించుకున్నాయి. టాప్-100లో దేశీయ టెక్ దిగ్గజం టీఎస్ఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ ఉన్నాయి.బ్రాండ్ విలువ పరంగా 44.8 బిలియన్ డాలర్లతో టీసీఎస్ ఈ జాబితాలో 46వ స్థానంలో ఉంది. గతేడాది ఈ కంపెనీ 42వ అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలవగా.. ఈసారి విలువ కాస్త తగ్గడం గమనార్హం. ఇక, 43.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో హెచ్‌డీఎఫ్‌సీ తాజా జాబితాలో 47వ ర్యాంక్ దక్కించుకుంది. 2023లో 56వ స్థానంలో ఉన్న ఈ కంపెనీ విలువ ఈ ఏడాది మెరుగైంది.ఈ జాబితాలో ఎయిర్‌టెల్ 73వ స్థానంలో (బ్రాండ్ విలువ 25.3 బిలియన్ డాలర్లు) ఉండగా.. మరో ఐటీ సంస్థ ఇన్ఫోసిస్) 74వ స్థానం (బ్రాండ్ విలువ 24.7 బిలియన్ డాలర్లు) దక్కించుకుంది. టాప్ 100 లిస్ట్‌లో ఉన్న భారత కంపెనీల మొత్తం బ్రాండ్ విలువ 130 బిలియన్ డాలర్లకు పైనే ఉందని నివేదిక వెల్లడించింది.ఇక ఈ జాబితాతో వరుసగా మూడోసారి యాపిల్ అగ్రస్థానంలో ఉంది. అంతేగాక, బ్రాండ్ విలువ ట్రిలియన్ డాలర్లు దాటిన తొలి కంపెనీగా అవతరించింది.

ప్రపంచంలోనే టాప్-10 బ్రాండ్‌లు ఇవే..

యాపిల్ (ఒక ట్రిలియన్ డాలర్లు)
గూగుల్ (753.5 బిలియన్ డాలర్లు)
మైక్రోసాఫ్ట్ (712.9 బిలియన్ డాలర్లు)
అమెజాన్ (576.6 బిలియన్ డాలర్లు)
మెక్‌డొనాల్డ్స్ (221.9 బిలియన్ డాలర్లు)
ఎన్విడియా (201.8 బిలియన్ డాలర్లు)
వీసా (188.9 బిలియన్ డాలర్లు)
ఫేస్‌బుక్ (166.8 బిలియన్ డాలర్లు)
ఒరాకిల్ (145.5 బిలియన్ డాలర్లు)
టెన్సెంట్ (135.2 బిలియన్ డాలర్లు)

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
14 జూన్ 2024
తెలంగాణ

మంత్రి పొన్నం ప్రభాకర్ జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

- పాడి కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్..
- మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టాన్ని ఆశ్రయిస్తాం..
- పాడి కౌశిక్ రెడ్డి వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి..
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కారివి అరుణ్ కుమార్..

కరీంనగర్ బ్యూరో, జూన్ 13 (జనంసాక్షి) : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాడి కౌశిక్ రెడ్డి మతిభ్రమించి ఆయన ఒక ఎమ్మెల్యే అన్న విషయం మర్చిపోయి ఫ్లై యాష్ విషయంలో అవినీతి జరుగుతుందని అందులో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమేయం ఉందని చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కనీస పరిజ్ఞానం లేకుండా పాడి కౌశిక్ రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని కమిషన్లు తీసుకునే సంస్కృతి టీఆర్ఎస్ పార్టీదని, మీ సొంత నియోజకవర్గమైన హుజురాబాద్ లో పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళిత బంధు స్కీములో మీరు కమిషన్లు తీసుకున్న మాట వాస్తవం కాదా? అని, ఆ విషయాన్ని ప్రశ్నించిన దళితులను కొట్టి పంపించిన మాట వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయానా ఈ విషయాన్ని ఒప్పుకున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికీ దళిత బందు బాధితులు మీ ఇంటి చుట్టూ తిరుగుతున్నారని వారి దగ్గర మీరు తీసుకున్న కమిషన్ల సంగతి మాట్లాడాలని ఆయన అన్నారు. ఇప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో పికెఆర్ టాక్స్ పాడి కౌశిక్ రెడ్డి టాక్స్ గురించి ఎవరిని అడిగినా చెప్తారని బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి రాజకీయ పబ్బం గడుపుతున్నది నువ్వువని, మీ సొంత అనుచరులు ఇప్పటికీ మీ నియోజకవర్గంలో మట్టి దందా చేస్తున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. పాడి కౌశిక్ రెడ్డి ఒక పొలిటికల్ బ్రోకర్ గా, బ్లాక్ మెయిలర్ గా, మారి కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ వదిలి టిఆర్ఎస్ కు అమ్ముడుపోయి కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను, టిఆర్ఎస్ కు తాకట్టు పెట్టి డబ్బులు సంపాదించుకున్న మీకు, మచ్చలేని మనిషి పోరాటయోధుడైన పొన్నం ప్రభాకర్ ను విమర్శించే నైతిక స్థాయి లేదని ఆయన ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపి ఒక పెద్ద దిక్కులాగా, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లో అన్ని తానై ముందుకు నడిపిన పొన్నం ప్రభాకర్ జీవితం తెరిచిన పుస్తకమని ఆయన్ను విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మి వేసినట్లే అని ఆయన తెలిపారు. ఒక బీసీ బిడ్డగా, ఈ రాష్ట్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధిలో, కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పొన్నం ప్రభాకర్ ను విమర్శించి సోషల్ మీడియాలో హీరో అవుదామని కౌశిక్ రెడ్డి అనుకుంటున్నారని కానీ తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు. నిరాదారమైన ఆరోపణలు చేసినందుకు గాను, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్టకు భంగం కలిగేలా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి పై పోలీస్ కంప్లైంట్ ఇస్తామని, వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్షమాపణలు చెప్పాలని లేదంటే వీణవంక చౌరస్తా నుండి పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వరకు చావు డప్పులతో నిరసన తెలుపుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్లు జీడి రమేష్, హస్తపురం తిరుపతి, కరీంనగర్ రూరల్ , కొత్తపల్లి మండల, పట్టణ అధ్యక్షులు మీసాల సాయిలు , మెరుగు సంపత్, దుబ్బాసి కుమార్ , సీనియర్ నాయకులు కాడ శంకర్, మేడి అంజయ్య, దండి రవీందర్, కనకయ్య, దీకొండ శేఖర్ బాబు, హస్త పురం రమేష్, తిరుమల, లింగంపల్లి లక్ష్మణ్, గాలి పల్లి రవీందర్, తంగేళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి...

ఇష్టానుసారంగా పంచాయతీ కార్యదర్శి విధులు - శాఖ పరంగా చర్యలు తీసుకోవాలి..

శంకరపట్నం, జూన్ 13 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను బేకాదర్ అధికారులు ఆదేశాలను పట్టించుకోకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగా జమున రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను పట్టించుకోకుండ, గ్రామంలో మిషన్ భగీరథ సర్వే నిర్వహించడం లేదని, బుధవారం 11 గంటలైన గ్రామపంచాయతీ కార్యదర్శి విధులకు హాజరు కాలేదని, గ్రామస్తులు తెలిపారు. తన ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి, సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరంగా చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు తగినయం చేయాలని కాచాపూర్ గ్రామ ప్రజలు కోరుచున్నారు.

వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ 60 మంది మైనర్లు

పట్టుబడ్డ మైనర్ల నుండి వాహనాలను స్వాధీన పరుచుకుని వారి తల్లిదండ్రులకు టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహణ..

కరీంనగర్ బ్యూరో, జూన్ 13 (జనం సాక్షి) : కరీంనగర్ లో బుధవారం రోజు నిర్వహించిన వాహన తనిఖీల్లో దాదాపు 60 మంది మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడ్డారని టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. పట్టుబడిన మైనర్లనుండి వాహనాలు స్వాధీన పరుచుకున్నామని గురువారం రోజు వారి తల్లిదండ్రులని పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. మైనర్లు ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహనా లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్థాలను వారికి వివరించామన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిగురించి ఉదహరించారు. పట్టుబడ్డ వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెడుతున్నామని మరొక సారి పట్టుబడితే మైనర్లకు వాహనాలిచ్చే యజమానులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్, స్వామి, ఎస్సైలు ఇషాక్ , శనిగల శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాదాసీదాగా బండి సంజయ్ "హోం" బాధ్యతల స్వీకరణ

కరీంనగర్ బ్యూరో, జూన్ 13 (జనంసాక్షి) : ఢిల్లీలో గురువారం రోజు ఉదయం 11 గంటలకు నార్త్ బ్లాక్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న బండి సంజయ్ కుమార్. పదవీ బాధ్యతల కార్యక్రమానికి హాజరై వేద మంత్రోచ్ఛారణలతో బండి సంజయ్ కు ఆశీస్సులు అందించిన జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ. అదేవిధంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పూల బొకే అందించి అభినందనలు తెలిపిన సహచర మంత్రి నిత్యానంద రాయ్. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా అత్యంత నిరాడంబరంగా హోం శాఖ సహాయ మంత్రి బాధ్యతలు తీసుకున్న బండి సంజయ్ కుమార్. అంతకు ముందు తన అధికారిక నివాసంలో బండి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు తెలంగాణ నుండి భారీగా తరలివచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పూల బొకేలు, శాలువాతోసత్కరించి స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపిన పలువురునేతలు. బీజేపీనాయకులు, కార్యకర్తలు, సాధారణ ప్రజల రాకతో కోలాహలంగా మారిన బండి సంజయ్ కుమార్ నివాసం.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల బ్యూరో, జూన్ 13, (జనంసాక్షి): జగిత్యాల పట్టణంలోని 4వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, నియమ నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అని తేల్చి అక్రమ నిర్మాణాలు అయితే చర్యలు తీసుకోవాలని గురువారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల దేవిశ్రీ గార్డెన్‌కు సమీపంలోని జగిత్యాల మున్సి పాలిటీ లోని వార్డు నెం.4లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పక్కదారి పట్టించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నిర్మాణాన్ని అనుమతులు తీసుకున్నారా లేదా అనుమతులు లేకుండా చేశారా అనేది విచారణ జరిపించా లని సూచించారు. ఒక వేళ అనుమతి ఉంటే అనుమతి ప్రకారం నిర్మాణమా, అక్రమ నిర్మాణా మా తేల్చి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఏం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఏమైనా అక్రమ నిర్మాణంపై విచారణ చేసి సంబంధిత వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పంపిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

గట్టపల్లి చౌక ధరల దుకాణం సీజ్

- 52 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వ్యత్యాసం
- పిడిఎస్ బియ్యం రవాణాకు సూత్రధారులు డీలర్ లేనా?.
- డీలర్ల వద్దే యదేచ్ఛగా పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా. ఇష్టారాజ్యంగా పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా
- డీలర్లే ప్రోత్సహిస్తున్న వైనం. . • పట్టించుకోని సంబంధిత అధికారులు.

సుల్తానాబాద్,జూన్ 13 (జనంసాక్షి) : పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణాకు డీలర్లే ప్రముఖ పాత్ర వహిస్తూ ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. యదేచ్ఛగా డీలర్ల వద్దే అక్రమ పిడిఎఫ్ బియ్యం వ్యాపారులు పిడిఎఫ్ బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకు వెళ్తున్న, సంబంధిత అధికారులు కనీసం స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇలా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ బియ్యం మాఫియా లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధిత అధికారుల అండదండలతోనే ఈ తథాగమంతా నడుస్తున్నట్లు తెలుస్తోంది. పేద ప్రజలకు అందాల్సిన పిడిఎస్ బియ్యం డీలర్ల వద్దనుండే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులకు కుమ్మకై ఎంతో కొంత అప్పజెప్పి వారికి అప్పజెప్పడం చూస్తుంటే, అధికారులు ఏం చేస్తున్నారో తెలియని అయోమయంలో ఉన్నారు. వాస్తవంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారుడు డీలర్ల వద్దనుండే తనకు రావలసిన బియ్యాన్ని తీసుకొని పోవాల్సి ఉన్న, డీలర్లు అక్రమ పిడిఎస్ బియ్యం వ్యాపారులతో కుమ్ముకు కావడంతో ఈ తతంగం అంతా జరుగుతోందని అర్థం అవుతుంది. డీలర్లు అక్రమ పిడిఎఫ్ బియ్యం వ్యాపారులతో కుమ్మక్కు కావడంతో అసలు రేషన్ దార్లకు బియ్యం లేకపోవడంతో వచ్చేనెల ఇస్తామంటూ చెప్పడం గమనార్హం. సంబం ధిత అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతోనే ఈ తథాంగం జరుగుతుంది. మండలంలోని అన్ని రేషన్ డీలర్లే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులతో కుమ్ముకు కావడమే ఇందుకు ప్రధాన కారణం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా పర్యవేక్షణ అధికారులు పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. మండలంలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన చౌక ధరల దుకాణం డీలర్ 52 బస్తాల వ్యత్యాసం అనగా దాదాపు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం తేడా రావడంతో అధికారులు గట్టే పల్లి చౌక ధరల దుకాణాన్ని సీజ్ చేయడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న డిసిఎం పట్టివేత

- మరో వాహనాన్ని వదిలిపెట్టారని ఆందోళన
- 12పశువులను బలవంతంగా కుక్కి వధశాలలకు

పెద్దపల్లి,జూన్ 13(జనంసాక్షి) : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నుండి హైద్రాబాదుకు ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని పోలీసులు పెద్దపల్లిలో పట్టుకున్నారు. దీనికి సంబందించిన వివరాలిలా ఉన్నాయి. బక్రీద్ పండగను పురస్కరించుకొని కొమురభీం ఆసిఫాబాదు జిల్లా నుండి హైద్రాబాదుకు ఏపి01వై4127 నంబరు గల డిసిఎం వ్యానులో 12ఎద్దులను వధశాలలకు తరలిస్తున్నట్లు తెలియడంతో రాష్ట్రీయ హిందూ పరిషత్ నాయకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పెద్దపల్లిలోని కూనారం చౌరస్తా వద్ద సిబ్బందితో కాపు కాసిన ఎస్సై మల్లేషం ఎద్దులతో వెళుతున్న వాహనాన్ని నిలిపి తనికీ చేయగా అందులో 12ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులను చూడగానే డిసిఎం డ్రైవర్ వాహనాన్ని అక్కడే నిలిపివేసి పరారయ్యాడు. అక్కడికి చేరుకున్న గో సంరక్షణ నాయకులు వ్యానులో ఉన్న ఎద్దులను పోలీసుల సూచన మేరకు సుల్తానాబాదు గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వైద్యుల నివేధిక అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డిసిఎంలో బలవంతంగా కుక్కి..

బక్రీద్ నేపథ్యంలో హైద్రాబాదుకు ఎద్దులను తరలిస్తున్న తీరు అమానవీయంగా ఉంది. 12ఎద్దులను ఒకదానిపై ఒకటి బలవంతంగా ఎక్కించి, తాళ్ళతో కట్టి పడేశారు. పశువులకు కనీసం నీటిని సైతం అందించకపోవడంతో నీరసించిపోయాయి. వాటిని చూసిన జనాల హృదయాలు చలించిపోయాయి. అయ్యోపాపం అంటూ జనాలు నిస్సహాయతను వెలిబుచ్చారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసన చేపట్టిన వారిలో రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, హిందూవాహిని, గో సంరక్షణ నాయకులు వియ్యంకార్ సాయి కుమార్, ఆడెపు రమేష్, గడ్డం శ్రీనివాస్, రంగు సంతోష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- సిరిసిల్ల జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ • పోలీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ
- మెగా జాబ్ మేళాకు విశేష స్పందన,సుమారు 8000 మంది హాజరు

రాజన్నసిరిసిల్లబ్యూరో, జూన్ 13 (జనంసాక్షి) : యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికీ తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్ - 1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీ ఎస్ సి చేపట్టునున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా, ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతు యువత కోసం జాబ్ మేళ నిర్వహించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యోగాల్లో రాణించాలని, కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు, ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడి వుండాలన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్,జూన్ 13,(జనంసాక్షి) : ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు "కిట్స్ ఫర్ కిడ్స్ ఇండియా ఎన్జీవో "సహకారంతో అర్నపల్లి యువి నేతృత్వంలో పాఠ్య పుస్తకాలను స్కూల్ బ్యాగులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విద్యారమణారావు ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సమా రాజేశ్వర్ రెడ్డి, అర్కంపల్లి వెంకటేశ్వర్ రావు, తనిపార్తి వెంకటేశ్వర్ రావు, గోవిందా రావు, బూర్ల సిందూజ, పర్శర్ములు, తాటికొండ రమేష్, నరహరి సుధాకర్ రెడ్డి, గొదల శ్రీనివాస్ రెడ్డి, రంగు శ్రీనివాస్,కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ దశలో వరుసగా మూడో విజయం

- అమెరికాపై 7 వికెట్ల తేడాతో గెలుపు
- 4 వికెట్లతో విజృంభించిన సింగ్
- అమెరికా 110/8, భారత్ 111/3

టీమ్ ఇండియా హ్యాట్రిక్ విజయం. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్-ఏలో రోహిత్‌సేన వరుసగా మూడో విజయం ఖాతాలో వేసుకుంది. ఆరు పాయింట్లతో సూపర్8 బెర్త్ ఖాయం చేసుకుంది. 111 పరుగుల ఛేదనలో సూర్యకుమార్ యాదవ్ (50 నాటౌట్), శివం దూబె (31 నాటౌట్) సహా రిషబ్ పంత్ (18) రాణించారు. తొలుత అర్షదీప్ సింగ్ (4/9) నిప్పులు చెరగటంతో యుఎస్ఏ 20 ఓవర్లలో 110/8 పరుగులే చేసింది.

భారత పేసర్లు అర్షదీప్ సింగ్ (4/9), హార్దిక్ పాండ్య (2/14) వికెట్ల వేటలో విజృంభించారు. అర్షదీప్ సింగ్ 9 పరుగులకే నాలుగు వికెట్లు పడగొట్టగా.. హార్దిక్ పాండ్య సైతం 14 పరుగులకే రెండు వికెట్లు కూల్చాడు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా (యుఎస్ఏ) 20 ఓవర్లలో 8 వికెట్లకు 110 పరుగులు చేసింది. నితీశ్ కుమార్ (27, 23 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), స్టీవెన్ టేలర్ (24, 30 బంతుల్లో 2 సిక్స్‌లు) అమెరికాను ఆదుకున్నారు. ఇక ఛేదనలో భారత స్టార్ క్రికెటర్లు, ఓపెనర్లు విరాట్ కోహ్లి (0), రోహిత్ శర్మ (3) మరోసారి విఫలమయ్యారు. కోహ్లి వరుసగా మూడో ఇన్నింగ్స్‌లో తేలిపోగా.. రోహిత్ శర్మ సైతం అతడి బాటలోనే నడిచాడు. ఓపెనర్ల వైఫల్యంతో పవర్‌ప్లేలో భారత్ రెండు వికెట్లకు 33 పరుగులు మాత్రమే చేసింది. ఫామ్‌లో ఉన్న రిషబ్ పంత్ (18, 20 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) నిరాశపరిచాడు. 44/3తో కష్టాల్లో ఉన్న భారత్‌ను సూర్యకుమార్ యాదవ్ (50 నాటౌట్, 49 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), శివం దూబె (31 నాటౌట్, 35 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఆదుకున్నారు. నాల్గో వికెట్‌కు అజేయంగా 67 పరుగులు జోడించి భారత్‌ను గెలుపు తీరాలకు చేర్చారు. 18.2 ఓవర్లలోనే 111 పరుగులు చేసిన భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

అర్షదీప్ అదరహో.. :

టాస్ నెగ్గిన టీమ్ ఇండియా తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. అర్షదీప్ సింగ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే అమెరికాకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ తొలి బంతికి జహంగీర్ (0), ఓవర్ ఆఖరు బంతికి స్టీవెన్ ఆండ్రీస్ గౌస్ (2)ను డగౌట్‌కు సాగనంపాడు. తొలి ఓవర్లో 3 పరుగులకే ఇద్దరు కీలక బ్యాటర్లను కోల్పోయిన అమెరికా ఒత్తిడిలో పడింది. పవర్‌ప్లేలో సిరాజ్, బుమ్రాలను ఎదుర్కొని అమెరికా వికెట్ల పతనానికి బ్రేక్ వేసినా.. తొలి ఆరు ఓవర్లలో ఆ జట్టు 18 పరుగులే చేసింది. దీంతో మ్యాచ్ పూర్తిగా భారత్ నియంత్రణలోకి వచ్చినట్టు అయ్యింది!. స్టీవెన్ టేలర్ (24, 30 బంతుల్లో 2 సిక్స్‌లు), ఆరోన్ జోన్స్ (11, 22 బంతుల్లో 1 సిక్స్) మూడో వికెట్‌కు 22 పరుగులు జోడించారు. కానీ రన్‌రేట్ అప్పటికే చేజారిపోయింది. క్రీజులో కుదురుకునే ప్రయత్నం చేస్తున్న ఈ జోడీని హార్దిక్ పాండ్య విడదీశాడు. ఆరోన్ జోన్స్‌ను పాండ్య అవుట్ చేయగా.. అప్పటికే రెండు భారీ సిక్సర్లతో ఊపందుకున్న స్టీవెన్ టేలర్‌ను అక్షర్ పటేల్ ఖతం చేశాడు. టాప్ ఆర్డర్‌లో స్టీవెన్ టేలర్ పరుగుల వేటలో మెప్పించగా.. మిడిల్ ఆర్డర్‌లో నితీశ్ కుమార్ (27) ఆకట్టుకున్నాడు. రెండు ఫోర్లు, ఓ సిక్సర్‌తో కదం తొక్కాడు. కోరే అండర్సన్ (15), హర్మీత్ సింగ్ (10), శాడ్లీ (11 నాటౌట్) ఆఖర్లో విలువైన పరుగులు జోడించారు. అమెరికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 110 పరుగులు చేసింది. అర్షదీప్ ప్రదర్శనతో ఓ దశలో పది ఓవర్ల పాటు నిలుస్తారా? అనిపించినా అమెరికా ఆఖరు వరకు పోరాట పటమి చూపించింది. హార్దిక్ పాండ్య రెండు వికెట్లు పడగొట్టగా.. అక్షర్ పటేల్ ఓ వికెట్ తీసుకున్నాడు. మహ్మద్ సిరాజ్, జశ్‌ప్రీత్ బుమ్రా, శివం దూబెలకు వికెట్లు దక్కలేదు.

ఇది అన్యాయం..!

వివాదాస్పద గోల్‌పై ఫిఫాకు ఫిర్యాదు

న్యూఢిల్లీ జూన్ 13 (జనం సాక్షి)

క్రీడాస్ఫూర్తితో పాటు ఆట నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫయర్‌లో భారత్‌పై ఖతార్ విజయం సాధించటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ప్రపంచ సాకర్ అభిమానులు సంబంధిత గోల్ వీడియోను పోస్ట్ చేస్తూ ఫిఫాకు ట్యాగ్ చేస్తున్నారు. ఫిఫా ప్రపంచకప్ 2026 అర్హత ప్రక్రియ ఆసియా జోన్‌లో మూడో రౌండ్‌కు చేరేందుకు తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో భారత్ ఓటమి చెందింది. కానీ ఆ మ్యాచ్‌లో గోల్‌లైన్‌కు ఆవల వెళ్లిన బంతిని మళ్లీ అందుకుని గోల్ చేయటం అందరినీ విస్మయానికి గురి చేసింది. దీంతో ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఫిఫా, ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ)కు లేఖ రాసింది. 'ఖతార్‌తో మ్యాచ్ ఓడిన తీరు భారత ఫుట్‌బాల్ అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఆటలో గెలుపోటములు సహజం. క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యం. భారత్‌కు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించాలని కోరుతున్నాం' అని ఫిఫాకు రాసిన లేఖలో ఏఐఎఫ్ఎఫ్ పేర్కొంది.

ఆశా వర్కర్‌లకు 18 వేల వేతనం ఇవ్వాలి

- సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్
- అధికారులు వేధింపులు అరికట్టాలి
- సిఐటియు కోశాధికారి ఉన్నికృష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13 (జనంసాక్షి)

ఆశా వర్కర్లతో అన్ని విధాలుగా సేవలు చేయించుకుంటున్నా ప్రభుత్వం తగిన జీతం, సౌకర్యాలు కల్పించడం లేదు అన్ని, వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోనే ఆశా వర్కర్లు పని చేస్తున్నా వారికి హెల్త్ కార్డులు, పీఎఫ్, ఈఎసఐ సౌకర్యం ఎందుకు కల్పించలేదని సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అశోక్ ప్రశ్నించారు. వారికి ఎలాంటి షరతులు లేకుండా నెలకు రూ.18 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ధర్నా నిర్వహించాను. ఈ ధర్నాను మేడ్చల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు ఏ అశోక్ ప్రారంభిస్తూ.. ఆశ వర్కర్‌తో 18000/- ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ కల్పించాలని, అధికారుల వెదింపులు, అరికట్టాలని హెచ్చరించారు.

అనంతరం సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు అరికట్టాలని, వేధించే వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పెండింగ్ లో ఉన్న బిల్లును వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం డిఎంహెచ్ఓ కు మెమోరాండం అందించారు.

సమస్యలు పరిష్కరిస్తా డిఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ స్వామి..

ఆశా వర్కర్ల చేస్తున్న ధర్నా దగ్గరికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.రఘునాథ స్వామి మాట్లాడుతూ.. ఆశా వర్కర్ లో ఎలాంటి సమస్యలైన తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరిన్ని ఆశ వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం తీసుకెళ్తామని తెలిపారు. ఈ ధర్నా లో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమలత, నాయకులు రాధా, కోమలి, భారతి, యాదమ్మ, పద్మ, మంజుల, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు లింగస్వామి, రాజశేఖర్, కిష్టప్ప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కోయిల్ సాగర్‌కు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో ఉన్న పంప్ హౌస్ స్టేజ్ -1 నుండి అధికారులతో కలసి గురువారం అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి పూజలు నిర్వహించి కోయిల్ సాగర్ కు నీటిని విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూరాల నుంచి ఉంద్యాల పంప్ హౌస్ పేజ్ - 1 నుంచి లిఫ్ట్ ద్వారా కోయిల్ సాగర్ కు నీటిని విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సకాలంలో వర్షాలు కురవడం వల్ల జూన్ రెండో వారంలోనే నీరు కోయిల్ సాగర్ కు విడుదల చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందుతుందన్నారు. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులలోని నీళ్లను వదిలి పూలు చల్లారే తప్ప, బిఆర్ఎస్ పాలనలో గత పదేళ్లలో కృష్ణానది నుంచి పాలమూరుకు అదనంగా చుక్క నీరును తీసుకురాలేదనీ వారు విమర్శించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ధరణి పెండింగ్‌లో ఉన్న ప్రజలకు సంబంధించిన దరఖాస్తులు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వెబెక్స్ సమావేశం నిర్వహించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, మీ సేవ , ప్రజా వాణి, ఇసుక పెనాల్టీ లు, డబుల్ బెడ్ రూం గృహ ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ దరఖాస్తులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, అర్‌డిఓలు, తహశీల్దార్ లు అవసరమైతే ఎక్కువ సమయం కేటాయించి ముఖ్యంగా పాత దరఖాస్తులు పెండింగ్ లో ఉంటే సత్వరమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కారం చేయకుండా పరిశీలించి మెరిట్ ఆధారంగా పరిష్కరించాలని అన్నారు. తహశీల్దార్ లు క్షేత్ర స్థాయిలో సర్వే వెరిఫికేషన్ చేసి ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు మండలంల వారీగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇసుక పెనాల్టీ లు పై సూచనలు చేశారు. ఈ సమావేశం లో అర్.డి.ఓ నవీన్, గనులు , భూ గర్భ శాఖ ఏడి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎస్పి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ,నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ల భవన నిర్మాణ పనులను పరిశీలించిన. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ధన్వాడ నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని , నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. ఎస్ ఎచ్ ఓ గది, పోలీసుల విశ్రాంతి గది, రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫిర్యాదుదారులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్ల ఫినిషింగ్ వర్క్ త్వరగా కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్‌కు, పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎస్పీతో పాటు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ధన్వాడ ఎస్సై రమేష్, రూరల్ ఎస్సై కృష్ణ దేవ్ తదితరులు ఉన్నారు.

తూప్రాన్ అభివృద్ధికి కృషి చేస్తా

తూప్రాన్ జూన్ 13 (జనం సాక్షి)::

తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు తూప్రాన్లో మున్సిపల్ నిధులతో ట్రాక్టర్ ట్రాలీ వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు ప్రత్యేక నిధులతో తూప్రాన్ తూప్రిల్చడానికి కృషి చేస్తానని అన్నారు మున్సిపల్ చైర్మన్ మా మీద జ్యోతి కృష్ణ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు మున్సిపల్ లో ప్రతి వార్డులో చిన్న చిన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు చిన్నచిన్న మరమ్మతులు రోడ్లు పరిసరాలు పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు తెలిపారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు వినాయక్ నగర్ లో ఏర్పాటుచేసిన హైమాక్స్లైట్లను నర్సారెడ్డి చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి వైస్ చైర్మన్ నంద్యాలశ్రీనివాస్ వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ బాణాపురం రాజు శ్రీశైలం గౌడ్ నారాయణ గుప్త భగవాన్ రెడ్డి రవీందర్ రెడ్డి నర్సోజి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశ్వరాజ్ నాగరాజు గౌడ్ ఉమర్ దామోదర్ రెడ్డి హజార్ నాగులు నరసింహులు అనిల్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య

బడిడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి మూడవ వార్డ్ కౌన్సిలర్ శంకర్ నాయక్

కొడంగల్ జూన్13(జనం సాక్షి):

కొడంగల్ మున్సిపల్ పరిధి కేంద్రంలోని మూడో వార్డు యందు పాత కొడంగల్ తండాలో ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. అలాగే అంగన్వాడీ పిల్లలకు పలకలను పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లు మారాలని పిల్లలందరూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని మ ంచి చదువులు చదవాలని నెల రోజు ముందే "అమ్మ ఆదర్శ పథకం" ద్వారా సకల వసతులతో స్కూల్ ఆధునికరణ చేపట్టి ప్రతి స్కూళ్లలో గ్రీన్ చాక్బోర్డ్ మరియు ఫ్యాన్లు కరెంటు త్రాగునీరు వసతులు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్ని విద్య వ్యవస్థను బలోపేతం చేయడమే గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజు హన్మాన్ నాయక్, అంగన్వాడీ టీచర్ రమాదేవి, హెల్పర్ మోతిబాయి పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

ఎమ్మెల్సీగా నవీన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం

షాద్ నగర్ (జనం సాక్షి)

ఉమ్మడి పాలమూరు జిల్లా అభివుద్ధికి తన తోడ్పాటును అందిస్తానని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.. గురువారం హైదరాబాద్ లోని శాసన మండలిలో చైర్మెన్ గుత్తా సుఖేందర్ ఛాంబర్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గా నవీన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల,నాయకుల కష్టం వలన తనకు ఈ గెలుపు సాధ్యం అయిందని,తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రుణపడి ఉంటానని అన్నారు.అనంతరం షాద్ నగర్ పట్టణంలో నవీన్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు గజ మాలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించి భారీ ర్యాలీ నిర్వహించారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

వ్యవసాయ అధికారి నవీన్ కుమార్

కోహిర్ జూన్ 13 (జనం సాక్షి)

విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ డీలర్లను హెచ్చరించారు. గురువారం ఆయన మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఆయా దుకాణాల డీలర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి దుకాణంలో ధరల పట్టిక, ఎరువులు విత్తనాలా నిల్వల సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. రోజువారీ కొనుగోలు అమ్మకాల వివరాలను నమోదు చేయాలనీ చూచించారు. రైతులకు కొనుగోలుకు సంబందించి రసీదులను తప్పనిసరిగా అందచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణహించిన ధరకుమించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈఓలు శ్రీనివాస్,సంధ్య, సబిత, వేదవతి, మౌనిక ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
14 జూన్ 2024

పిల్లల్లో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలి

- ప్రతిభ ప్రదర్శనకు ఇదొక వేదిక
- పారాస్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి
- జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి 400 మంది పిల్లలు హాజరు

హైదరాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలని పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. శారీరకంగా వికలాంగులైన పిల్లల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జేఎన్‌వీ రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ గురించి పెద్దగా అవగాహన లేదన్నారు. మీలో ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. మీకు కావలసిందల్లా ఒక వేదిక అన్నారు. ఆ వేదిక ఇదన్నారు. ఈ శిబిరాన్ని మీలో ఉన్న ప్రతిభకు సాన పెట్టడానికి ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్‌లలో పాల్గొనడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మధ్య అనుబంధం పారా-స్పోర్ట్స్ రంగంలో ఎనలేనిదన్నారు. దీనిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలకు అవకాశాలను అందిస్తుందన్నారు. మీ విజయ గాథలను చూడటం, తెలుసుకోవడం వల్ల ఎంతో మంది పిల్లలు స్ఫూర్తిని పొందాలన్నారు.

ఈ సందర్భంగా సినీ నటి రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఆ సంకల్పంతోనే ఆదిత్యా మెహతా ఫౌండేషన్ స్థాపించారన్నారు. ఇది పారా-స్పోర్ట్స్, పారా-అథ్లెట్లను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. బాలికలు సాధించిన విజయాల పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానన్నారు. ఇటీవల పోటీలలో అద్భుతమైన విజయం కృషికి నిదర్శనమన్నారు. ఈ యువ క్రీడాకారులు అడ్డంకులను అధిగమించి.. పారా-స్పోర్ట్స్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పడం గర్వంగా ఉందన్నారు. ఫౌండేషన్ అనేకమంది జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపిందన్నారు. ఏడు వేల మందికి పైగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, పెద్దలకు పారా-స్పోర్ట్స్‌లో స్క్రీనింగ్, కౌన్సెలింగ్, శిక్షణ ఇచ్చామన్నారు. ఇది అంత సులభం కాదన్నారు. మాకు మరింత మద్దతు అవసరమన్నారు. ఏఎంఎఫ్ అథ్లెట్లలో జ్యోతి, అర్షద్ రికార్డులను బద్దలు కొట్టారని, పారిస్‌లో జరిగే పారా-ఒలింపిక్స్‌కు ఎంపికైన మొదటి భారతీయులు వీరేనని తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, ఫౌండర్ ఆదిత్య మెహతా మాట్లాడుతూ పారాలింపిక్స్‌లో మన దేశానికి 100కి పైగా పతకాలు సాధించడమే లక్ష్యమన్నారు. ఈ శిబిరం ద్వారా యూత్ ఏషియన్ గేమ్స్ 2025, పారాలింపిక్స్ 2028 లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సామర్థ్యాలను గుర్తించడం, పెంపొందించడం ఈ ప్రోగ్రామ్ ధ్యేయమన్నారు. వ్యక్తిగత వైకల్యం స్థాయిలు, బలాల ఆధారంగా నిర్దిష్ట పారాస్పోర్ట్‌లుగా వర్గీకరిస్తుందని తెలిపారు. 22 పారాస్పోర్ట్‌ల కోసం కౌన్సెలింగ్ చేయబడతారన్నారు. నిర్మాణాత్మక శిక్షణా సెషన్‌లు, ప్రతిభను వెలికి తీయడం, పారాస్పోర్ట్స్‌లో రాణించేలా పిల్లలను ప్రేరేపించనున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్వీఎస్ రీజినల్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ టీ గోపాలకృష్ణ మాట్లాడుతూ నేషనల్ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్ అనేది భవిష్యత్ తారలను గుర్తించడానికి ఒక వేదిక మాత్రమే కాదన్నారు. ఇది దృఢత్వానికి, సంకల్పానికి ప్రతీక అన్నారు. ఈ ఈవెంట్ శారీరక సామర్థ్యాలతో సంబంధం లేకుండా ప్రతిభను నిరూపించుకునే వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ శిబిరం ఈనెల 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఇది 8వ జాతీయ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్ అన్నారు. ఆరు రోజులు ఈ శిబిరం జరగనుందని తెలిపారు. షిల్లాంగ్, హైదరాబాద్, భోపాల్, పాట్నా, పూణే, చండీగఢ్, లక్నో, జైపూర్ తదితర ఎనిమిది ప్రాంతాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయాల పిల్లలు 400 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ పిల్లలు మొదటి రౌండ్‌లో 800 మందికి పైగా వైద్య పరీక్షలు చేసిన తర్వాత షార్ట్‌లిస్ట్ చేశారన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఒకే పైకప్పు కింద ఈ చిన్న పిల్లలను పారాస్పోర్ట్స్ ప్రపంచానికి పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

యశోద హాస్పిటల్లో 'రెజమ్' థెరపీతో అత్యాధునిక చికిత్స

ఖైరతాబాద్, జూన్ 13 (జనం సాక్షి) : తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యా ధునిక వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి, ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యశోద హాస్పి టల్స్, ఇప్పుడు యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూరాలజీ విభాగంలో తెలుగు రాష్ట్రాలలో మొ ట్టమొదటి 'రెజమ్ వాటర్ వేపర్ థెరపీ'ని విజయ వంతంగా నిర్వహించింది. గత కొన్ని వారాలుగా మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి, అసౌకర్యం, ఇబ్బందులను భరిస్తున్న కామారెడ్డికి చెందినా 68ఏళ్ల రైతు, యస్.అంజా గౌడ్ కి ఈ అ త్యాధునిక వైద్య ప్రక్రియ మే 28న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సోమా జిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ యూరాల జిస్ట్, రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్, డాక్టర్. వి.సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. శస్త్రచికిత్స నిర్వ హణను ఇష్టపడని యువ రోగులకు ఇది ఉత్తమ ప్రత్యామ్నాయం అన్నారు. ఈ చికిత్స ప్రక్రియను అన్ని రిస్క్ కేటగిరీల రోగులలో కూడా నిర్వహిం చవచ్చన్నారు. శస్త్రచికిత్స తర్వాత ఏలాంటి లైంగిక సంబంధిత సమస్యలు కూడా ఉండవన్నారు. ఈ ప్రక్రియ అనుకూలమైన డే-కేర్ ట్రీట్‌మెంట్‌గా రూపొందించబడిందన్నారు. పేషెంట్ చికిత్స తర్వాత అదే రోజు ఇంటికి వెళ్ళవచ్చని డాక్టర్ వి.సూర్య ప్రకాష్ తెలియజేసారు.

కెసిఆర్‌పై ఈడీ కేసు నమోదు

- గొర్రెల కుంభకోణంలో విచారణ : మెదక్ ఎంపి రఘునందన్

మెదక్, జూన్13 (జనంసాక్షి) : మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసు నమోదు చేశారని అన్నారు.ఇప్పుడే ఆ కేసు నమోదైందని అన్నారు. అనంతరం కేసీఆర్ ను విచారణ చేసేందుకు ఈడీ అధికారులు కూడా వచ్చినట్లు చెప్పారు. గొర్రెల కొనుగోలు వ్యవహారంలో ఈడీ ఈ కేసు నమోదు చేసిందని వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగిన దిల్ సే ములాఖాత్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం హవెలి ఘన్పూర్ మండలం ముత్తాయిపల్లి శివాలయంలో కూచానపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రఘునందన్ రావు పూజలు చేశారు. తర్వాత మెదక్ పట్టణంలో పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

- నలుగురు వ్యక్తులు అరెస్ట్

శంషాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : రియాద్, దుబాయ్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయానికి వస్తున్న నలుగురు ప్రయాణికుల ప్రొఫైల్ ఆధారంగా కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 688 గ్రాముల 24 క్యారెట్ల బంగారు కడ్డీలు, బంగారు చైన్లు కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోడ కూలి ముగ్గురు కూలీల దుర్మరణం

మంచిర్యాల, జూన్ 13 (జనంసాక్షి) : మంచిర్యాలలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రహరి గోడ కూలి ముగ్గురు దుర్మ రణం చెందారు. భవన నిర్మాణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో ముగ్గురు కూలీలు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మంచిర్యాల పట్టణంలోని ఇస్లాంపురలో ఆస్పత్రి నిర్మాణం కోసం సెల్లార్ పనులు చేస్తుండగా, పక్కనున్న ఇంటి ప్రహరీ గోడ కూలింది. ఈప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం కాగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గోడ శిథిలాల కింద చిక్కుకుపోయిన ముగ్గురి మృతదేహాలను, పోలీసులు జేసీబీ సహాయంతో వెలికి తీశారు. క్షతగాత్రుని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మృతుల ను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం చెందిన శంకర్, హనుమంతు, పోషంలుగా గుర్తించారు. ఘటనస్థలికి చేరుకున్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ప్రమాదస్థలాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆగస్టు 15 నాటికి 1.20 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు

- సీతారామ పేరిట రీ-డిజైన్ తో ప్రజాధనం దుర్వినియోగం
- ఎనిమిది వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి నీరు ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఏన్కూర్ లింకు కెనాన్‌కు రాజీవ్ కెనాల్‌గా నామకరణం
- మంత్రులతో కలిసి సీతారామ ప్రాజెక్టుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మణుగూరు, జూన్ 13 (జనంసాక్షి) : ఆగస్టు 15 నాటికి ఎన్కూరు లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గోదావరి నీళ్లను అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద ఉన్న సీతారామ హెడ్ రెగ్యులేటరీ పనులను, అక్కడ ఉన్న వ్యూ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. అక్కడి నుంచి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్- 1 వద్దకు చేరుకొని పంప్ హౌజ్ పనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లై ను ప్రారంభించారు. ఆ తర్వాత పంపు హౌజ్ -3 వద్దకు చేరుకొని ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు పెంచి గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా తాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షంచమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్కూర్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు

ఇరిగేషన్ సెక్టార్ ను నాశనం చేసిన కేసీఆర్: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ సెక్టార్ను గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం కోలుకోలేని విధంగా ఆర్థికంగా చాలా నష్టం చేసిందని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 90 4000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని వివరించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వలేదన్నారు. గత బిహారీ సర్కార్ మొదలుపెట్టిన ఏ సాగునీటి ప్రాజెక్టులను 10 సంవత్సరాల పాలనలో పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వమని విమర్శించారు. కొత్తగూడెం పినపాక భద్రాచలం నియోజకవర్గం హామీ ఇచ్చారు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో సాగునీరు ఇవ్వడానికి ఇరిగేషన్ శాఖ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు పోతున్నదని వివరించారు. 2000 కోట్లతో పూర్తయి రాజీవ్ సాగర్ ను సరైన కారణం లేకుండా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పెంచడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలకు అర్థం చేసుకోవాలన్నారు.

పగ, ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట

- 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కెసిఆర్‌కు నోటీసులా?
- సిఎం రేవంత్‌కు దాసోజు బహిరంగ లేఖ



హైదరాబాద్,జూన్ 13(ఆర్ఎన్ఎ): పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా సీఎం రేవంత్ రెడ్డి పాలన మారిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. ఆయన పాలన చాలా అధ్వాన్నంగా ఉందని విమర్శించారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రానికి మిగులు విద్యుత్తు అందించి వెలుగులు విరజిమ్మే తెలంగాణగా తీర్చిదిద్దినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని నిలదీశారు. ప్రతీకార రాజకీయాలను పక్కనబెట్టి,

ప్రజాసంక్షేమం కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. గత ప్రభుత్వంలో మాదిరిగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ప్రజలను డిమాండ్ చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అభివృద్ధిని అడ్డుకునే మీ దుష్ప్రయత్నాలను విరమించాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో వెలుగులు విరజిమ్మిన రాష్ట్రం, కరెంట్ లోటుతో సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితిని మీ ప్రతీకార రాజకీయాలతో మరింత కష్టతరం చేయడం సరికాదని హితవు పలికారు. హామీల అమలు చేతకాని గుంపు మేస్త్రీగా డివెర్షన్ పాలిటిక్స్ చేస్తూ సంజాయిషీల ప్రతీకార రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. రుణ మాఫీ, రైతు భరోసా, ఉద్యోగాలు, 4 వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, మహిళకు 2500 రూపాయలు లాంటి పథకాలు అమలు చేయడం చేతగాక.. కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కుయుక్తులను పక్కనబెట్టి రాష్ట్రాభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఆలోచనలు, కృషిని కేంద్రీకరించాలని సూచించారు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షలను, వారి అభివృద్ధిని అణగదొక్కే ప్రయత్నాలను

నామినేటెడ్ పదవులపై ఆశ

- త్వరలోనే భర్తీ అంటూ వార్తలతో పైరవీలు



హైదరాబాద్, జూన్ 13 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వరుసగా ఎన్నికల్లో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఈ పదవుల కోసం కొన్నాళ్లుగా వేచిచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, ఆలయాల కమిటీ ఛైర్మన్ల పదవుల కోసం ముందస్తుగా నేతల వద్ద పైరవీలు వేసేస్తున్నారు. పదవుల కోసం ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతు, హామీలు తీసుకుంటున్నారు.పదేళ్ల తర్వాత రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల ఆశలు పెరిగిపోయాయి. లోక్ సభ ఎన్నికలు ముగియడంతో త్వరలోనే భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తారన్న ఊహాగానాలతో నాయకులు, కార్యకర్తలో జోష్ పెరిగింది. జిల్లాలో అసెంబ్లీ, ఎమ్మెల్సీ బై పోల్, ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నేతలు స్థానిక సంస్థల్లో పోటీ చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ, దేవాలయాల ఛైర్మన్లు పోస్టులపై హస్తం పార్టీ నేతలు కన్నేశారు. ఇప్పటికే లోక్ సభ ఎన్నికల ముందు రాష్ట్ర స్థాయిలో పలువురు సీనియర్ నేతలకు పదవులు వరించాయి. దీంతో ఈ దఫా తమకు అవకాశం దక్కుతుందని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలోని నామినేటెడ్ పదవుల కోసం నేతల్లో విపరీతమైన డిమాండ్ నెలకొంది. పార్టీ ప్రభుత్వంలోకి తీసుకువచ్చేందుకు ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన నాయకులు ఈ నామినేటెడ్ పోస్టులపై గురిపెట్టారు. కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా.. మిగిలిన వారు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఏదో ఒక రూపంలో ఇప్పుడు కచ్చితంగా అవకాశం పొందాల్సిందేనని భావిస్తున్నారు.

బాధ్యతలు స్వీకరించిన మంత్రి పెమ్మసాని

న్యూఢిల్లీ, జూన్ 13 (జనంసాక్షి) : కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రిగా గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. 'నాకు కేంద్ర సహాయ మంత్రి పదవి ఇచ్చినందుకు ప్రధాని మోదీ, చంద్రబాబులకు ధన్యవాదాలని పేర్కొన్నారు. పదవి నిర్వహణలో రాణిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు, మోదీతో పాటు బీజేపీ నాయకత్వానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మార్గదర్శకత్వం కోసం ఇద్దరు డైనమిక్ వ్యక్తులైన శివరాజ్ సింగ్ చౌహాన్, జ్యోతిరాదిత్య సింధియాలను అప్పగించారని కొనియారు. ఇందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370